ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

సోమవారం, మార్చి 21, 2016,
ఇరవై ఆరవ  సమావేశం,   సంపుటం– II, నంబరు–5,
మన్మథ నామ సం. ఫాల్గుణ శు.13

**MONDAY, THE 21ST DAY OF  MARCH, 2016,**

**TWENTY SIXTH SESSION, VOLUME -II, NO.5**

**1ST CHAITRA 1938 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**

**PUBLIC GARDENS,**

**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీమతి పమిడి శమంతకమణి |
| | | శ్రీ వాకాటి నారాయణ రెడ్డి |
| | | శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| | | శ్రీ మెట్టు గోవింద రెడ్డి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ  ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీమతి  ఆర్. వనితారాణి |
| | | శ్రీ   పి. నరసింహ |
| | | శ్రీ  బి. కమలాకర్ |
| | | డా.  వై.  కామేశ్వరి |
| | | శ్రీ  ఇ.  సంజీవరావు |
| | | శ్రీ   కె. వెంకటేశ్వరరావు |
| | | శ్రీ  డి.  జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ  బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**సోమవారం, మార్చి 21, 2016.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) ప్రశ్నోత్తరాలు

(2) అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – సావధాన తీర్మానం

(3) వాయిదా తీర్మానం

(4) ప్రత్యేక ప్రస్తావనలు

(5) అర్జీ సమర్పణ

(6) ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానం పై లఘు చర్చ ...... కొనసాగింపు

----

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## సోమవారం, 21వ తేదీ, మార్చి, 2016

----

## (సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

## (గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

* * *

**1.ప్రశ్నోత్తరాలు :**

MR. CHAIRMAN: Now, Question Hour.

Question Nos. 9034 (91), 9206 (92), 9209 (94), 8790 (95), 8837 (96) and 9061 (97) are postponed, since the Members are not present in the House. Question No. 8941 (93), is postponed at the request of the Member. Now, I will take-up Question No. 9131 (98).

### ఏలూరులోని మురుగు నీటిపారుదల వ్యవస్థ

ప్రశ్న నెం. 9131 (98)
శ్రీ రాము సూర్యారావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఏలూరు పట్టణంలో మురుగు నీటిపారుదల వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టడమవుతున్నదా?
ఆ) అయితే, మంజూరు చేసిన నిధుల వివరాలేమిటి?
ఇ) సదరు మరమ్మత్తులను ఎప్పటిలోగా పూర్తిచేయడమవుతుంది?

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి.నారాయణ) :

అ) అవునండీ.
ఆ) వరద నీటి మురుగు నీటిపారుదల:

i) వివిధ గ్రాంట్ల క్రింద రూ. 811.25 లక్షల మొత్తంతో మురుగు నీటిపారుదల మరియు వరద నీటి మురుగు పారుదల రెండింటికీ సంబంధించిన 66 కాలువ పనులను చేపట్టడమవుతున్నది.

ii) రూ. 148.79 కోట్ల అంచనా మొత్తంతో సమగ్ర వరద నీటి మురుగు పారుదల వ్యవస్థ కోసం డి.పి.ఆర్.ను రూపొందించి, 2014, అక్టోబరులో కేంద్రప్రభుత్వానికి సమర్పించడమయింది.

భూగర్భ మురుగు నీటి పారుదల:

iii) క్రియారహిత నెట్‌వర్క్‌ను మరియు పాతపట్టణం ప్రాంతం (పట్టణం) కోసం ఎస్.టి.పి.ని రీమోడలింగ్ చేయడానికి ప్రభుత్వం తేది.21.02.2009 న రూ. 17.30 కోట్ల మొత్తాన్ని మంజూరుచేసింది. అయితే, కాంట్రాక్టు వివాదాల వల్ల పనిని నిలిపి వేయడమయింది. రూ.31.70 కోట్ల సవరించిన మంజూరుకు సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

iv) II – టౌన్ ప్రాంతానికి మురుగు పారుదల వ్యవస్థ కోసం రూ. 138.60 కోట్ల అంచనా వేసిన మొత్తానికి డి.పి.ఆర్.ను రూపొందించి, కేంద్రప్రభుత్వానికి సమర్పించడమవుతున్నది.

ఇ) కొనసాగుతున్న కాలువ పనులను 2016, మే నాటికి పూర్తిచేయాలని సంకల్పించడమయింది.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజకవర్గం–తూర్పు,పశ్చిమ గోదావరి): అధ్యక్షా, నిధులు లేకపోవడమో లేక మరొక కారణమో తెలియడం లేదుగానీ అక్కడ పనులు ప్రారంభంలో ఉన్నాయి. దానివల్ల ప్రజలకు, వ్యాపార వర్గాలకు చాలా ఇబ్బంది అవుతోంది. ఇదివరకే ప్రపోజల్‌ను తయారుచేయడం జరిగింది. వన్‌టౌన్‌లో అండర్ గ్రౌండ్ డ్రయినేజి కోసం రూ. 25 కోట్లు అవసరమవుతాయి. దానిని త్వరగా పూర్తిచేస్తే అక్కడ ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఏలూరు పట్టణంలోని 2వ టౌన్‌కు సంబంధించి రూ. 3 కోట్లు అవసరమవుతాయి. ఆ నిధులను వీలైనంత త్వరగా మంజూరుచేసి అక్కడ పనులను పెండింగ్ లేకుండా చూడాలని తమరిద్వారా మునిసిపల్ శాఖామంత్రిగారికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

డా.పి.నారాయణ: అధ్యక్షా, రూ. 8.11 కోట్లతో మొత్తం 66 పనులను చేపట్టడం జరిగింది. ఆ పనులు చివరి దశకు వచ్చాయి. ఇవన్నీ కూడా మురుగునీటి పారుదల మరియు వరదనీరుకు సంబంధించినవి. ఈ పనులన్నీ 'మే' నెలాఖరుకు పూర్తవుతాయి. పాతపట్నంలో ఎస్.టి.పి. రీమోడలింగ్‌కు తేది. 21.02.2009 న రూ. 17.3 కోట్లతో పనులు చేపట్టబడ్డాయి. అయితే, కొన్ని కారణాల వల్ల కాంట్రాక్టర్లు కొన్ని పనులుచేసి వాటిని మానివేయడం జరిగింది. మళ్లీ ఈ మధ్య ఆ పనులను రూ. 31.7 కోట్లతో re-estimate చేయించడం జరిగింది. దానిని పరిశీలించి వీలైనంత త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా, 2వ టౌన్‌కు సంబంధించి రూ. 1.38 కోట్లతో అంచనావేసి కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఆ అంశం కూడా వీలైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుంది.

SRI RAMU SURYA RAO: Thank you Sir.

శ్రీ గుండుమల తిప్పేస్వామి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, గతంలో చాలా మేజర్ గ్రామ పంచాయితీలను నగర పంచాయితీలుగా మార్చడం జరిగింది. ఆ నగర పంచాయితీలకు కార్యాలయ భవనాలు లేవు. నూతనంగా ఏర్పడినటువంటి నగర పంచాయితీలకు వెంటనే భవనాలను ఏర్పాటుచేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా, మడకశిర నగర పంచాయితీకి డ్రైనేజి గురించి ఒక పైలట్ ప్రాజెక్టును ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దయచేసి దానిని కూడా మంజూరుచేయాలని తమరిద్వారా పురపాలక శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

డా.పి.నారాయణ: అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం 25 నగర పంచాయితీలు ఉన్నాయి. ఈ నగర పంచాయితీలలో ఉన్న మౌలిక సదుపాయాలు చాలా పూర్‌గా ఉన్నాయని రెండు రోజుల క్రితమే ఒక్కొక్క

నగర పంచాయితీకి రూ. 2 కోట్లు చొప్పున మొత్తం రూ. 50 కోట్లు విడుదల చేశాము. అవసరాన్ని బట్టి భవనాలు, మురుగు కాలువలు, మొదలైన పనులకోసం ఆ నిధులను ఉపయోగించుకుని ఆ పనులను చేసుకోవచ్చని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.ఎం.వి.ఎస్.ఎస్.మూర్తి(స్థానిక సంస్థలు-విశాఖపట్నం): అధ్యక్షా, రాష్ట్రంలో మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయవలసిన అగత్యం చాలా ఎక్కువగా ఉంది. అది వేసవికాలంలో కనిపించదు. ఒకసారి వర్షాలు వస్తే, రోడ్డుపై మురుగునీరు ఉంటుంది తప్ప వర్షం నీరు ఉండదు. గత సంవత్సరం విశాఖపట్నంలో అదితి అనే 6 సంవత్సరాల చిన్నారి పాఠశాలనుంచి వస్తూ, ఇంటివద్ద కారుదిగి వరదనీటిలో కొట్టుకుపోయి మురుగు కాలవలోకి వెళ్లిపోయింది. ఈ విషయం అందరికీ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా అప్పుడు ఆ సంఘటన చాలా అలజడి సృష్టించింది. హెలికాప్టర్లపై, భూమి మీద, సముద్రంలో అన్ని రకాల ప్రయత్నాలు చేస్తే, చివరికి దురదృష్టవశాత్తూ, ఆ చిన్నారి మృతదేహం 3వ రోజు భోగాపురం వద్ద సముద్రంలో తేలింది. ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు అన్ని మునిసిపాలిటీలలో మురుగునీటి వ్యవస్థను పరిశుభ్రపరచి డ్రెయిన్లను అన్నింటినీ ఈ వేసవికాలంలో మూసివేయాలి. దానికి ఎన్ని నిధులు ఖర్చయినప్పటికీ, మానవ ప్రాణాలతో ఆడుకోకుండా తగిన చర్యలు తీసుకోవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.10

డా.పి.నారాయణ: సభ్యులు చెప్పినట్లుగా గత సంవత్సరం విశాఖపట్నంలో జరిగిన సంఘటన వాస్తవమే. విశాఖపట్నంలో మురుగుకాలువలోతు చాలా ఎక్కువగా ఉండం, ఆ కాలువపైన కవర్‌లేకపోవడం వల్ల అటువంటి సంఘటన జరిగింది. నిజానికి మురుగుకాలువమీద కవర్లువేసినా అక్కడున్న దుకాణాల యజమానులు వాటిని తీసెయ్యడం జరిగింది. అందుకే ప్రతి మురుగుకాలువ మీద కవర్‌చేసి, వాటిని తియ్యడానికి వీలులేకుండా చేయడానికి గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వీలైనంత తొందరలో వాటిని పూర్తిచేస్తాము.

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి: అధ్యక్షా, కవర్లు వేస్తే సరిపోదు. మురుగుకాలువలోని నీళ్ళు వెళ్ళకపోతే ఆ కవర్ తీసి పక్కన పెట్టేస్తారు. మురుగుకాలువలను పరిశుభ్రం చేయాల్సిన అవసరముంది. Drainage water should flow freely. దానికి చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాము.

శ్రీమతి పి.శమంతకమణి(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, ఈ డ్రైనేజిని శుభ్రం చేయడానికి ప్రతిరోజూ కాంట్రాక్టు కార్మికులు వచ్చేవాళ్ళు. ఈ మధ్య కాలంలో ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి మాత్రమే మురుగుకాలువలు శుభ్రం చేయడం జరుగుతోంది. దానివల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు మొదలయ్యాయి. ఈ డ్రైనేజీలు శుభ్రం చేయడానికి ఎక్కువ సంఖ్యలో కార్మికులను నియమిస్తే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. డ్రైనేజి శుభ్రం చేయనందువల్ల ఆ మురుగు వాసనకు అక్కడికి దగ్గరలో ఇళ్ళల్లోని చాలా మంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కాంట్రాక్టుపై ఇచ్చే ఉద్యోగాలు కాబట్టి ఎక్కువమందని నియమించాల్సిందిగా నేను కోరుతున్నాను.

డా. పి.నారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాలను ఖచ్చితంగా స్వీకరించి వాటిపై అవసరమైన చర్య తీసుకుంటాము.

MR. CHAIRMAN: Question No. 8895 (99) is postponed. Question No.8826 (100) is also postponed at the request of the Member. Now, I will take-up discussion on Calling Attention Motion.

## 2.అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట:

## సావధాన తీర్మానము :

1 10A

**రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ పథకాల అమలు గురించి ఎంఎల్‌సిలు శ్రీమతి / శ్రీ డా. యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్, పి. శమంతకమణి, డి. జగదీశ్వరరావు మరియు వాకాటి నారాయణ రెడ్డి గారలు 70వ నియమం క్రింద ఇచ్చిన సి.ఎ.నెం.246పై సాంఘిక సంక్షేమం & సాధికారత, గిరిజన సంక్షేమం & సాధికారత శాఖ మంత్రిగారు చేయు వివరణ.**

* 2011, జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ మొత్తం జనాభా 4,95,77,103 మందిలో షెడ్యూల్డు కులాల జనాభా 84,69,278 (17.08 శాతం)గా ఉన్నది.

* శాఖలోని వివిధ విభాగాల ద్వారా, అంటే, కమీషనర్ / డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక సంస్థ (ఏపిఎస్‌సిసిఎస్‌సి లిమిటెడ్) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సంస్థ (ఏపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇవిఎస్) ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డు కులాల విద్యాభ్యుదయం, సామాజిక - ఆర్థికాభివృద్ధి, సంక్షేమం & రక్షణ కోసం సాంఘిక సంక్షేమ శాఖ పలు పథకాలను అమలు చేస్తున్నది.

**సాంఘిక సంక్షేమ శాఖ ఈ క్రింది సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది :**

**పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు :**

* ఐటిఐ నుండి పిహెచ్‌డి వరకు విద్యనభ్యసిస్తూ సంవత్సరానికి రూ.2.00 లక్షల కుటుంబ ఆదాయాన్ని కలిగివున్న అర్హులైన ఎస్‌సి విద్యార్థులందరికీ బోధనా రుసుం (ఆర్‌టిఎస్) మరియు నిర్వహణను (ఎంటిఎఫ్) పూర్తిగా సమకూర్చడం కోసం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పు పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమంగా ఉంది. ఈ పథకం పూర్తిగా ఆన్‌లైన్ మరియు ఆధార్ ప్రమాణీకరణతో నిర్వహించబడుతుంది.

* 2015-16 ఆర్థిక సంవత్సరంలో 3,07,361 మంది విద్యార్థులకు రూ.418.58 కోట్ల మొత్తంతో ఆర్‌టిఎఫ్, ఎంటిఎఫ్ ను మంజూరు చేయడమయింది.

* స్కాలర్ షిప్పు (ఎంటిఎఫ్) మొత్తాన్ని 2015, డిసెంబరు నాటి నుండి ఇప్పుడు ప్రతి నెలా చెల్లించడమవుతున్నది. గతంలో దీనిని అర్ధ సంవత్సరం / సంవత్సరానికి చెల్లించేవారు.

**5 నుండి 10 తరగతులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్పులు :**

* బడి మానేసిన వారి స్థాయిని మెరుగుపరచి, అప్పర్ ప్రైమరీ స్థాయి నుండి సెకండరీ స్థాయి వరకు వారి విద్యను కొనసాగించడానికి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్పు పథకాన్ని అమలు చేయడమయింది.

* ఈ పథకాన్ని పూర్తిగా ఆన్‌లైన్ ఆధార్ ఆధారితం చేయడమయింది.

* ఈ పథకం క్రింద 3,36,066 మంది విద్యార్థులకు (అన్ని ప్రభుత్వ / ఎయిడెడ్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 5 నుండి 10 తరగతులు) రూ.27.63 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

**నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) :**

* పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల క్రింద 2015, డిసెంబరు నాటి నుండి స్కాలర్‌షిప్పు మొత్తాన్ని (ఎంటిఎఫ్) ఇప్పుడు ప్రతి నెలా చెల్లిస్తున్నారు. గతంలో దీనిని అర్ధ సంవత్సరం/ సంవత్సరానికి చెల్లించారు.

* పలు రకాల ప్రభుత్వ ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రజలకు కష్టాన్ని తొలగించే ఉద్దేశంతో వివిధ ధృవపత్రాల జారీ వ్యవస్థలో, 2015-16 సంవత్సరంలో ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకువచ్చింది. హాస్టల్స్ / నైవాసిక పాఠశాలల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు స్వీయ కులధృవకరణ ఇవ్వవచ్చును. తెల్లరేషన్ కార్డుదారులు ఆదాయ ధృవీకరణ పత్రాలను పొందవలసిన అవసరం లేదు. ఆదాయ ధృవీకరణ పత్రం చెల్లుబాటు కాలాన్ని, జారీ అయిన తేదీనుండి 4 సంవత్సరాలకు పెంచడమయింది.

* అదేరీతిగా, సమగ్ర కుల ధృవీకరణ పత్రాన్ని, శాశ్వత ధృవపత్రంగా భావించడమవుతుంది. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ప్రతిసారి మీ-సేవ నుండి తాజా ధృవపత్రాలు దాఖలు కోసం నిర్బంధం చేయరాదు.

**అంబేద్కర్ విదేశీ విద్యా నిధి :**

- పేద ఎస్సి విద్యార్థుల ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లడానికి వీలుకల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం "అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి" పథకాన్ని ప్రవేశ పెట్టింది.

- విదేశీ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ / వృత్తి విద్యలో పిజి / పిహెచ్డి స్థాయి విద్యనభ్యసిస్తున్న, అర్హులైన ఎస్సి విద్యార్థులందరికీ ఈ పథకం క్రింద రూ.10 లక్షల గ్రాంటు, ఒక ప్రయాణానికి ఎకానమీ విమాన ఛార్జీ, వీసా ఫీజును అందించడమయింది.

- విదేశాలలో విద్య కోసం 2015-16 సంవత్సర కాలంలో 80 మంది విద్యార్థులను పంపడమయింది. రూ.3.39 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

- ఇప్పటివరకు 128 మంది విద్యార్థులను పంపడమయింది.

**నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) :**

- ఈ పథకం క్రింద స్కాలర్షిప్పులు పొందే వారి కోసం 2015-16 సంవత్సరం నుండి కుటుంబ వార్షిక ఆదాయాన్ని రూ.2.00 లక్షల నుండి రూ.6.00 లక్షలకు పెంచడమయింది.

- ఈ పథకం వర్తింపును 5 దేశాల నుండి 15 దేశాల వరకు విస్తరించడమయింది. 2015-16 సంవత్సరం నుండి ఎంబిబిఎస్, పిజి డిప్లొమా ఒక సంవత్సరం సర్టిఫికెట్ కోర్సులు వంటి నూతన కోర్సులను చేర్చడమయింది.

**ఎన్టిఆర్ విద్యా నిధి :**

- సివిల్ సర్వీస్ పరీక్ష కోసం 250 మంది ఎస్సి విద్యార్థులకు వృత్తిపరమైన మార్గదర్శకాన్ని అందించడం కోసం రూ.5.07 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో వారిని 5 ప్రముఖ సంస్థలకు పంపడానికి 2015-16 సంవత్సర కాలంలో "ఎన్టిఆర్ విద్యా నిధి" అనే నూతన పథకాన్ని ప్రవేశ పెట్టడమయింది.

* 250 మంది విద్యార్థులను ఎంపిక చేసి 4 సంస్థలకు పంపడమయింది.

**నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) :**

* ప్రస్తుత సంవత్సరానికి అదనంగా 100 సీట్లు అంటే 250 నుండి 350 కి ప్రభుత్వం పెంచింది.

* పెంచిన 100 సీట్లకు కూడా అభ్యర్థులను ఎంపిక చేయడమయింది.

* 2016-17 సంవత్సరానికి సీట్లను 700 కి పెంచడానికి తదుపరి నిర్ణయం తీసుకోవడమయింది.

**వృత్తి విద్యా పట్టభద్రులకు నైపుణ్యం స్థాయిని పెంచడం :**

* వివిధ విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలను పొంది, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యా నిధి పథకాన్ని వినియోగించుకోవడానికి ప్రముఖ శిక్షణ సంస్థలలో జిఆర్ఇ/ జిమాట్/ టోఫెల్/ ఐఇఎల్‌టిఎస్‌లో శిక్షణ పొందడానికి వీలుగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది.

* 2015-16 సంవత్సర కాలంలో ఇప్పటివరకు 503 మంది విద్యార్థులు ప్రయోజనం పొందారు.

**ఉత్తమ పాఠశాలల లభ్యత :**

* ఎస్‌సి విద్యార్థులకు వారి జిల్లాలలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడానికి 1 నుండి 10వ తరగతి అభ్యసిస్తున్న విద్యార్థులకి నైవాసిక, నైవాసికేతర సౌకర్యాలతో కొన్ని ప్రఖ్యాత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలలో ప్రభుత్వం ఉత్తమ పాఠశాలల లభ్యత పథకాలను ప్రవేశ పెట్టింది.

* 2015-16 సంవత్సర కాలంలో రూ.14.31 కోట్ల వ్యయంతో (3వ త్రైమాసికం వరకు) 10,535 మంది విద్యార్థులు లబ్ధి పొందారు.

నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) ః

* ఈ సౌకర్యాన్ని మరింత మంది ఎస్‌సి విద్యార్థులకు అందించడం మరియు నైవాసిక విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో బిఎఎస్ (నైవాసిక)లో 5 జిల్లాల్లో సీట్లను 100 నుండి 200 సీట్లకు, 8 జిల్లాల్లో 100 నుండి 300కి ప్రభుత్వం పెంచి, నైవాసిక సంస్థల కోసం విద్యార్థుల స్కాలర్ షిప్పును కూడా సంవత్సరానికి రూ.20,000/-ల నుండి రూ.30,000/-లకి పెంచింది.

ప్రభుత్వ వసతి గృహాలు ః

* 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న ఎస్‌సి విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి అందించడానికి రాష్ట్రంలో 1259 ప్రీ-మెట్రిక్ సాంఘిక సంక్షేమ హాస్టళ్లు నిర్వహణలో ఉన్నవి.

* 2015-16 సంవత్సర కాలంలో 1,08,814 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించి రూ.233.79 కోట్లను వ్యయం చేయడమయింది.

* 25,311 మంది ప్రవేశ సామర్ధ్యంతో 268 శాఖ అనుబంధ హాస్టళ్లు (కళాశాల హాస్టళ్లు) నిర్వహణలో ఉన్నాయి.

నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) ః

* బోర్డర్లు, సిబ్బంది హాజరును కట్టుదిట్టం చేసేందు కోసం 2015-16లో బయో మెట్రిక్ హాజరును ప్రవేశపెట్టి, లాప్‌టాప్‌లు, బయో మెట్రిక్ సాధనాలను సమకూరుస్తూ 998 హాస్టళ్లలో విజయవంతంగా అమలు చేయడమయింది. ప్రతిరోజూ బయోమెట్రిక్ అటెండెన్సు మార్కింగ్‌ను సిఎం కోర్ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయడమయింది. ప్రతిరోజూ విద్యార్థులు బయోమెట్రిక్ హాజరును గుర్తు పెడుతున్నారు.

* హెచ్‌డబ్ల్యుఓలు, హాస్టళ్ల సిబ్బంది, సంరక్షకుల కోసం బయో మెట్రిక్ హాజరును కూడా ప్రవేశపెట్టి, అమలు చేయడమయింది.

- 2016-17లో మిగిలిన 261 ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో, 268 శాఖ అనుబంధ హాస్టళ్లలో బయోమెట్రిక్ హాజరును అమలుచేయడమవుతుంది.

- 2015-16లో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల నుండి శాఖ అనుబంధ హాస్టళ్ల మెస్ ఛార్జీలను వేరు చేసి, ప్రీ-మెట్రిక్ హాస్టళ్లతో సమానంగా రెగ్యులర్ భోజన బడ్జెట్ నుండి వాటిని భరించడానికి విధాన నిర్ణయం / నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలల (2015-16)ను ప్రభుత్వం చేపట్టింది.

- 2015-16లో హాస్టళ్ల పనితీరును మెరుగుపరచడానికి బయోమెట్రిక్ హాజరు, విద్యా విషయక ప్రగతి, ఆన్‌లైన్ ద్వారా డ్రా చేసిన బిల్లుల స్థితి నమోదు అయిన సగటు ఆధారంగా ఎస్‌డబ్ల్యు హాస్టళ్ల గ్రేడింగును కూడా ప్రవేశపెట్టడమయింది.

- ఇ-హాస్టల్ నిర్వహణా విధానం (ఇ-హెచ్ఎంఎస్) ద్వారా అన్ని ప్రీ-మెట్రిక్ మరియు పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లలో విద్యా విషయక ప్రగతి, హాస్టళ్లను తనిఖీ చేయడం, హాస్టళ్ల వ్యయం, డ్రా చేసిన బిల్లులు, బోర్డర్లు, సిబ్బంది దినసరి హాజరును ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించడమవుతున్నది.

**హాస్టళ్లను నైవాసిక పాఠశాలలలోకి మార్చడం :**

- భారీ స్థాయిలో నైవాసిక విద్యను పెంపొందించడానికి, దశల వారీగా అన్ని ఎస్‌డబ్ల్యు హాస్టళ్లను నైవాసిక పాఠశాలల్లోకి మార్చడానికి ఒక ప్రధాన విధాన నిర్ణయం / నవీకరణలు/ సంస్కరణలు / మెరుగుదలల (2015-16) ను ప్రభుత్వం చేపట్టింది.

- 2015-16 సంవత్సరంలో మెరుగైన వసతి, విద్య కోసం 186 సాంఘిక సంక్షేమ హాస్టళ్లను, 118 ఎపిఎస్‌డబ్ల్యు నైవాసిక పాఠశాలల్లోకి విలీనం చేసి, 2447 మంది విద్యార్థులను నైవాసిక పాఠశాలల్లో చేర్చుకోవడమయింది.

- 2015-16లో దశల వారీగా నైవాసిక పాఠశాలల్లోకి హాస్టళ్లను మార్చడంపై సమగ్ర ప్రతిపాదన, కార్యాచరణ ప్రణాళికను సమర్పించడానికి ఒక కార్యదర్శుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ సిఫార్సుల ఆధారంగా, నైవాసిక పాఠశాలల్లోకి హాస్టళ్లను మార్చే ప్రక్రియను 2019-20 నాటికి పూర్తి చేయడమవుతుంది.

- 2016-17లో ప్రస్తుతమున్న 71 ఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను 640 నుండి 960 కి పెంచడమవుతుంది. ఇది సాంఘిక సంక్షేమ హాస్టల్ బోర్డర్ల ప్రవేశాన్ని సులభతరం చేస్తుంది.

**ఎస్‌సి కుటుంబాలకు ఉచిత విద్యుత్ (50 యూనిట్ల కన్నా తక్కువ) :**

- ఈ పథకం క్రింద రూ.50.00 కోట్ల వ్యయంతో నెలకు 0-50 యూనిట్ల విద్యుత్ వినియోగం ఉన్న 499014 ఎస్‌సి కుటుంబాలు లబ్ధి పొందాయి.

**షెడ్యూల్డు కులాల ఉప-ప్రణాళిక :**

- 2015-16 సంవత్సరానికి ఎస్‌సిఎస్‌పి క్రింద మొత్తం కేటాయింపు రూ.5877.96 కోట్లు (2014-15 కన్నా 28.44 శాతం ఎక్కువ).

- 39 శాఖల ద్వారా షెడ్యూల్డు కులాల అభివృద్ధి పథకాలను అమలు చేయడం కోసం.

- ఈ ఆర్థిక సంవత్సరంలో (2016, ఫిబ్రవరి 8 వరకు) ఎస్‌సిఎస్‌పి క్రింద రూ.3710.29 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.

**చంద్రన్న దళిత బాట :**

- ఎస్‌సి కాలనీలలో కాలిబాటలను, అంతర్ రోడ్లను వేయడానికి 2015-16 సంవత్సరంలో పంచాయతీరాజ్, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలకు రూ.2000 కోట్లను కేటాయించడమయింది.

**నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) :**

- ఐటి & సి శాఖ సహాయంతో 177 నైవాసిక పాఠశాలల్లో ఇంక్యుబేషన్ కేంద్రాలను మంజూరు చేయడం. తులనాత్మకమైన కంప్యూటర్ ఎయిడెడ్ డిజిటల్ లెర్నింగ్ & ఆడియో-విజువల్ సౌకర్యాలను సమకూర్చడానికి ఒక్కొక్క కేంద్రానికి రూ.10.00 లక్షలను సమకూర్చడమయింది.

- విద్యావంతులైన నిరుద్యోగులలో నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణ కార్యక్రమాలు : రూ.13.98 కోట్లతో 10,000 మంది ఎస్‌సి నిరుద్యోగ పట్టభద్రులకు శిక్షణను సమకూర్చడం కోసం నమోదు అయిన 16 ట్రేడ్‌లలో 67 రకాల ఉద్యోగాలను జాబితాపర్చి 12 ట్రైనింగ్ పార్ట్‌నర్లను గుర్తించడమయింది.

- రాష్ట్రంలోని వివిధ శాసన నియోజకవర్గాలలో 1489 కొత్త రోడ్ల పనులు, అప్రోచ్ రోడ్ల పనులు, సిసి రోడ్లు మరియు మురుగు కాలువల పనులను చేపట్టేందుకు రూ.1061.97 కోట్ల మొత్తానికి పంచాయతీరాజ్‌కు ప్రభుత్వం పరిపాలక మంజూరును జారీ చేసింది.

**కులాంతర వివాహాలు :**

- ఒక్కొక్క జంటకు రూ.50,000/-ల ప్రోత్సాహకాన్ని మంజూరు చేస్తూ సమాజంలో కుల విధానాన్ని నిర్మూలించే ఉద్దేశంతో సామాజిక ఏకీకరణ, సామాజిక సంస్కరణ కోసం కులాంతర వివాహాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది.

- 2015-16లో ఇప్పటివరకు 510 జంటలకు రూ.2.55 కోట్ల మొత్తంతో ప్రోత్సాహకాన్ని మంజూరు చేయడమయింది.

**ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఆర్థిక సంస్థ :**

- రూ.383.02 కోట్ల ఆర్థిక వ్యయంతో 30,609 మంది ఎస్‌సి లబ్ధిదారులకు సహాయం చేయడం జరిగింది. (2014-15 ఎస్‌సిఎపి క్రింద ఎంపిక చేసిన)

- 2015-16 ఎస్‌సి కార్యాచరణ ప్రణాళిక క్రింద రూ.1001.06 కోట్ల వ్యయంతో 76,426 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించాలని లక్ష్యంగా ఉన్నది. గుర్తింపులను పూర్తి చేయడమయింది. మంజూరులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటివరకు రూ.244.36 కోట్ల వ్యయంతో 20,132 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడమయింది.

- 13 జిల్లాలలో ఈ పథకాన్ని ప్రారంభించడానికి చంద్రన్న రుణ మేళాలను నిర్వహించడమయింది.

- రూ.430.30 కోట్ల ప్రణాళికా వ్యయాన్ని రూ.1001.06 కోట్లకు పెంచడం అనేది ఎపిఎస్‌సిసిఎఫ్‌సి చరిత్రలోనే అత్యధిక ప్రణాళిక వ్యయంగా వుంది.

**నవీకరణలు / సంస్కరణలు / మెరుగుదలలు (2015-16) :**
**ఎస్‌సి యువత (నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం) చంద్రన్న చేయుత :**

- విద్యావంతులైన ఎస్‌సి నిరుద్యోగ యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం క్రింద, 12 శిక్షణా పార్టనర్లను గుర్తించడమయింది. రూ.20.00 కోట్ల మొత్తంతో ఎస్‌సి నిరుద్యోగ (10,000) పట్టబద్రులకు శిక్షణను ఇవ్వడం కోసం 16 ట్రేడ్లలలో 67 రకాల ఉద్యోగాలను జాబితా పర్చడమయింది.
- ట్రైనీలలో కనీసం 70 శాతం మందికి ఉద్యోగాలను సమకూర్చడమయింది.

**ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకాల పునరుద్దరణ :**

- ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకాల పునరుద్దరణ కోసం ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేసింది.

- ఈ పథకాలను వరుసగా రూ.50.32 కోట్లు, రూ.15.19 కోట్ల వ్యయంతో 2015-16 సంవత్సరంలో అమలు చేయడం అవుతుంది.

**బ్యాక్ ఎండ్ సబ్సిడీని ప్రవేశ పెట్టడం :**

- ప్రభుత్వ ప్రతిపాదిత బ్యాంకు అనుసంధాన కార్యక్రమాల కోసం ప్రవేశపెట్టిన బ్యాక్ ఎండ్ సబ్సిడీని ఎస్ఎల్‌బిసి అంగీకరించి, సదరు సబ్సిడీ కోసం నిర్వహణా మార్గదర్శకాలను జారీ చేయడమవుతున్నది.

**ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సంఘం (ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐఎస్) హైదరాబాదు :**

- షెడ్యూలు కులాలు, ఇతర బలహీన వర్గాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్రంలో 179 (బాలురు-56, బాలికలు-121, సహవిద్య - 02) నైవాసిక పాఠశాలలు పనిచేస్తున్నాయి.

- నైవాసిక పాఠశాలల్లో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 97,538 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

- 179 ఇనిస్టిట్యూషన్లకు గాను దీర్ఘాకాలం ఎంసెట్ కోచింగ్‌ను ఇవ్వడం కోసం మెగ్నెట్ (ఎంఎజిఎంఇటి) సంస్థలుగా 11 సంస్థలను నిర్ధారించడమయింది.

**ఫలితాలు :**

- ఎస్ఎస్‌సి : 2014-15 సంవత్సరంలో 91.42 శాతం రాష్ట్ర సగటుకాగా సొసైటీ 92.77 శాతాన్ని సాధించింది.

- ఇంటర్మీడీయట్ : 2014-15 సంవత్సరాలలో 72.07 శాతం రాష్ట్ర సగటుకాగా సొసైటీ 83.13 శాతాన్ని సాధించింది.

- 2015 లో ఇఐటి - జెఇఇ మెయిన్స్‌లలో 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారు. ఇద్దరు (రెండు) విద్యార్థులు ఐఐటిలో ప్రవేశాన్ని పొందారు. ఎన్ఐటిలలో 20 మంది విద్యార్థులు ప్రవేశాన్ని పొందారు. మెడిసిన్‌లో 9 మంది అభ్యర్థులు ప్రవేశాన్ని పొందారు. ఇతర ఇంజనీరింగ్ కళాశాలల్లో 37 మంది విద్యార్థులు ప్రవేశాన్ని పొందారు.

- విద్యార్థుల విద్యా విషయక నిర్వ ర్తనను అన్‌లైన్ ద్వారా పర్యవేక్షించడమవుతుంది. ఎస్ఎంఎస్ (విద్యార్థుల విద్యా విషయక పర్యవేక్షణ విధానం).

- ఆంగ్లము మరియు ఇతర బోధనా అంశాలలోని బోధన పద్ధతులు, కమ్యూనికేషన్ నైపుణ్యాలలో ఉపాధ్యాయులకు నియత కాలికంగా శిక్షణను ఇవ్వడమయింది.

- విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అనేక వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టడమయింది.

  - ఐజిఎస్ఐటిఇఎఫ్ఇఎస్‌టి-ఎస్సే రైటింగు, ఎలొక్యూషన్, స్పెల్-బీ, క్విజ్ మొదలైన వాటిలో జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయిలో పోటీలు.
  - క్యూరియాసిటీ కార్నివాల్ - జోనల్ స్థాయిలో సైన్స్ ఫెయిర్‌లను నిర్వహించడమయింది.

11

- ఆటలు & క్రీడల పోటీలు - జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయిలలో ఆటలు, క్రీడల పోటీలను నిర్వహించడమయింది.
- మన టివి - ప్రతి పాఠశాల మన టివి నెట్‌వర్క్‌ను కలిగివుండి ఉత్తమ ఉపాధ్యాయులు / విద్యార్థులుచే ప్రత్యక్ష ఉపన్యాసాల ప్రసారం.

**నిర్మాణ పనులు :**

- రూ.787.58 కోట్ల మొత్తం అంచనా వ్యయంతో ఎస్‌సిఎస్‌పి క్రింద 20 కొత్త శాశ్వత పాఠశాల సముదాయాలను, 138 పాఠశాలలలో మౌలిక సదుపాయాల సౌకర్యాలను పెంపొందించేందుకోసం ప్రభుత్వం పరిపాలక మంజూరును ఇచ్చింది. పనులు వివిధ దశలలో ఉన్నాయి. 11 కొత్త పాఠశాల భవనాల నిర్మాణం, 133 ఏపిఎస్‌డబ్ల్యుఆర్ పాఠశాలల్లో అభివృద్ధి పనులు 2016, జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది.

**2015-16 బడ్జెట్ :**

- ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐ సొసైటీ కోసం ప్రభుత్వం రూ.563.12 కోట్ల మొత్తాన్ని కేటాయించింది.

**2016-17 బడ్జెట్ - సాంఘిక సంక్షేమ శాఖ**

- 2016-17 సంవత్సరానికి సాంఘిక సంక్షేమ శాఖకు రూ.3236.01 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. 2015-16 సంవత్సరంతో పోల్చుకుంటే మొత్తంమీద రూ.543.39 కోట్లు అంటే; 28.13 శాతం పెరుగుదల ఉన్నది.

- సాంఘిక సంక్షేమ శాఖలోని సంక్షేమ పథకాలన్నింటిని 2016-17 సంవత్సరంలో ప్రభావవంతంగా అమలు చేయడమవుతుంది.

రావెల కిషోర్ బాబు,<br>సాంఘిక సంక్షేమం & సాధికారత,<br>గిరిజన సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి

శ్రీమతి పి.శమంతకమణి: అధ్యక్షా, ఈనాడు ఎస్.సి, ఎస్.టి విద్యార్థుల విద్య గురించి మంత్రిగారు చాలా విషయాలు మాకు రాతపూర్వకంగా అందించడం జరిగింది. ఆయనకు మొట్టమొదట ధన్యవాదాలు తెలుపుతున్నాము. అధ్యక్షా, రాష్ట్ర జనాభా 4,95,77,103 మందిలో 84,69,278 మంది అంటే 17.8 శాతంగా షెడ్యూల్డు కులాల జనాభా ఉన్నారని వారు చెప్పడం జరిగింది. ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్‌గారి రాజ్యాంగం ప్రకారం ఎస్.సి, ఎస్.టి కులాల రిజర్వేషన్స్‌ను కొనసాగించడం ద్వారాను, అలాగే అనేకమంది పేద ఎస్.సి, ఎస్.టి పిల్లలకు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలద్వారా ఈ సమాజంలో తామూ ఒక పౌరులమనే విధంగా తీర్చి దిద్దడం జరుగుతోంది. ఈ సమాజంలో అంటరానితనంగా ఉన్న ఈ పేదవారికి కల్పించిన రిజర్వేషన్ సదుపాయం ద్వారా అనేకరంగాల్లో నైపుణ్యం కలిగిన వారుగా ఎదిగి సమాజానికి వారు ఉపయోగపడి, ఉన్నతస్థాయికి అభివృద్ధి చెందే విధంగా తయారవుతున్నారు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి కులాలు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటుచేయడం, అలాగే నేను మీకు అండదండగా ఉంటానని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చెప్పడం నిజంగా హర్షించదగినది.

అధ్యక్షా, విద్య, వైద్యానికి ఎక్కువ నిధులను ఈరోజు బడ్జెట్‌లోకూడా కేటాయించడం, అలాగే ఎస్.సి విద్యార్థులకు 5 నుంచి 10వ తరగతి వరకూ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్, ఆ పై తరగతులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం జరుగుతోంది. అయితే మీరు స్కాలర్‌షిప్స్ ఇస్తామని ఒకపక్క అంటూనే, మరొకపక్క ప్రభుత్వ పాఠశాలలు మూయిస్తామంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూయడంవల్ల విద్యార్థుల సంఖ్య తక్కువైంది కాబట్టి హాస్టల్స్‌కూడా మూయిస్తామనీ, చిన్న రెసిడెన్షియల్ పాఠశాలను పెట్టి, వాటిలో ఈ పేద విద్యార్థులందర్నీ తీసుకొచ్చి వారికి నాణ్యమైన విద్యను ఇస్తామని ప్రభుత్వం చెప్తోంది.

విద్యావంతులై నాలుగు అక్షరం ముక్కలు నేర్చుకుంటే సమాజంలో ముందుకు రాగలరనే ఒక మంచి ఉద్దేశంతో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా మళ్ళీ బడి పిలుస్తుంది రా అనే ఒక నినాదంతో తిరిగి ఆ పిల్లలు బడికి వస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను, హాస్టల్స్‌ను మూయిస్తూ ఒక మండల హెడ్‌క్వార్టర్‌లో ఎక్కడో ఒకచోట రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామంటున్నారు. అయితే, ముందుగా మీరు రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మాణంచేసి, ఆ తరువాత హాస్టల్ పిల్లలందర్నీ వాటిలో చేర్చిన తరువాత హాస్టల్స్ మూస్తే బాగుంటుంది. ఈ సంవత్సరానికి ఇన్ని హాస్టల్స్ మూయాలి కాబట్టి మూసేస్తున్నాం. వాళ్ళందర్నీ తీసుకుపోయి అక్కడకు పొమ్మంటే అది ఇబ్బందికరంగా ఉంటుంది. పిల్లలు చదువుకోవాలి. ముఖ్యంగా పేదరికంలో ఉన్న పిల్లలు బాగుపడాలనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా వసతిగృహాలంటున్నారు. వసతి గృహాలకు సంబంధించి ఇటీవల మీద్వారా ముఖ్యమంత్రిగారికి ఒక ప్రశ్నకూడా వేయడం జరిగింది. వసతిగృహాల్లో ముందే పేద విద్యార్థులుంటారు. వార్డెన్ల పర్యవేక్షణ సరిగ్గాలేకపోవడంతో పిల్లలు హాస్టల్‌కు రావడం చాలా తక్కువవుతోంది.

ఉ.10.20

హాస్టళ్లలో వార్డెన్‌ల పర్యవేక్షణ సరిగా లేక ఈ రోజు పిల్లలు హాస్టళ్ల నుండి వెళ్లిపోతున్నారు. హాస్టళ్లలో పిల్లలకు పౌష్టిక ఆహారం సరిగా ఇవ్వడం లేదు. ఎందుకంటే అక్కడ వార్డెన్‌ల పర్యవేక్షణ చాలా తక్కువగా ఉంది. వారికి ఇవ్వవలసిన దుప్పట్లు, వలలు ఇవన్నీ కూడా వారి యొక్క పర్యవేక్షణను దాటిపోయినాయి. అందువల్ల పేద విద్యార్థులు అనేక జబ్బులతో బాధ పడుతున్నారు. ఇప్పటివరకు మంత్రిగారు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందజేయాలని, వారికి పౌష్టికాహారం అందించాలని అంటున్నారు. దానికి నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే రెసిడెన్షియల్ స్కూల్స్‌లోని వార్డెన్‌లు కూడా అధికారుల పర్యవేక్షణలో ఉండేట్లు చేయండి. ఆవిధంగా చేస్తే, మనం పెట్టిన పథకాలకు జవాబుదారీతనంగా, సక్రమమైన మార్గంలో సత్ఫలితాలు ఇవ్వడానికి వీలు అవుతుంది.

విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం విషయంలో, గతంలో వి.ఆర్.ఓ గారు కుల ధృవీకరణ పత్రం ఇస్తే సరిపోయేది. కానీ, ప్రస్తుతం ఆర్.డి.ఓ లెవల్ వరకు అన్నీ కూడా ఒకే పత్రంలో ఇవ్వడం జరుగుతుంది. వాటిని ఇవ్వడానికి చాలా ఆలస్యం అవుతుంది. విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం తీసుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఇప్పుడు 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఆ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి వెళ్లినప్పుడు అక్కడ కుల ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలి. కాబట్టి, ప్రభుత్వం విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రాలు తొందరగా ఇచ్చే ఏర్పాటు చేయాలని మనవి చేసుకుంటున్నాను. అంతేకాదు ఉత్తమ పాఠశాలలు పెడతామన్నారు. ఉత్తమ పాఠశాలలను ఏ నార్మ్స్ కింద ప్రభుత్వం ఎంపిక చేస్తున్నదో తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఉత్తమ పాఠశాలలు

అన్నప్పుడు అక్కడ చుట్టూ ఉన్న వాతావరణం కూడా చక్కగా ఉండాలి. ఈ మధ్యనే నీరు–చెట్టు కార్యక్రమం క్రింద చాలా మొక్కల్ని ఇవ్వడం జరిగింది. వాటిని హాస్టళ్లు మరియు పాఠశాలల చుట్టూ నాటడానికి ఇచ్చారు. తొలివారం రోజులు శాసనసభ్యులను, మంత్రులను పెద్ద కార్యక్రమం ఏర్పాటు చేసి అక్కడకు తీసుకుని వెళ్లి వందలాది మొక్కలు నాటించడం జరిగింది. కానీ, అక్కడ వున్న వారు ఏ మాత్రం కూడా శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల ఆ చెట్లు, మొక్కలు ఎండిపోయి చనిపోవడం జరిగింది. కాబట్టి వాతావరణం బాగుంటేనే విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటారు. వారు ఆరోగ్యకరంగాఉంటేనే వారి జీవితాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని నేను మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

ఇకపోతే, నిరుద్యోగులు అయిన ఎస్సీ, ఎస్టీ పిల్లల విషయానికి వస్తే, గత ప్రభుత్వంలో రాజీవ్ క్రాంతి కిరణాలు అని పెట్టారు. ఆ కిరణాలు ఎవరికి సోకాయో తెలియదుగానీ, అంతటా చీకటిమయం అయ్యింది. గతంలో జిల్లాకు 4 యూనిట్లు, అంటే జిల్లాకు నలుగురు విద్యార్థులకు మాత్రం అవి సంక్రమించేవి. ఆ నలుగురిలో కూడా నిరుపేదలైన ఎస్సీలకు ఆ కిరణాలు తగలాలంటే చాలా కష్టంగా ఉండేది. మనం గతాన్ని ఒకసారి పరిశీలిస్తే, స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిరుద్యోగ యువతకు హెవీ వెహికల్ లైసెన్సులు ఉన్న విద్యార్థులందరికీ కూడా లారీలు, ఐషర్లు, ట్రాక్టర్లు వంటివి ఇవ్వడం జరిగింది. స్టేట్ ఫైనాన్స్ ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా వారికి సబ్సిడీ ఇస్తూ, భారీ ఎత్తున పెద్ద పెద్ద వాహనాలు ఇవ్వడం జరిగేది. కానీ, ఇప్పుడు ఆటోలు మాత్రమే ఇస్తున్నారు. అక్కడక్కడ చిన్నచిన్న ట్రాక్టర్లు ఇస్తున్నారు. అంటే వారు ఆటోలు తోలుకుని బ్రతకాల్సిందేనా, వారికి ఎందుకు భారీ వాహనాలు ఇవ్వరని మీ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. స్టేట్ ఫైనాన్స్ ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా వారికి సబ్సిడీ ఇవ్వండి. సబ్సిడీ ఇస్తే, ఇన్‌స్టాల్‌మెంట్ల రూపంలో వారు మిగతా డబ్బును కూడా కట్టి, ఆ రుణాన్ని తీర్చుకుంటారు. అంతేగాక వారు భారీ వాహనాల ద్వారా లాభపడి, సుఖంగా బ్రతకడానికి వీలవుతుంది. కేవలం మా జాతి పిల్లలు ఆటోలకే పరిమితం కావాలా, మిగతా వాటికి పనికిరారా? దయచేసి స్టేట్ ఫైనాన్స్ ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా వారికి భారీ వాహనాలు ఇవ్వవలసిందిగా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

గతంలో మన ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు అమరావతి స్టోర్స్ అని పెట్టి, ఆడపిల్లలను ప్రోత్సహించడానికి డిగ్రీ చదివిన ఆడపిల్లలకు వీటిని ఇచ్చేవారు. అమరావతి స్టోర్స్ అంటే మిని సూపర్ బజార్ లాంటిది. ఆడపిల్లలు డిగ్రీ చదివి ఇంట్లో ఖాళీగా కూర్చోకుండా, ప్రోత్సహించడానికి వారికి సబ్సిడీ ద్వారా వీటిని అందజేసేవారు. మరల అటువంటి వాటిని ఇస్తే, నిరుపేదలైన యువతీ, యువకులను ఆర్థికంగా ముందుకు వెళ్లడానికి వీలుంటుంది. పరిశ్రమలను చదువుకున్న పిల్లలకు, దళిత యువతీ యువకులకు వారి విద్యార్హతలను బట్టి ఇచ్చి వారిని ప్రోత్సహించవచ్చని నేను ఈ శాసనపరిషత్‌లో చాలా సార్లు చెప్పడం జరిగింది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ మేజర్ ఇండస్ట్రీస్‌ని కూడా దళితులకు ఇవ్వలేదు. ఏమైనా అంటే వాళ్లకు ఆర్థిక స్థోమత తక్కువగా ఉండడం వల్ల మేజర్ ఇండస్ట్రీస్ ఇవ్వడానికి వీలు లేదని చెబుతున్నారు. ఐపీలు పెట్టిన కోటీశ్వరులు ఉన్నారు. ఈ దళిత యువకులు ఐపీలు పెడతారని మీరు ఎందుకు అనుకోవాలి. మా దళిత యువకులు ఎప్పుడూ చెడిపోయిన వాటిని బాగు చేయడం, లేకపోతే పాత ప్లాస్టిక్ సామాన్లను కరిగించి, కొత్తగా తయారు చేయడం, బక్కెట్‌లు, జగ్గులు తయారు చేయడం వీటికే పరిమితం కావాలా? కాబట్టి, నైపుణ్యం ఉన్న యువకులకు భారీ, మధ్యతరహా పరిశ్రమలను ఇచ్చి, వాళ్లని ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దళిత యువకులకు వారి వారి విద్యార్హతలను. బట్టి, ఆర్థిక స్థోమతులను బట్టి ప్రభుత్వం పరిశ్రమలను ఇస్తుందని, దానికి అప్లికేషన్లు పెట్టుకోవాలని దళిత యువకులకు తెలిసేందుకు సరైన ప్రచారం లేదు. ఈ విషయమై సభ్యులు డా.ఎం.గేయానంద్, మేము జిల్లా స్థాయి మీటింగులలో పలుమార్లు చర్చించడం జరిగింది.

గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లిడ్‌కాప్ సంస్థ ఉండేది. అది నిర్వీర్యం అయ్యేటప్పుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆఫీసర్లను జపాన్‌కి పంపించి, అక్కడ ఏ విధంగా ఈ లెదర్ ఇండస్ట్రీస్‌ని అభివృద్ధి చేస్తున్నారో తెలుసుకోమన్నారు. ఆనాడు ఆశాఖ మంత్రి శ్రీ బి. గోపాలకృష్ణ రెడ్డి గారి ద్వారా మిని పార్కులు, మీడియమ్ పార్కులు, మెగా పార్కులను ఏర్పాటు చేశారు. మండల కేంద్రాల్లో వాటికి సంబంధించిన భవనాల నిర్మాణానికి లక్షలాది రూపాయలను వెచ్చించారు. అక్కడ మూడు నెలల వరకు యువకులకు శిక్షణను ఇప్పించి, లెదర్ ఇండస్ట్రీస్‌లో ఇంకా మెరుగైన శిక్షణ కోసం వారిని చెన్నైకి కూడా పంపించారు. అంతేగాక, లిడ్‌కాప్ ద్వారా వారికి రుణాలు ఇచ్చి, మంచి మంచి షాపులను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉ.10.30, 10.40

అధ్యక్షా, ఈ రోజు నేను తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, ఆయన చాలా ఉత్సాహవంతుడు, ఆ యువతకు సరైన ప్రోత్సాహం ఇవ్వడానికి మంచి ధ్యేయంతో ఉన్నవారు కాబట్టి, తిరిగి వాటిని పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఆ భవనాలన్నీ చాలా ఖర్చుతో కూడుకుని ఉన్నాయి కాబట్టి, అవి అసాంఘిక శక్తులకు అడ్డాగా మారి, చాలావరకు నిర్వీర్యం అయిపోతున్నాయి. దయచేసి దళితులకు ఏర్పాటు చేసిన ఆ భవన నిర్మాణాలను పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, 'అన్ని వృత్తుల కంటే, కుల వృత్తి మేలు గువ్వల చెన్న' అన్నట్లుగా ఏర్పాటు చేయాలి. ఏ పిల్లలయితే, ఆ కులవృత్తిలో ఉంటారో, ఆ పిల్లలకు సరైన విధానంలో ఆ వృత్తులను నేర్పాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇక ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కి సంబంధించి చూసినట్లయితే, ఇది ఒక మంచి పథకము. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా దానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ఏర్పాటు చేసి, తద్వార ముఖ్యంగా, కొత్తగా ఎస్సీ కాలనీలను ఏర్పాటు చేయడం, పాతవాటిల్లో కూడా మంచి వీధులను, గృహనిర్మాణాలను, పాఠశాలలను కూడా ఏర్పాటు చేయడం చాలా అవసరం.

అలాగే, ఈ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా వారికి మంచి కాలనీలను ఏర్పాటు చేయడమే కాకుండా, వారికి నియోజక వర్గాలను కూడా కేటాయించవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఎస్సీ నియోజక వర్గాలను అభివృద్ధి చేయడానికి, ఈ సబ్‌ప్లాన్‌ను ఉపయోగించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ మధ్య జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సింగనమల మండలంలోని ఒక ఎస్సీ కాలనీకి వెళితే, అక్కడ గత ప్రభుత్వ హయాములో మా జిల్లా మంత్రిగా ఉన్న వారు కూడా ఒక ఎస్సీనే. ఆయన ఆ ప్రాంతాలకు వెళ్ళి సందర్శించారో, లేదో తెలియదు గానీ, వర్షం వచ్చినప్పుడు ఆ ఎస్సీ కాలనీలో ఒక అడుగు వేస్తే, మరొక అడుగు వేయడానికి కాలును బలవంతంగా లాక్కోవలసిన పరిస్థితి ఉంది. అక్కడ పరిస్థితి చాలా భయంకరంగా ఉంది. ఆ కాలనీ చూస్తే మాకే ఆశ్చర్యమయింది. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని రోజులు అయినా ఈ కాలనీలు ఈ విధంగా ఎందుకు ఉన్నాయని అనిపించింది.

గత ప్రభుత్వ హయాములో రహదారుల నిర్మాణం జరిగింది. అప్పుడు సిమెంటు రోడ్లను 'V' ఆకారంలో వేయడం జరిగింది. ఇలా ఎందుకు చేశారని అడిగితే, మురుగునీరు పోవడానికి స్థలం లేదు కాబట్టి, ఆ మురుగు నీరు అంతా మధ్యలో వచ్చే విధంగా ఆ రహదాలను నిర్మించడం జరిగింది. ఒక రహదారిని ఆరు మంది సబ్‌కాంట్రాక్టర్ల ద్వారా ఏర్పాట్లు చేయడం వల్ల, అస్థవ్యస్తమైన రోడ్ల నిర్మాణాలు ఎస్సీ కాలనీలలో చాలా చోట్ల జరిగాయి. దయచేసి, ఆ విధంగా కాకుండా, సరైన నిర్మాణం సరిగ్గా జరిగేవిధంగాను, ఆ రహదాలకు ప్రక్కగా మురుగు కాలువలు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అదేవిధంగా, ఎస్సీ కాలనీలో బోర్లు వేస్తారు. చాలా సంతోషం. ఎందుకంటే, ఆ కాలనీల వారు ఆ నీటిని ఉపయోగించడానికి అవకాశం ఉంటుంది. అయితే, ఆ బోర్లకు సంబంధించిన వేస్టేజి వాటర్ ఎక్కడకు వెళ్ళాలి? వాటికి కావలసిన మురుగు కాలువలు లేవు. కానీ, బోర్లు వేయడం జరుగుతోంది కానీ, బోర్ నుంచి వచ్చే వేస్ట్ వాటర్ మాత్రం బయటకు వచ్చే అవకాశం లేదు. బోర్లకి దగ్గర గానే ఒక చిన్న కొలను లాంటిది ఏర్పాటు అయి, అక్కడ దోమలు ఎక్కువ సంఖ్యలో ఉండి, ఆ కాలనీ అంతా అంటురోగాల మయం అవుతోంది. అసలు ఆ బోర్ ఎందుకు వేస్తారో? అక్కడి పరిస్థితి గురించి మరల పర్యవేక్షణ అంటూ ఏమీ ఉండదు. దయచేసి నేను మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా గౌరవ మంత్రివర్యులు ఈ ఎస్సీ కాలనీల నిర్మాణం చేసేటప్పుడు సరైన విధానంలో మంచి పర్యవేక్షణలో ఈ రహదారులు, గృహనిర్మాణాలను కానీ, అక్కడి వాతావరణం ఆరోగ్యకరంగా ఉండడానికి వాటర్ షెడ్ అనే కార్యక్రమం ద్వారా మంచి చెట్లను ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం చేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీలు అంటే, గత ప్రభుత్వాలు ముఖ్యంగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారు తప్ప, ఎస్సీ, ఎస్టీలను కూడా మిగతా సామాజిక వర్గాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన కానీ, లేక వారి అభ్యున్నతికి పాటుపడాలని కానీ, లేక సమసమాజ నిర్మాణం స్థాపించాలనేటటువంటి ఉద్దేశం లేకపోవడం వల్ల, ఎస్సీ, ఎస్టీలు పేదరికంలో, నిరుద్యోగంలో, నిరక్షరాస్యతలో ఉంచివేయడం జరిగింది.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిన తరువాత, ఎస్సీ, ఎస్టీలను సమసమాజ నిర్మాణంలో భాగంగా అభివృద్ధి చేయాలని, వారి సంక్షేమానికి పెద్ద బాట వేయాలని, పేదరికం పోవాలని, నిరుద్యోగం రూపుమాపాలని, అసమానతలు తగ్గాలని, సమసమాజ నిర్మాణం జరగాలని, అందుకోసం పెద్దఎత్తున అనేక రకాల కార్యక్రమాలు, విధానాలను చేపట్టడం జరిగింది. ఆ రోజుల్లో స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు ఆయా ప్రాంతాలను పర్యటిస్తున్న సందర్భంలోనే గిరిజన తండాలను, దళితుల కాలనీలను చూసి, అక్కడే నిద్రించి, వారితో గడిపి, వారి యొక్క పేదరికం, నిరుద్యోగం, వెనుకబాటుతనం పోవాలని, వారిపట్ల జరుగుతున్న వివక్ష, దుర్మార్గం, దోపిడి, దౌర్జన్యం పోవాలని, ఇవన్నీ విద్య ద్వారానే సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు. విద్య ద్వారా మాత్రమే దళిత, గిరిజనులను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకు వెళ్లొచ్చని, విద్య అనే సాధనం ద్వారా మాత్రమే వారి యొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధి ద్వారా ముందుకు వెళ్ళవచ్చనే ఉద్దేశంతోనే వారి అభివృద్ధికి, విద్యకు పెద్దపీట వేయడం జరిగింది. అందులో భాగంగానే స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు రెసిడెన్షియల్ పాఠశాల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత భారతదేశంలోనే తొలిసారిగా స్వర్గీయ

ఎన్.టి.రామారావుగారికే దక్కుతుంది. ఆ విధానాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్ళిన ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారికే దక్కుతుంది.

ఈరోజున హాస్టల్స్ వ్యవస్థను మొత్తాన్ని ప్రక్షాళనం చేసి, అనేక మార్పులు చేపట్టి, రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని పెద్ద ఎత్తున తీసుకురావాలనే ఉద్దేశంతోనే మన ముఖ్యమంత్రిగారు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని, ఆ దశలో ముందుకు వెడుతున్నాము. ఇది కొద్దిగా క్లిష్టతరమైనటువంటి విషయం. అంత సులభం కాదు. ఎందుకంటే, ఈ రోజు హాస్టల్సులో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, వారు ప్రభుత్వ పాఠశాలల్లోను, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాపరిషత్తులు, మండల పరిషత్తు స్కూళ్ళల్లో కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా చదువుతున్నారు. వీటన్నింటిని రెసిడెన్షియల్ విధానానికి మార్చినప్పుడు ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో పనిభారం తగ్గి, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు ఎవరైతే ఉన్నారో, వారికి కూడా పనిభారం తగ్గుతుంది. అందుచేత, ఈ కార్యక్రమం మొత్తాన్ని ఒక holistic approach తీసుకుని, అన్ని శాఖలు కలిసి పనిచేయాలని చెప్పి, committee of secretaries ను నియమించడం జరిగింది. ఇందులో Education Department, Finance Department, అదేవిధంగా, ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీ డిపార్టుమెంట్ల సెక్రటరీలతో ఒక కమిటీని ఏర్పాటు చేశాము. ప్రస్తుతం ఉన్న హాస్టల్సును రెసిడెన్షియల్ విధానానికి మార్చడమనే పరిణామ క్రమంలో, ఎటువంటి ఇబ్బందులు వస్తాయి? ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవాలి? ఎంత పెట్టుబడులు కావాలి? మిగిలిన శాఖల నుంచి సిబ్బందిని ఏ విధంగా రీ–డిప్లాయ్ చేయాలి? వారి సర్వీస్ కండీషన్లను ఏ విధంగా రూపొందించాలి? ఇదంతా ఒక యజ్ఞం లాంటిది. ఇంత పెద్ద భారాన్ని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. చంద్రబాబు నాయుడు గారు వారి భుజస్కంధాలపైన వేసుకున్నారు. ఈ దిశలో ముందుకు వెడుతున్నాము.

గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు, మొదలైన సభ్యులు కూడా మాట్లాడారు. అధ్యక్షా, మీ ద్వారా ఒక పదానికి అభ్యంతరం చెపుతున్నాను. అసలు హాస్టల్సును మూసి వేయడం జరగడం లేదు. దయచేసి 'మూసివేస్తున్నామనే' పదం వాడితే, అది తప్పుడు సంకేతాలుగా, ఒక రాంగ్ మెసేజ్ ప్రజలలోకి వెడుతుంది. ఈ హాస్టల్సును రెసిడెన్షియల్ స్కూల్సుగా మారుస్తున్నాము. అంతేకానీ, ఈ హాస్టల్సుని మూసివేస్తున్నామనేది మంచి పదం కాదు. దానివల్ల అనవసరంగా కొంత భయం, ఆందోళనను ప్రజలలో పెంచి, పోషించిన వారమవుతాము. ఒక్కొక్కసారి ఒక్కొక్క పదం ద్వారా అనేక రకాలైన అపోహలు వచ్చి, వాటివల్ల అనేక దుష్ఫలితాలు కూడా జరుగుతూ ఉంటాయి. వీటివల్ల ప్రజలకు – ప్రభుత్వానికి మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ వస్తుంది. అది రాకుండా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులది, మనందరిది అని నేను వారికి విన్నవిస్తున్నాను.

అంతేగాకుండా, ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం చేస్తున్నప్పుడు, ఒక పెద్ద ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రజాప్రయోజనాల దృష్ట్యా, ముఖ్యంగా దళిత, గిరిజనుల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా అందరం కలసి పార్టీలకు అతీతంగా పనిచేయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, కులధ్రువీకరణకు సంబంధించి గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు చెప్పారు. వీటికి సంబంధించి ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. నా చిన్నతనంలో తహశీల్దార్లు ఉండేవారు. ఒక కులధృవీకరణ సర్టిఫికేట్ తీసుకోవాలంటే, చెప్పులు అరిగిపోయేవి. ఉదయం వెళితే, సాయంత్రం రమ్మనమని, సాయంత్రం వెళితే, ఉదయం రమ్మనమని ఆ

తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగి, తిరిగి, వేసారిపోతే, ఈలోపల లాస్ట్ డేట్ అయిపోయి, అడ్మిషన్లు కోల్పోయాము. తద్వారా ఇంటర్వూల డేట్ కూడా కోల్పోయి, ఉద్యోగాలను కూడా కోల్పోయాము. అందువల్ల మన ముఖ్యమంత్రిగారు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. అది ఏమిటంటే, ఒకసారి ఈ వ్యవస్థలో ఎవరైనా ఒక స్థానంలో ఒకసారి పుట్టిన తరువాత, ఆ కులం అనేది మారేది లేదు. అంటే, ప్రత్యేకించి కులం మారదు. అలా మారనప్పుడు ప్రతిసారి కులధ్రువీకరణ అనేది లేనప్పుడు ఇక వాటికి సంబంధించి ప్రత్యేకించి కులం మారదు కాబట్టి, ఈ రోజున ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఏమిటంటే, ఈ రోజున దాదాపు 65 సర్టిఫికేట్లను ఇస్తున్నాము. ఇందులో నేటివిటీ, కులధ్రువీకరణ, మొదలైన దాదాపు 65 సర్టిఫికేట్లను ఇవ్వడం జరుగుతోంది. ఈ సర్టిఫికేట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం వలన ఒక ప్రక్క అవినీతి, మరొక ప్రక్క హెరాస్‌మెంట్ మొదలైనవి జరుగుతున్నాయి. ఈ 65 సర్టిఫికేట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడమనేది ఇంతకంటే దారుణం, ఇంతకంటే దరిద్రం మరొకటి లేదు. వాటివల్ల ప్రజలు విసిగి, వేసారిపోయి, జీవితమంతా సర్టిఫికేట్లు తెచ్చుకోవడంతోటే సరిపోతోంది. అధికారులు కూడా ఆ ప్రజలను ఈ సర్టిఫికేట్ల కోసం వారి చుట్టూ త్రిప్పుకుని, వారిని వేధించి, చివరకు ఆ ప్రజలు విసిగి, వేసారిపోయే పరిస్థితి వస్తోంది. అందుకోసం, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటంటే – ఇక certificateless Government. అంటే, సర్టిఫికేట్లు ఉంటాయి, అవి ఒకసారి ఇస్తాము. కులధ్రువీకరణ పత్రం ఒకసారి ఇచ్చామంటే, అది వెబ్‌సైట్‌లో పర్మనెంటుగా ఉంటుంది. ఎవరైనా, ఎప్పుడైనా దానిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దానివల్ల ప్రతిసారి వారు కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేదు. అటువంటి పరిస్థితిని ఈ ప్రభుత్వం ఈ రోజున తీసుకువస్తోంది. కాబట్టి, ఈ రోజున ఆ ప్రజలు సర్టిఫికేట్ల చుట్టూ తిరిగే రోజులు పోయాయి. ఆ సర్టిఫికేట్లు అడగవలసిన అవసరం కూడా లేదు. ఇప్పుడు మేమైతే స్కాలర్‌షిప్పులకు సంబంధించి సెల్ఫ్ డిక్లరేషన్ పెట్టేశాము. ఎందుకంటే, వాళ్ళు సర్టిఫికేట్ తీసుకువచ్చే సమయానికి ఆ పిల్లలకు టైం అయిపోతుంది. సరైన సమయానికి వారికి స్కాలర్‌షిప్పులు రావడం లేదు. అందువల్ల వారికి ఇప్పుడు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వమని చెబుతున్నాము. కావాలంటే, మేమే వెబ్‌సైట్లోనో, మీ – సేవ లోనో, మరొక చోటో వెరిఫై చేసుకుంటాము అనే పరిస్థితి వచ్చింది. ఇది ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం. ముఖ్యమంత్రిగారు దీనిని తీసుకున్నది కేవలం ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్టిఫికేట్లు తీసుకోవడం కోసం చేశారు. ఈ నిర్ణయాన్ని అందరూ హర్షించి, దీనిని ముందుకు తీసుకువెళ్ళాలని తమ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణి గారు కూడా నాతోటి చంద్రన్న సంక్షేమ పాలన కార్యక్రమంలో 13 జిల్లాలను పర్యటించినప్పుడు ఆవిడ కూడా వచ్చారు. బహుశః ఆవిడ మరచిపోయినట్లున్నారు. పెద్ద పెద్ద పరికరాలను మన చేతులమీదుగా సరఫరా చేశాము. ట్రాక్టర్లు ఇచ్చాము,ఐషర్లు ఇచ్చాము. 25 లక్షలు ఖరీదుచేసే హార్వెస్ట్ మెషీన్లను ఇచ్చాము. ఈ మధ్యకాలంలో మారేడు మిల్లిలో గిరిజన ఉత్సవాలకు వెళ్ళినప్పుడు ఒకేసారి వరుసలో ఉంచి, దాదాపు 20 ట్రాక్టర్లను 20 మందికి అందించడం జరిగింది.

ఈ విధంగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ కార్పొరేషను మూసివేశారు. కేంద్రం నుంచి వచ్చే ఎన్ఎస్ఎఫ్‌డిసి లోన్లు తీసుకోకుండా వాటిని కూడా మూసివేశారు. గిరిజనులకు ఋణాలు ఇచ్చే సంస్థ ట్రైకార్‌ను మూసివేశారు. 2008వ సంవత్సరంలో ఆనాడు ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఒక దళిత వ్యతిరేక నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్లను మూసివేయడం, ఎన్ఎస్ఎఫ్‌డి లోన్లు వద్దని చెప్పి, కేంద్రప్రభుత్వానికి ఒక లేఖ వ్రాశారు. మేము వాటికి గ్యారంటీ ఇవ్వలేమని, అవసరం

లేదని చెప్పారు. ఆ తరువాత, ట్రైకార్‌ను కూడా ఆపివేశారు. సఫాయి కర్మచారి కార్పొరేషన్‌కు లోన్‌లు ఆపివేశారు.

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఆయన ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని, మళ్ళీ అన్నింటిని పునరుద్ధరింపచేశారు. బహుశః భారతదేశంలో ఇంతకంటే పెద్ద ఎత్తున ఏ ప్రభుత్వం కూడా ఈ వ్యవస్థల ద్వారా ఋణాలను, సబ్సిడీలను మంజూరు చేసినటువంటి ప్రభుత్వాలు లేవు.

ఈ ఎస్సీ కార్పొరేషన్‌ను 1975వ సంవత్సరంలో ప్రారంభించారు. 1975 నుంచి 2014వ సంవత్సరం వరకు average disbursement loan subsidy calculate చేస్తే దాదాపు రూ.60కోట్లు వచ్చింది. సంవత్సరానికి కేవలం రూ.60 కోట్లు మాత్రమే లోన్లు కానీ, సబ్సిడీలు కానీ, డిస్బర్స్‌మెంట్ అయింది. ఈరోజున దాదాపు 2015-16 సంవత్సరానికి దాదాపు రూ.1,000కోట్లు సబ్సిడీగా ఇవ్వడమనేది ఈ రోజున ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడిగారికే ఆ ఘనత దక్కింది. ఇది ఒక చరిత్ర. దీనిని బట్టి, మా ప్రభుత్వానికి దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధి, అంకితభావం, వారందరినీ పైకి తీసుకురావాలనే తపన గానీ, వీటిని బట్టి స్పష్టమవుతుంది. దాదాపు సంవత్సరానికి వెయ్యికోట్ల రూపాయల ఋణాలను ఇవ్వడమనేది ఏ ప్రభుత్వానికైనా కష్టమే. భారతదేశంలో బహుశః ఏ ప్రభుత్వం కూడా సాహసం చేయలేదు. ఎందుకంటే, గత కొన్ని సంవత్సరాలుగా, ఈ వ్యవస్థ నిర్వీర్యమైపోయి ఉన్నది కాబట్టి, దీనిని మరల పునరుజ్జీవింప చేసి, పెద్ద ఎత్తున చేయూతనివ్వాలనే అంశంగా ఈ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టడం జరిగింది.

రెండవ దఫాగా కూడా చంద్రన్న ఋణమేళా పేరుతో కర్నూలు జిల్లాలో కూడా దాదాపు 83,000 మంది లబ్ధిదారులకు వీటిని అందజేయడం జరిగింది. గౌరవ సభ్యురాలు శ్రీమతి పమిడి శమంతకమణిగారు మాట్లాడుతూ, మమ్మల్ని ఆటోలకే పరిమితం చేస్తున్నారని అన్నారు. కానీ, Dalit Industries of Chamber of Commerce అని ఒక సంస్థ ఉంది. ఆ సంస్థను స్థాపించి దాదాపు 10 సంవత్సరములు అయింది. దళితులలో ఉన్న పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడమనేది ఈ సంస్థ యొక్క ధ్యేయం. ఈ సంస్థ ఫిక్కీలాగా, సిఐఐ లాగా కేంద్రప్రభుత్వం చేత గుర్తింపబడింది. ఈ సంస్థతో నేను కూడా గత కొన్ని సంవత్సరములుగా అసోసియేట్ అయి ఉన్నాను. దీనికి జాతీయ అధ్యక్షుడుగా మిలింద్ కాంబ్లే అని మహారాష్ట్రలో ప్రముఖ దళిత పారిశ్రామిక వేత్త. కల్పనా సరోజ అనే ఆవిడ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఒకప్పుడు రోజుకు రెండు రూపాయలకు స్వీపర్‌గా పనిచేసిన ఆవిడ ఈరోజున దాదాపు రూ.2,000కోట్ల రూపాయల పారిశ్రామిక టర్నోవర్ కలిగినటువంటి పరిశ్రమలకు అధిపతి. మొన్ననే ప్రధానమంత్రి గారు విజ్ఞాన్‌భవన్‌లో క్రిందటి నెలలో దళిత్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థను స్థాపించి 10 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంలో ఒక సమావేశాన్ని పెడితే, నేను కూడా వెళ్ళాను. భారతదేశంలో బహుశః దళిత మంత్రిని నేను ఒక్కడినే అక్కడకు వెళ్ళాను. ఇంక ఏ మంత్రులు అక్కడకు రాలేదు. నన్ను ఒక్కడినే ఆహ్వానించారు. ఎందుకంటే, నేను దాదాపు 10 సంవత్సరముల నుంచి దాంతో అసోసియేట్ అయి ఉన్నాను.

ఉ.10.50

ప్రధానమంత్రి మోదీ గారు పేరు పేరున ఆటువంటి వాళ్లందరినీ పిలిచారు. ఆ జాతీయ అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే నాకు చిన్ననాటి స్నేహితుడని మోదీ గారు డయాస్ మీద మాట్లాడటం జరిగింది. కల్పనా

సరోజ చేసినటువంటి విజ్ఞాపన మేరకు లండన్‌లో వున్నటువంటి బాబు సాహెబ్ అంబేద్కర్ నివసించినటువంటి భవనాన్ని మహారాష్ట్ర గవర్నమెంట్ కొంది. కల్పనా సరోజకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, మోదీ గారు ఆమెను పొగడటం జరిగింది. అంటే ఆ సంస్థతోటి అసోసియేట్ అయినవాడిగా దళిత్ ఇండస్ట్రీస్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్‌ని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని దశల్లో ఆ ఆర్గనైజేషన్‌ను అసోషియేట్ చేసి beneficiaries identification గాని, selection of beneficiaries గాని తరువాత వారికి Entrepreneur Development Programme ఇవ్వడంలో గాని, కాంట్రాక్ట్ Contractors Development Programme ఇవ్వడంలో గాని వీటన్నింటిలో కూడా DICCI Executive ని పెద్ద ఎత్తున involve చేస్తున్నాం.

వారు హైదరాబాదులో గత సంవత్సరం exhibition పెట్టినపుడు అందరినీ కూడా పిలిచి గౌరవ ముఖ్యమంత్రి గారితో ఒక మీటింగ్ పెట్టి ఇక్కడ నూతన రాష్ట్రంలో దళితుల గిరిజనుల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి వారికి ట్రైనింగ్‌లు, లోన్‌లు, సబ్సిడీలు, backend support, moral support ఇచ్చి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడానికి అనేకమైనటువంటి పథకాలు తీసుకోచ్చాం. ఆ ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కింది. పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తాం. ఎందుకంటే కేవలం ఉద్యోగాల కోసమే మీరు వెంటపడవద్దు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి మీరు ఎదగాలని, ‘Don’t be job seekers be job givers’ ఒక నూతన నినాదాన్ని తీసుకోచ్చాం. కేవలం ఉద్యోగాల కోసమే వాటి వెంటపడకుండా, మీరు కూడా పరిశ్రమను స్థాపించండి, మీరు కూడా వ్యాపారాలు చేయండి, మీరు కూడా కాంట్రాక్టులుగా ఎదగండి, మీరు కూడా ఆర్థికంగా నిలబడి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగండి అని చెబుతున్నాం. మొట్టమొదటిసారిగా మా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ రకమైనటువంటి విధానాన్ని ముందుకు తీసుకువచ్చింది. గత ప్రభుత్వాలు చేయలేదు. ఎందుకు చేయలేదంటే, వారు ఆర్థికంగా నిలబడితే మనకు బానిసత్వం చేయరేమో, వారు స్వతంత్రంగా వ్యవహరిస్తారేమో, ఓట్లువేయరేమో, అని ఓటు బ్యాంకు పాడైపోతుందేమోనని చేప్పేసి అక్కడే ఓట్లు వేసే యంత్రాలుగా మార్చారు తప్ప...........

శ్రీ సి. రామచంద్రయ్య(శాసనసభా నియోజకవర్గం) : మంత్రిగారూ, దయచేసి మీ performance చెప్పండి (మైకు లేదు). దానికి అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారిని ఇరవై సార్లు పేర్కొనండి, అభ్యంతరం లేదు. కానీ, గత ప్రభుత్వం ఆ ఉద్దేశంలో ఉండవచ్చు అని చెప్పడం భావ్యం కాదు.

శ్రీ రావెల కిషోర్ బాబు : చరిత్రలో వాస్తవాలు కూడా తెలుసుకోవాలి కదా. మనం వర్తమానం, భవిష్యత్తులోకి తొంగిచూసేటప్పుడు, చరిత్ర కూడా కొంత తెలుసుకోవాలి అధ్యక్షా! అయినా “గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నటుంది” వ్యవహారం, అట్లాకాదు మీ పేరెత్తలేదు మీ గురించి మాట్లాడలేదు.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చెప్పండి నేను కాదనను. నేను వేరే మినిస్టర్లతో మిమ్మల్ని కంపేర్ చేసి చూసినప్పుడు, మీ ప్రతి ఆన్సర్‌లో మొదటగా గత ప్రభుత్వం గురించి ఒక పేరా ఉంటుంది. మీరు రెలెవెంట్‌గా వచ్చినప్పుడు ఎప్పుడైనా point out చేయండి. తప్పేమి లేదు. కానీ అది ఒక ఆంజనేయ దండకం చదివినట్లు అదొకటి పెట్టుకొని వుంటారు. గత ప్రభుత్వాలు ఈ ఉద్దేశ్యంతో ఆ విధంగా చేసి ఉండవచ్చు అనేది, how do you contemplate it? how do you visualize it? ఏమిటిది? అది మంచిది కాదు.

శ్రీ రావెల కిషోర్ బాబు: తప్పుల్ని సరిచేసుకోని ముందుకు వెళ్లాలన్నప్పుడు, ఆ తప్పులేంటో కూడా చెప్పాల్సిన అవసరం వస్తుంది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇది మరీ అన్యాయం సార్, మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు, మైక్ ఇచ్చారు. మళ్లీ కట్ చేశారు. ఏమిటిది? Is it the way to treat the opposition? అంటే మీరు రూలింగ్ పార్టీ సభ్యులు మాట్లాడితేనే allow చేస్తారా? ఇది చాలా బ్యాడ్‌గా వుంది.

MR. CHAIRMAN: Do you want answer for that?

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రతిసారి మధ్యలో దూరడం మాకేం ఇష్టం లేదు. చాలా అనుభవం వుంది హౌస్‌లో. నేను మినిస్టర్ గారికి ఏం చెప్పదలుచుకున్నానంటే, మీరు మీ ప్రభుత్వ performance బ్రహ్మాండంగా చెప్పండి.

MR. CHAIRMAN: Ramachandraiah garu, you have mentioned two points. ఇంతకు ముందు దానిపై విచారించకుండా ఒకసారి చెబతే చాలు అన్నారు. He has noted that point. మంచిది అన్నాడు. That is why mike was given.

SRI C. RAMACHANDRAIAH: I need that it should go on record. అందుకే మైక్ అడిగాను.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా పార్లమెంట్‌లో బాలయోగి గారి దగ్గర నేను ఆంతరంగిక అధికారిగా పనిచేస్తున్నప్పుడు పెద్దలు శ్రీ సి. రామచంద్రయ్యగారు అప్పుడు Science and Technology Committee కి ఛైర్మన్ గా వుండేవారు. పెద్దలు వారు చెప్పినటువంటి విషయాన్ని తప్పకుండా నేను మన్నిస్తాను. లిడ్ క్యాప్ గురించి మాట్లాడారు. గత ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ గురించి కూడా మాట్లాడారు స్వర్గీయ ఎన్.టీ.రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చర్మకారుల్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని, వారికి ఊతం కల్పించాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, లెదర్ ఇండస్ట్రీని ప్రమోట్ చేసి తద్వారా GDP ని పెంచాలని, మంచి ఉద్దేశంతో లిడ్ క్యాప్ సంస్థను ఆ రోజుల్లో స్థాపించి, పెద్ద ఎత్తున ప్రమోట్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. ఆ తరువాత ఏమయిందో తెలియదు గానీ, లిడ్ క్యాప్ సంస్థ మూత పడిపోయింది. ఇక్కడ మంచి స్థలం వుండేది...

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు(నామినేటెడ్) : మంత్రిగారూ, లిడ్‌క్యాప్ చెన్నారెడ్డిగారి సమయంలో ప్రారంభించారు, అప్పుడు చంద్రబాబునాయుడుగారు మంత్రిగా ఉన్నారు.

శ్రీ రావెల కిషోర్ బాబు : అది మూతపడితే, దానిని ప్రమోట్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం.

శ్రీ సి. రామచంద్రయ్య : మంత్రిగారూ..... మీరు సబ్జెక్ట్ పైన మాట్లాడండి. సబ్జెక్ట్ ట్రాక్ తప్పినారంటే, in the process of exhibiting your knowledge, you will be committing more mistakes. అందువల్ల మీ ఉద్దేశం నెరవేరదు. ఇంతకు ముందు గత ప్రభుత్వం ఈ విధంగా performance ఇచ్చింది అన్నారు. నేను ముఖ్యమంత్రిగారిని అడిగా, రామకృష్ణుడుగారిని అడిగా, లాస్ట్ 1994-2004, 2004-2014 performance in all respects – human indicators, fiscal performance గురించి ఎవరైనా ఒక్కరు వస్తే ఒక ఛానల్‌కు మేము కూడా వస్తాం, explain చేస్తాం. నిత్యం అబద్ధాలు చెప్పొద్దండీ. ఒకసారి చెప్పండి

ఫరవాలేదు. మీరు పెట్టిన డేటానే మీరు ఎకనామిక్ సర్వే పెట్టారు, బడ్జెట్ పెట్టారు. Continuousగాచెప్పడం ఏమిటి, వాస్తవాలు ఒప్పుకోండి. కొన్ని విషయాలలో మీకు బలం వుంది.

ఛైర్మన్ : సమ్మరీ చెప్పండి.

శ్రీ రావెల కిషోర్ బాబు : అధ్యక్షా చర్మకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దగ్గర దగ్గర 25 వేల మంది చర్మకారులు వున్నారు. చర్మకారులు అంటే చెప్పులు కుట్టుకొని జీవనం గడుపుకునేవారు. కవి శ్రీ గుర్రం జాషువా గారు ఒక మంచి మాట అన్నారు ఆ రోజుల్లో "చెప్పులు కుట్టి జీవనం సేయును గాని నిరాకరింపలేదనప్పుడు అప్పు పడ్డది సుమీ ఈ భారతావని వీని సేవకున్" అన్నారు చెప్పులు కుట్టి సేవ చేసినటువంటి ఈ చర్మ కారులు ఏవరైతే వున్నారో వాళ్లకి మన సమాజం అప్పు పడిందని ఆ రోజు జాషువా గారు అన్నారు. నిజానికి వాళ్ల ఋణం తీర్చుకోవలసినటువంటి అవసరం వుంది. మన కాళ్లు కందకుండా, ఎండ దెబ్బ తగలకుండా, మన కాళ్లకు ముళ్లు గుచ్చుకోకుండా చెప్పులు కుట్టి మనకు ఎంతో సేవ చేశారు. వారికి మనం ఎంతైన సేవ చేయాల్సిన అవసరం వుంది. దానికి ఏకైక సంస్థ లిడ్ క్యాప్ సంస్థ.

ఛైర్మన్: మినిష్టర్ గారు yo have circulated a Note in Telugu and English, which contains 11 pages each. దానిపైన సమ్మరి చేసేయండి.

శ్రీ రావెల కిషోర్ బాబు : లిడ్‌క్యాప్ గురించి చెప్పేస్తాను. అయిపోతుంది అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : మీ డిపార్ట్‌మెంట్ గురించి చెప్పదలచుకుంటే అదో పెద్ద రామాయణం. Be concise and simple.

శ్రీ రావెల కిషోర్ బాబు : లిడ్ క్యాప్ సంస్థను పునరద్ధరణ చేసి, సంస్థను పెద్ద ఎత్తున చర్మకారులను ఆదుకోవడానికి రెండు, మూడు రోజుల కిందనే ఒక సమావేశం ఏర్పాటు చేశాను. ఒక వర్క్ షాప్ పెడుతున్నాము. గౌరవ పతిపక్ష సభ్యులను కూడా ఆ వర్క్ షాప్‌కి invite చేస్తాం. వారు సూచనలు సలహాలు ఇస్తే బాగుంటుంది. SC,ST సబ్ ప్లాన్ గురించి చెప్పి నేను ముగిస్తాను. శమంతక మణి గారు మాట్లాడుతూ SC,ST సబ్ ప్లాన్ గురించి మాట్లాడారు భారతదేశంలో ఇవాళ SC,ST సబ్‌ప్లాన్ పెద్ద ఎత్తున ఏ ప్రభుత్వం అయినా అమలు చేస్తుందంటే అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. SC,ST సబ్ ప్లాన్ మీద దృష్టి పెట్టి చిత్తశుద్ధితో అమలు చేస్తూ దళిత గిరిజనుల కోసం పాటు పడుతున్నారంటే వారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారేనని నేను ఘంటాపథంగా చెప్పగలను.

ఉ.11.00

ఎందుకంటే ఇవాళ రూ. 2 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి అంతర్గత అప్రోచ్ రోడ్లకు కేటాయించినటువంటి ఘనత మన పభుత్వానిది. అప్రోచ్ రోడ్లు అంటే 2019 సంవత్సరానికి SC, ST కాలనీలన్నింటికి కూడా అంతర్గత అప్రోచ్ రోడ్లు అనేవి చేయాలనేది మన ప్రభుత్వం యొక్క లక్ష్యం.

పట్టణాభివృద్ధి శాఖకు రూ. 600 కోట్లు, పంచాయితీరాజ్ Department కు 1200 కోట్ల రూపాయలు, ఆ తరువాత 200 కోట్లు రూపాయలు S.T. Department కు కలిసి 2000 కోట్ల

రూపాయలు అంతర్గత approach roadsకి allot చేయడం జరిగింది. ఇది పెద్ద ఎత్తున మొట్ట మొదటిసారిగా చేస్తున్నాము.

అధ్యక్షా, ఒకటి ఈ సభ ద్వారా నేను మీ ద్వారా ప్రజలకు, గౌరవ సభ్యులకు తెలియ జేయవలసినటువంటి వాస్తవమేమిటంటే SC, ST Sub-Plan ఏది అయితే ఉందో ఈ Sub-Plan నిధులు ద్వారా, దళిత, గిరిజనులకు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రకాలుగా వారిని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో పని చేస్తాము.

భారతదేశంలోనే ఒక ఆదర్శవంతమైనటువంటి రాష్ట్రంగా ఇవాళ మేము ముందుకు వెళ్లుతున్నాము కేంద్ర మంత్రివర్యులు శ్రీ టి.ఎస్.గెహ్లాట్ గారు స్వయాన చెప్పినటువంటి మాట ఆంధ్రప్రదేశ్‌లో SC,ST Sub-Plan అమలుని పరిశీలించాలి, మిగతా రాష్ట్రాలకు కూడా ఈ విధానాన్ని వర్తింపజేయాలని చెప్పడం జరిగింది. మా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో దళిత, గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి(స్థానిక సంస్థలు – నెల్లూరు): అధ్యక్షుల వారికి ప్రత్యేకంగా నమస్కారములు తెలియజేస్తున్నాను. ఈ రోజున సంక్షేమ కార్యక్రమాలు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాల గురించి ఆలోచిస్తే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చుకుంటే దాదాపు 24 శాతం ఎక్కువగా బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. దానిలో భాగంగానే అనేక కార్యక్రమాలు చేపట్టారు. దానిగురించి మా సోదరి సభ్యురాలు కూడా అన్నీ చెప్పడం జరిగింది. మంత్రిగారు కూడా దాని గురించి చక్కటి వివరాలు కూడా తెలియజేశారు.

అధ్యక్షా, కాబట్టి చెప్పిందే చెప్పుకుంటూ పోవటం దేనికి అని చెప్పి కొన్ని సూచనలు మాత్రం మా యొక్క మంత్రి గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈవేళ చూస్తే ఇంత నిధులు వచ్చినాసరే ఏమి చేసినాసరే ఇక్కడ ఉన్నటువంటి మన ప్రాంతంలో మన రాష్ట్రంలో ఇంకా కూడా చదువుకి నోచుకోనటువంటి విద్యార్థులు, విద్యార్థినులు ఇంకా ఎక్కువగానే ఉన్నారు. వారు ఇప్పటికి కూడాను డ్రాపవుట్స్‌గా మిగిలిపోతున్నారు. అది చూచి ఇవాళ ప్రభుత్వం వారికి కూడా స్కాలర్‌షిప్పులు ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. దాదాపు రూ. 27.63 కోట్లను ప్రభుత్వం ఇచ్చినందుకు ప్రత్యేకంగా నేను మన ఆర్థిక శాఖను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఇక చూస్తే మనం చెప్పుకొనేటువంటి స్కాలర్‌షిప్పుల విషయాలలో గాని ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో గానీ, ప్రతి విషయంలో కూడా చురుకుగా ముందుకు పోతున్నారనేటువంటి విషయాన్ని మనమంతా కూడా చూస్తున్నాము. కానీ, ఇప్పటికీ కూడా మనో ధైర్యంతో బాలికలు గాని బాలురు గాని వసతి గృహాలలో ఉండలేక పోతున్నారు.

అధ్యక్షా, ఎక్కడికైనా వెళ్లినప్పుడు విద్యార్థులకు పడుకోనేందుకు వసతిగాని, toilets గాని ఇట్లాంటివాటిని విషయాలలో ఇంకా ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అనేటువంటిది నేను తెలియజేస్తున్నాను. పోతే ఈ రోజున మౌలిక సదుపాయాలకు మనం ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి వీటినన్నింటిని కూడా చూసుకుపోతుంటే కట్టినటువంటి భవనాలు సొంత ఇళ్లయితే

(మనం కట్టించినవి) అయితే మాత్రం ఎనభై సంవత్సరాలు అయినా, వంద సంవత్సరాలు అయినా అవి శాశ్వతంగా ఉంటున్నాయి. కానీ, ఎక్కడైనా ప్రభుత్వానికి సంబంధించిన భవనాలు కట్టినట్లయితే వాటికి Annual Maintenance అనేది లేకుండా చాలా దుర్లభంగా ఉంది. ఉన్నటువంటి భవనాలు తుప్పుపట్టిపోవడం, పైనుంచి పెళ్లలు పెళ్లలుగా స్లాబు రాలిపోవడం లేకపోతే గోడలు కూలిపోవడము లేక పోతే కిటికీ తలుపులు విరిగిపోవడము మరి ఇలాంటి పరిస్థితులలో కనీసం, ఔట్‌సోర్సింగు, కాంట్రాక్టు విధానాన్ని రూపొందించి వాటిని సక్రమంగా ఉండే విధంగా అక్కడ ఉండేటటువంటి విద్యార్థి, విద్యార్థునులకు సదుపాయంగా ఉండే విధంగా, రాత్రిపూట వాళ్లు గాలి వస్తుంటే కూడా చలికి ఇబ్బంది పడుతున్నారు. వీటిని ప్రత్యేకమైన దృష్టితో, మానవతా దృష్టితో చూడవలసినదిగా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మనం చూస్తున్నాము, ఇప్పుడు చెప్పారు మంత్రిగారు చర్మాన్ని చీల్చి కాళ్లకు కవచాల్లాగా కుట్టించినటువంటి ఎంతో మంది దానికి సంబంధించినవారంతా కూడా ఈ రోజు కష్టాల్లోనే ఉన్నారు. ఇవాళ చూస్తే మనం ఇక్కడి నుంచి ఎగుమతి చేసేటువంటి చర్మము రూ. 100 లు, రూ. 200 లకు ఎగుమతి చేస్తున్నాము. మనం కొనేటువంటి మనీ పర్సు గానీ లేదా ఆడవారు తగిలించుకొనేటువంటి బ్యాగ్స్‌గానీ లేదా మిగతా చిన్న చిన్న బ్యాగులు గాని వాటన్నిటిని చూస్తే మనం ఎంతకీ ముడి సరకు ఇస్తున్నాము. అదే విషయాన్ని మనం ఏదో యు.కె. లేకపోతే అమెరికా నుంచో దిగుమతి చేసుకున్నటువంటి Mount Blank కంపెనీలు గానీ వాటన్నిటిని చూస్తే దాదాపు వాటి మీద 10,000% ఎక్కువ ఆదాయముతోటి వాళ్లు మనకు కనిపిస్తున్నారు. అంటే అర్థము ఏమిటంటే, మన దగ్గర చేసేటువంటి పనితనం ఉంది అన్నీ ఉన్నాయి కానీ వాళ్లకు కావలసినటువంటి సక్రమమైనటువంటి టెక్నాలజీని అంటే ఆ స్కిల్‌ను మనం తీసుకువచ్చి వాళ్లకు గాని ఇచ్చినట్లయితే మన దేశంలోనే పర్సులు, బ్యాగులు తయారు చేయవచ్చు. మరి దానికి సంబందించినటువంటి టెక్నాలజీని వాళ్లకు అందిచినట్లయితే వారు కూడా పరిపూర్ణంగా ఆర్థికాభివృద్ధి పొందేందుకు అవకాశం ఉంటుందని కూడా మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక్క విషయాన్ని ఒక్క సూచనను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఏమిటంటే, నేడు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఉన్నాయి. అది చాలా మహోన్నతమైన కార్యక్రమం చట్ట పరిధిలో ఎక్కడా కూడా ఈ నిధులను దారి మళ్లించకుండా నిధులన్నింటినీ కూడా దళిత ప్రయోజనాలకోసం ఉపయోగించాలనే మంచి ఆలోచనతో తీసుకున్నటువంటి నిర్ణయం. నేను అడిగేది ఒక్కటే ఇవాళ నిధులు ఖర్చు చేయలేకపోతున్నాము. ప్రతి సంవత్సరము కూడా అనుకున్నటువంటి నిధులను ఖర్చు పెట్టలేక మరలా ఈ చట్ట బద్ధత వచ్చింది కాబట్టి spill over క్రింద దానిని ఇంకొక సంవత్సరంలోకి తీసుకెళుతున్నాము. నేను కోరుకునేది ఏమిటంటే, విద్య మీద పూర్తిగా ఆ డబ్బులను ఖర్చు పెట్టినట్లయితే, వారి సంక్షేమం మీద ఖర్చుపెట్టినట్లయితే వారు చాలా అభివృద్ధి చెందుతారు. ఇవాళ ఒక జిల్లాను లేదా మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకోండి లేదా ప్రయివేట్ కాలేజీల్లో, ప్రయివేట్ స్కూల్స్ ఏవిధంగా వున్నాయో మరి అదే విధంగా ఆప్రాంతాలలోకి కూడా మనం తీసుకువచ్చి ప్రభుత్వం కూడా ప్రయివేటురంగానికి ధీటుగా నిలబడగలదనేటువంటి విశ్వాశాన్ని రూపొందించేదానికి గాను ఆ నిధులను కేటాయించి మన ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావడానికి సహకారాన్ని అందించాలని మీ ద్వారా నేను మంత్రిగారిని కోరుకుంటున్నాను. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావు(శాసనసభా నియోజకవర్గం) : రెండు, మూడు క్లారిఫికేషన్స్

మిస్టర్ ఛైర్మన్ : రూల్ 70 క్రింద వారు అడిగారు. దీంట్లో మీరు అడగలేదు. అడిగిన ఇద్దరు సభ్యులకు నేను సమయం ఇచ్చాను.

శ్రీ రాము సూర్యారావు : మీ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే ఆ దళిత పేటలో అగ్రవర్ణాలు ఎవరైతే నివసిస్తున్నారో వాళ్లకు దగ్గరగా పెట్టడం మంచిదని, అలాగే వీలైతే అక్కడ ఖాళీలు ఎక్కడ అయితే వున్నాయో వాళ్లందరికీ కూడా అక్కడే ఇళ్లు ఏర్పాటు చేయడం మంచిది. నా సొంత గ్రామం పశ్చిమగోదావరి, కొయ్యలగూడెం మండలం పొంగుటూరు. మేము SC లు ఎక్కడైతే ఉంటారో ఆ స్కూల్లో చదవడం జరిగింది. మా ప్రక్కన వారు ఉండడం వలన వారి బాధలు ఏమిటో గ్రహించి మేము ప్రక్కనే కూర్చుని విశాల భావం ఏర్పడడానికి అవకాశం వచ్చింది మాకు కూడా. అందువల్ల వారితోటి కలిపి వారిని కూడా చదివించడానికి అవకాశం ఏర్పడింది. ఇంకొకటి ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయి, గ్రామంలోనే పంచాయితీలు అలాగే మిగతా కార్యాలయాలు కూడా దళిత పేటలోనే పెడితే వీళ్లు కూడా అక్కడకు వెళ్లి ప్రక్క ప్రక్కనే ఉంటే అది బావుంటుంది. అలాంటి భావాన్ని కలగజేయమని నేను మీ ద్వారా మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవసభ్యురాలు శమంతకమణి గారు కరెక్ట్‌గా చెప్పారు. ఎవరైతే ఈ దళిత కులాల నుంచి ఐ.ఏ.యస్. ఆఫీసర్స్ అయ్యారో, మంత్రులు అయ్యారో, ప్రజా ప్రతినిధులు అయ్యారో కనీసం ఆ పేటలకు వెళ్లి పరిశీలిస్తే, అక్కడ వారి బాధలు ఏమిటో వారు ఏమి అనుభవిస్తున్నారో మనం ఏమి చేయాలో తెలుస్తుంది. మరొక విషయం ఏమిటంటే, ముఖ్యమంత్రి గారి గురించి చాలా మంది చక్కగా చెప్పుకున్నారు, ప్రశంశల వర్షం కురిపిస్తున్నారు. ఆయన త్యాగానికి నేను కూడా ఆమోదిస్తాను. కానీ ఆయన మీద ప్రశంశలు కురిపిస్తున్నారు కాని ఆయన ఏమి చేస్తారో చేయడం లేదు మనం. చంద్రబాబునాయుడుగారు పశ్చిమగోదావరి జిల్లా వచ్చినప్పుడు దళిత పేటలో ఒక నులక మంచంమీద కూర్చొని వాళ్ల బాధలు ఏమిటో తెలుసుకున్నారు. మనం ప్రజాప్రతినిధులుగా వాళ్ల పేటలు వెళ్లుతున్నామా, అక్కడ వాళ్ల దగ్గర ఉంటున్నామా వాళ్లు భోజనాలు ఏమి చేస్తున్నారో చూస్తున్నామా, వాళ్లు చదువులు ఎందుకు మాని వేస్తున్నారో చూస్తున్నామా, వాళ్ల అలవాట్లు ఏమిటో చూస్తున్నామా, వారిని అభివృద్ధి చేయాలంటే వాళ్ల దగ్గరకు వెళ్లాలి వాళ్లతో గడపాలి అలా గడిపినప్పుడే దళితులకు నిజంగా సేవ చేస్తాము.

ఉ.11.10

అందుకు సభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారిని నేను ఆదర్శంగా తీసుకుంటున్నాను. చంద్రమోహన్ రెడ్డి గారు అక్కడకు వెళ్లి వాళ్ల బాధలేమిటో తెలుసుకుని ప్రచారం కూడా చేశారు. వాళ్ల గురించి అందరికీ చెప్పడం జరిగింది. ఆ విధంగా ఆయనను అందరం ఆదర్శంగా తీసుకోవాలి. అప్పుడే వాళ్లను అభివృద్ధి చేయగలుగుతాము. సబ్‌ప్లాన్ వచ్చినప్పుడు మేము సంతోషించాము. ఊరేగింపులు చేశాము. నేడు ఆ ఫలాలు వారికి అందేలా చేయమని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : సార్, ఇది నా హృదయానికి దగ్గరగా ఉన్న సబ్జెక్ట్ కాబట్టి, మాట్లాడకుండా ఉండలేకపోతున్నాను. ఎస్సీ సబ్–ప్లాన్‌కు సంబంధించిన నిధులు మండలాధీశుల వీడియో కాన్ఫరెన్సుల కోసం ఖర్చు పెట్టిన మాట వాస్తవమేనా? గత ప్రభుత్వాల మాదిరిగానే ఎస్సీ,ఎస్టీ సబ్–ప్లాన్ నిధులను వారి ప్రయోజనాల కంటే సాధారణ ప్రయోజనాల కోసం ఇష్టారాజ్యంగా వాడుతున్న మాట వాస్తవమేనా? రెండవది, గత ఎస్సీ సబ్–ప్లాన్‌లో ఎంత మేరకు నిధులు మిగిలాయి? వాటిని ఈ సంవత్సరం అదనంగా కలిపారా? సూర్యారావు గారు చెప్పినట్లు ఎస్సీలను వెలివాడలలోనే ఉంచదలచారా? ఎస్సీ కాలనీలు, ఎస్సీ కాలనీలు, ఎస్సీల కాలనీలు అంటూ మంత్రిగారు మూడు సార్లు చెప్పడం జరిగింది. ఎస్సీల కాలనీలను ఫ్యూడల్ వ్యవస్థలో మాదిరిగా ఇంకా ఊరికి బయట, వాళ్లను ఎక్స్‌క్లూజివ్‌గానే ఉంచదలచుకున్నారా? లేక సభ్యసమాజంలో కలపదల్చుకున్నారా?

మరొక విషయమేమంటే, వర్ణాంతర, కులాంతర వివాహాలను చేసుకోవడం ద్వారా కుల నిర్మూలనకు మార్గమేర్పడుతుందని డా. బి. ఆర్. అంబేద్కర్ గారు చెప్పారు. మరి, అటువంటి వివాహాలను చేసుకున్నవారికి ప్రభుత్వం ఏ విధమైన ప్రోత్సాహకాలను ఇవ్వనటువంటి విషయాన్ని గమనించి దానిని సర్దుకుంటుందా? ప్రస్తుతం ప్రభుత్వంలో, ప్రభుత్వ రంగంలో ఏ విధమైన రిక్రూట్‌మెంట్స్ లేవు, ఉన్నవి కూడా మూతపడిపోతున్నాయి. అటువంటి నేపథ్యంలో ప్రైవేటీకరణ వచ్చినప్పుడు, పిపిపి విధానం వస్తున్నప్పుడు లేదా foreign direct investments వస్తున్నప్పుడు ప్రైవేటు కంపెనీలే మార్గమని చెప్పినప్పుడు, ఎస్సీ, ఎస్టీలకు ప్రైవేటు సంస్థల్లో కూడా రిజర్వేషన్లను ఎక్స్‌టెండ్ చేసేటటువంటి స్వచ్ఛమైన అంబేద్కర్ ఆలోచనా విధానానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా? లేదా గత ప్రభుత్వం మాదిరిగా ట్రీట్ చేయాలనుకుంటోందా అనేవాటి గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్(పట్టభద్రుల నియోజకవర్గం – కడప,అనంతపురం,కర్నూలు) : సార్, అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి కింద ఉన్నతవిద్య కోసం ఆర్థిక సహాయం వస్తుందనే ఆశతో చాలామంది విద్యార్థులు అప్లై చేసి విదేశాలలోని కాలేజీలలో చేరారు. వాళ్లకు ఇప్పుడు ఫలానా కాలేజీ అయితే ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం వర్తించదు, ఫలానా దేశమైతే వర్తించదు అని చెబుతున్నారు. అసలు ఈ అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి క్రింద గత రెండు, మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో తెలియచేయాలని కోరుతున్నాను. ఏవో కొన్ని సాంకేతిక కారణాలతో వాటిని తిరస్కరించడం కాకుండా ఎవరైతే విదేశాలలో చదువుకున్నారో వారందరినీ కూడా రీకన్సిడర్ చేసి వారందరకూ స్కాలర్‌షిప్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు(శాసనసభా నియోజకవర్గం): సార్, Act 1/13 క్రింద ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అనేది ఈ సభలోనే మనం తీసుకువచ్చాము. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. అది కాదు అని ఎవరూ చెప్పలేరు. కానీ, ఇప్పుడు అది అమలవుతున్నది. ఎస్సీ, ఎస్టీలకు ఎంత మేలు చేసినా, మేలు చేసింది ఎవరనే స్టేట్‌మెంట్ ఒకటి ఇస్తే బాగుంటుందని ఎల్‌ఓపి గారు అడిగారు. నేను చిన్న సజెషన్ చెబుతాను. ఒక్క సంవత్సరం మీ దగ్గర ఉన్న సబ్‌ప్లాన్ నిధులన్నీ ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణం కోసం కేటాయించండి. లేదా, ఇప్పటివరకూ 3 లక్షల ఎస్సీ,ఎస్టీ గృహనిర్మాణాలకు సంబంధించిన బాకీలు ఉన్నాయి. పోనీ, ఆ బాకీలైనా చెల్లించండి. ఓ.సి.లది పక్కన పెట్టండి. ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకుని ఉన్నారు. రెండు సంవత్సరాల నుండి ఒక్క పైసా కూడా రాలేదు. ఈ ప్రభుత్వం చొరవ తీసుకుని వాటిని చెల్లించాలి.

విద్యా విధానంలో చాలా మార్పులు తీసుకువచ్చారు. కానీ, 15, 20 మంది పిల్లలున్న స్కూల్స్‌ను మూసివేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. దగ్గరగా ఉన్న స్కూల్స్ ఓ.సి. localityలో ఉన్న పాఠశాలలను కూడా మూసివేయించారు. గతంలో 5 మంది పిల్లలుంటే స్కూల్సు పెట్టించి, operation black board క్రింద బిల్డింగ్ కట్టించారు, కానీ పిల్లలు లేరని ఇప్పుడు క్లోజ్ చేయించారు. 5 మంది పిల్లలున్నా సరే స్కూల్స్‌ని ఓపెన్ చేయించండి. ఎస్సీ localityలో ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను పెంచండి సార్. యూనివర్శిటీకి వచ్చిన తరువాత పెంచుతామని అంటున్నారు. గృహనిర్మాణం కింద వాళ్లు చేసిన అప్పులను తీర్చండి. అప్పుడు ఈ ప్రభుత్వాన్ని వాళ్లు తలుచుకుంటారు. నిముషానికి 40 సార్లు మీ నాయకుడిని పొగిడినా మాకు ఇబ్బంది లేదు కానీ, ఎస్సీ, ఎస్టీల గురించి ఒక్క నిముషం ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి(నామినేటెడ్) : అధ్యక్షా, మొత్తం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్‌కు సంబంధించి మరియు సబ్‌ప్లాన్ నిధులతో సహా దాదాపు రూ.12,000కోట్లు ఉన్నాయి. నేనేమంటానంటే, కొన్ని కొన్ని గిరిజన, ఎస్సీ, ఏస్టీ కాలనీలను చూసినప్పుడు చాలా హృదయవిదారకంగా ఉంటున్నాయి. ముఖ్యమంత్రి గారి సపోర్టుతో అన్‌లిమిటెడ్ బడ్జెట్ అంటే అదనపు నిధులను కూడా తెచ్చుకునేందుకు ప్రయత్నం చేయాలి. సభ్యులు శ్రీ బి. చంగల్ రాయుడు గారు చెప్పినట్లు వాళ్లకు ఆ కాలనీలో వసతులకు టాప్ ప్రయారిటి ఇవ్వాలి. ఎస్సీ కాలనీలకు రోడ్లు అని మనం ప్రపోజ్ చేస్తున్నాము మంచిదే. వాటిని ఎస్సీ విలేజీల వరకు పరిమితం చేసి ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పర్టిక్యులర్‌గా ఆ కాలనీల వసతులు, గృహనిర్మాణం కూడా అవసరమైతే వాటి కోసం కేటాయించడం, వారి పరిస్థితులను మెరుగుపరచేందుకు నూరు శాతం సబ్‌ప్లాన్ నిధులు వాటికి ఖర్చు పెట్టాలనేది నా ఉద్దేశం. ఇరిగేషన్‌కు అన్‌లిమిటెడ్‌గా అంటే గత రెండు సంవత్సరాలుగా బడ్జెట్ కేటాయింపులను మించి ఖర్చు పెట్టాము. అదే విధంగా గిరిజనుల విషయంలోకూడా ఫస్ట్ ప్రయారిటీ ఇచ్చి, వారి అభివృద్ధిని కేవలం బడ్జెట్ కేటాయింపులకే పరిమితం చేయకుండా అదనపు నిధులను పెట్టేందుకు సిద్ధపడాలి. నాకు తెలిసి ఏ పార్టీ సభ్యుడూ దీనిని కాదనరు. కనీసం దరిదాపులుగా వారు మిగతావారితో కలిసి బ్రతికేందుకు కావలసిన పరిస్థితులను కల్పించేందుకు అందరం dedicated గా ఉండాలి. ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మి శివ కుమారి(శాసనసభా నియోజకవర్గం) : అధ్యక్షా, ఈ రోజున దళితుల గురించి, గిరిజనుల గురించి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని రకాలుగా సహాయపడుతున్నదో మంత్రివర్యులు అందచేశారు. అసలు దళితులు ఎక్కడైతే ఉన్నారో, అక్కడ వారికి చిన్న చిన్న గృహాలు ఉన్నప్పటికీ, చాలామంది దళితులకు పెళ్లిళ్లు అయి వారు ఇళ్లు కట్టుకోలేక, కట్టుకోవడానికి స్థలం లేక చాలా దీనావస్థలో ఉన్నారు. మీరు తక్షణమే ఏమైనా మిగిలిన దళితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇవ్వగలమా అనేది చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. అగ్రకులాల వారు నివసించే దగ్గర ఎస్టీల ఇళ్లు ఉండేట్లు చూడమని సభ్యులు శ్రీ రాము సూర్యారావు గారు కోరారు. మాకైతే అంతవరకూ ఆశ లేదు కానీ, కనీసం వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి గృహాలు కట్టించి ఇవ్వగలమా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మరొక విషయమేమంటే, పేద కుటుంబాలలో 50 యూనిట్స్ కంటే తక్కువ కరెంట్ వినియోగించిన వారికి ఉచితంగా కరెంట్ ఇవ్వడం జరుగుతోంది. ఇప్పుడు వచ్చేది వేసవి కాలం కాబట్టి వారికి చాలా కష్టమవుతోంది. ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కూలర్, టి.వి., ఫ్రిజ్ అనేవి కొనుక్కుంటారు కాబట్టి, ఇటువంటి వస్తువులన్నీ ప్రతి కుటుంబంలోనూ ఖచ్చితంగా ఉంటున్నాయి. అందువల్ల, వారికి విద్యుత్ సౌకర్యం అంటే కొన్ని అదనపు యూనిట్లు వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందా? తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎ.ఎస్. రామకృష్ణ (ఉపాధ్యాయ నియోజకవర్గం – కృష్ణా,గుంటూరు): మన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు చాలా వివరంగా ఎస్సీ, ఎస్టీలను అనేక రకాలుగా అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చాలా సంతోషం. ఇదంతా చూసిన తరువాత నాకు అనిపించేదేమిటంటే నిరక్షరాస్యుల విషయంలో మన దేశంలో గానీ, మన రాష్ట్రంలో గానీ ఎస్సీ, ఎస్టీలలో ఎక్కువ శాతం మంది ఉన్నారనేది వాస్తవం. ఎస్సీ, ఎస్టీలలో ఈ నిరక్షరాస్యత అనే పెనుభూతం ఎక్కువగా ఉంది. మన రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వయోజనులలో ఎక్కువగా ఉంది. దీనిపై ఎక్కువగా దృష్టి సారించి ప్రత్యేకమైన చర్యలు చేపడితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

ఎందుకంటే, ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలంటే, విద్య అనేది చాలా ముఖ్యమైనది. ఇగ్నోరెన్స్ అనేది చాలా పెనుభూతంగా ఉంది. ఇవన్నీ నల్లిఫై అవడానికి ఇగ్నోరెన్స్ అనేది ప్రధాన కారణం. దానిపై దృష్టి సారించవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు(ఉపాధ్యాయ నియోజకవర్గం-శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం): అధ్యక్షా, ఒకే ఒక విషయం, ఈ రాష్ట్రంలో దళితులు ఎంతమంది ఉన్నారు? వారిలో చదువుకున్నవారు ఎంతమంది, ఉద్యోగులు ఎంతమంది, వారి స్థితిగతులు ఏమిటో అధ్యయనం చేయించి దాని ప్రకారం మనం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి చేసినట్లయితే తప్పనిసరిగా ప్రమాణాలు పెరగడానికి అవకాశముంటుంది. ఆ విధమైన సర్వేను చేయించవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా సూచనలు, సలహాలు ఇచ్చారు. వాటన్నింటినీ కూడా పరిశీలిస్తాము. సభ్యులు శ్రీ నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించాలని చెప్పారు. వాటిని సబ్‌ప్లాన్ ద్వారా కల్పిస్తాము. చర్మకారులను కూడా ఆదుకోవడానికి లిడ్‌క్యాప్‌ను పునరుద్ధరిస్తాము. సభ్యులు శ్రీ పి.జె.చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించడం జరుగుతోందా అని అడిగారు. ఆ విధంగా జరగడం లేదు. ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే వాడతాము. ఒక్క రూపాయి కూడా దారి మళ్లించే ప్రయత్నమనేది అసంభం, అసాధ్యం, అది జరగని పని అని కూడా తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు (మైకు లేకుండా): మండల ఆఫీసుల్లో...

శ్రీ రావెల కిషోర్‌బాబు: అధ్యక్షా, మండల ఆఫీసుల్లో వీడియో ద్వారా పిల్లలకు డిజిటల్ టీచింగ్ కోసం ఐ.టి.డిపార్టుమెంటు కొన్ని నిధులను కేటాయించింది. మండల ఆఫీసుల్లో ఇదివరకే వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ఉంది. దానిద్వారా పాఠశాలలకు కనెక్ట్ చేయాలని డిజిటల్ ఎడ్యుకేషన్ నిమిత్తం వారు కేటాయించడం జరిగింది తప్ప ఆ నిధులు దారి మళ్లించడం కాదని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యార్థి పథకం ద్వారా ఇంతవరకూ భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రం నుంచి 120 మంది విద్యార్థినీ, విద్యార్థులను ఉన్నతవిద్య కోసం అమెరికా లాంటి దేశాలకు పంపించిన ఘనత మన ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి దక్కుతుందని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీనికి స్ఫూర్తి కూడా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గారికే చెందుతుంది. ఎందుకంటే, ఆనాడు ఆయన విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించి విజ్ఞానాన్ని సంపాదించి, చైతన్యాన్ని పొంది ఇక్కడకు వచ్చి ఉద్యమాలు చేసి, పెద్దఎత్తున మా అందరికీ కూడా రిజర్వేషన్లు అందించారు. ఆయన స్ఫూర్తితో, ఆయన పేరుతో ఓవర్‌సీస్ విద్యార్థి పథకాన్ని అమలుచేస్తున్నాము. సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకున్నాను. అక్కడకు వెళ్లిన తర్వాత విద్యార్థులకు ఏదైనా ఇబ్బందుల వల్ల వారికి స్కాలర్‌షిప్పులు ఎవరికి అందడం లేదు, ఎందుకు అందడం లేదనే విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ బి. చంగల్‌రాయుడు గారు గృహనిర్మాణంపై మంచి మాట చెప్పారు. గత నోడల్ ఏజెన్సీ మీటింగ్‌లో ఇదే అంశం చర్చకు వచ్చింది. మాప్రభుత్వం అధికారంలోకి వచ్చిత తర్వాత గత 20 నెలల కాలంలో ప్రభుత్వం డబ్బు తర్వాత ఇస్తుందనే ఉద్దేశ్యంతో కొంతమంది లబ్ధిదారులు కొన్ని ఇళ్లను నిర్మించుకోవడం జరిగింది. వాటిలో ఎస్సీ, ఎస్టీ ఇళ్లన్నీ కూడా లెక్కలు తీశాము. వాటికోసం ఇన్ని నిధులు కావాలి, సబ్‌ప్లాన్ నిధుల నుంచి ఇస్తారా అని గృహనిర్మాణశాఖ ప్రభుత్వాన్ని అడిగింది. ఆ అంశాన్ని పరిశీలిస్తున్నాము. అందుకోసం, ఈ సంవత్సరం గృహనిర్మాణశాఖకు రూ. 616 కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల క్రింద కేటాయించడం జరిగింది. తప్పకుండా ఈ అంశాన్ని కూడా పరిశీలించి కనీసం ఎస్సీ, ఎస్టీల వరకూ అయినా ఇళ్లు కట్టుకున్న వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

సభ్యులు శ్రీనివాసులునాయుడు గారు ఒక మంచి సలహా ఇచ్చారు. వాస్తవానికి, చట్టంలో కూడా ఉంది, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలులో కొంత సర్వే సిస్టమ్ కావాలి, ఫీడ్‌బ్యాక్ సిస్టమ్ కావాలి, అనలిటికల్ స్టడీస్ చేయాలని, దానికోసం ఒక సబ్‌ప్లాన్ సపోర్ట్ యూనిట్‌ను కొన్ని సంస్థల సాయంతో పెట్టుకోవాలని ఆ చట్టంలో ఉంది. దానిప్రకారం ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, ఒక సంస్థను ఔట్‌సోర్సింగ్ ద్వారా తీసుకుని ఈ యాక్టివిటీస్ చేయాలని ఆదేశించగా, 'సెస్' అనే సంస్థను ఔట్‌సోర్సింగ్ బేసిస్‌పై తీసుకుంటున్నాము. 'సెస్' సంస్థ field level survey నిర్వహించి, దళితులయొక్క స్థితిగతుల అధ్యయనం, వారియొక్క జీవన విధానం అధ్యయనం, Human Development Indicators ప్రకారం వారు ఏ స్థాయిలో ఉన్నారు, నిరక్షరాస్యత ఎంత ఉన్నది, అక్షరాస్యత ఎంత ఉన్నది, ఉద్యోగులు ఎంతమందికి ఉన్నారు, నిరుద్యోగులు ఎంతమంది ఉన్నారు, IMR, MMR, health conditions, road connectivity ఎంత ఉన్నది, త్రాగునీరు పంపిణీ వారికి ఎంత జరుగుతోంది మొదలైన అంశాలన్నీ కూడా అధ్యయనం చేసి feedback ఇవ్వడం జరుగుతుంది. అంతేగాక, ప్రభుత్వం అమలుచేసే పథకాల యొక్క ఫలితాలను కూడా అధ్యయనం చేయడం జరుగుతుంది. ప్రభుత్వం అమలుచేసే పథకాల యొక్క ఫలితాలు పొంది ఎంతమంది ఆర్థికంగా బలపడుతున్నారు, ఎంతమేరకు బలపడుతున్నారో లాంటి విషయాలన్నీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం కోసం విజయవాడలో ఆ సంస్థను స్థాపించమని ఆదేశించడం జరిగింది. నిరంతర అధ్యయనం ద్వారా ఈ పథకాలను అమలుచేయడం జరుగుతుంది.

సభ్యులు శ్రీ రామకృష్ణ గారు చెప్పినట్లు నిరక్షరాస్యతను తగ్గించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటాము. మా ప్రభుత్వం తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయం ఏమిటంటే, గతంలో నిర్మించిన ఇళ్లు రూ. 40 వేలు లేదా రూ. 80 వేలతో నిర్మించారు. ఆ గృహాలకు ఎవరైనా బంధువులు వస్తే, బయట కూర్చోవాలి. ఆరడుగుల కంటే ఎక్కువ పొడుగు ఉన్నవారైతే కాళ్లు ముడుచుకుని పడుకోవాలి. ఒక మంచం కూడా పట్టనటువంటి గృహాలను నిర్మించారు. అటువంటి పరిస్థితి రాకుండా ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే, ఎవరైనా బంధువులు వస్తే కూర్చోవడానికి ఒక రూము ఉండాలి. ప్రభుత్వం ఇళ్లను నిర్మించినపుడు గౌరవప్రదంగా నిర్మించాలి. ఒక యూనిట్ ధరను రూ. 2.75 లక్షలకు మన రాష్ట్రప్రభుత్వం పెంచడం జరిగింది. గతంలో రూ. 40 వేలు లేదా రూ. 80 వేలకు నిర్మించే ఇల్లు కంటే ప్రస్తుతం రూ. 2.75 లక్షలకు నిర్మించే ఇల్లు గౌరవప్రదంగా ఉంటుంది, విశాలంగా ఉంటుంది. ఈ విధంగా ఎస్సీలకు, ఎస్టీలకు కూడా నిర్మించి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కేంద్రప్రభుత్వం కూడా సుమారు లక్ష ఇళ్లు మన రాష్ట్రానికి కేటాయించింది. మరొక లక్ష ఇళ్లు మన రాష్ట్రప్రభుత్వం ద్వారా నిర్మించి మొత్తం రెండు లక్షల ఇళ్లను నిర్మించి రాష్ట్రప్రజలకు ఇవ్వాలని పెద్ద కసరత్తు చేస్తున్నాము. ఒకటే పేరుమీద నాలుగు ఇళ్లను నిర్మించడం, లిస్టులో లేనివారి పేరు మీద ఇళ్లను నిర్మించడం లాంటి గతంలో జరిగిన అవకతవకలన్నీ ప్రక్షాళన చేసి ఒక నూతన

వ్యవస్థను, పారదర్శక వ్యవస్థను తీసుకురావడంలో కొంత ఆలస్యమైంది. ఈ బడ్జెట్‌లో నిధులను కూడా కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఇళ్లను నిర్మించడం ప్రారంభిస్తాము.

సభ్యులు శ్రీ చంద్రశేఖర రావు గారు ప్రయివేటు కంపెనీలలో రిజర్వేషన్ల గురించి ఒక మంచి ప్రశ్నవేశారు. నేడు ప్రయివేటు రంగంలో దళితులను ప్రోత్సహించడానికి పెద్దఎత్తున అనేక కార్యక్రమాలను తీసుకురావడం జరిగింది. ప్రయివేటు కంపెనీలలో రిజర్వేషన్లు లేనటువంటి లోటును సరిచేసుకోవడానికి వాటి స్థానంలో వారు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలనే ఒక కొత్త స్లోగన్‌తో పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా, కాంట్రాక్టర్లుగా ఎదగడం కోసం Contractors Development Programme, Entrepreneurs Development Programme, Credit Guarantee Scheme, Margin Money Scheme, Venture Capital Scheme లాంటి పథకాలను రాష్ట్రప్రభుత్వం తీసుకురావడం జరుగుతోంది.

గౌరవ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీశివకుమారి గారు మాట్లాడుతూ, కరెంటు గురించి అడిగారు. 50 యూనిట్ల కంటే లోపు విద్యుత్‌ను వాడే సుమారు 5 లక్షల మందికి ఉచిత కరెంటును ఇవ్వడం జరుగుతుంది. సభ్యురాలు చెప్పినటువంటి సూచనలను తీసుకుని ఈ పథకాన్ని మరింత విస్తృతపరిచే విధంగా తగిన చర్యలు తీసుకుంటాము. మా ప్రభుత్వం దళిత, గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉంది, చిత్తశుద్ధితో పనిచేస్తాము. గౌరవసభ్యులు శ్రీ చంద్రమోహన్ రెడ్డిగారు చెప్పినట్లు నిధులు కూడా కొరత లేకుండా అత్యధిక నిధులను కేటాయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11-29 a.m.)

-------

AFTER TEA-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.17 PM

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

## 3. వాయిదా తీర్మానం :

MR. CHAIRMAN: The Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy and others to discuss about the irregularities committed by M/s. Agri Gold Limited and to help the victims by auctioning of their properties has been disallowed.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి(పట్టభద్రుల నియోజకవర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, అగ్రిగోల్డ్ అంశమనేది 30 లక్షల కుటుంబాలకు సంబంధించిన సమస్య. సుమారు.6400కోట్లకు చెందినది. ఈ సంస్థ ఆస్తులను స్వాధీన పరచుకొని, బహిరంగవేలం వేస్తామని ప్రభుత్వం ప్రకటనను ఇవ్వడం కూడా జరిగింది. అలాగే హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత ఇంతవరకూ ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోకపోవడమనేది చాలా దారుణమైన విషయం. దాదాపు కొన్ని కుటుంబాలు ఆత్మహత్య చేసుకున్నాయి. కొంతమంది అప్పులపాలయ్యి వీధులపాలయ్యారు విజయవాడలో ఈరోజు నోరు నోరు కొట్టుకుంటున్న సందర్భం ఇది. ఈ వాయిదా తీర్మానాన్ని అనుమతించాల్సిందిగా మేము కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్: ఈ వాయిదా తీర్మానాన్ని డిస్అలౌ చేశాను. రాజేంద్రప్రసాద్‌గారి పిటీషన్ ఉంది.

(అంతరాయం)

డా. ఎం. గేయానంద్: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం.

(అంతరాయం)

MR. CHAIRMAN: Geyanand garu, you can't take the House as you like. Your name is also not there. How can you rise?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: శ్రీనివాసులురెడ్డిగారూ, మీకు ఇంతకుముందే చెప్పాను. ఇది పాత సంఘటన. Matter is in the court. రూల్ నెం.311 కింద మీ అంశం ఒకటి ఉంది. అన్నింటికీ మనకు సమయం ఎక్కడ ఉంది. You should understand.

డా. ఎం.గేయానంద్: ఎంతమంది ప్రజలకు అగ్రిగోల్డ్ సంస్థవారు బకాయిలున్నారు. వాళ్ళ ఆస్తుల్ని ఎప్పుడు వేలం వేస్తారు. అదైనా చెప్పమనండి సార్.

(అంతరాయం)

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేయడంపై కేబినెట్‌లో మంచి నిర్ణయం తీసుకున్నారు. దానిగురించైనా కొంచెం చెప్పమనండి.

మ.12.20

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, అగ్రిగోల్డ్ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. మొన్న జరిగినటువంటి క్యాబినెట్ సమావేశంలో ఎక్కువ సమయం దీనిమీద చర్చించాము. ఈ విషయంలో మేము చాలా ప్రయత్నం చేస్తున్నాము. ప్రజలలో దీనిమీద ఒక చెడ్డపేరు ఉందని ముఖ్యమంత్రిగారు కూడా కొంత ఆవేదన వెలిబుచ్చారు. నేను ఈ విషయంలో ప్రధాన న్యాయమూర్తి గారికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. దీనిపై ప్రత్యేకంగా ఒక కోర్టు కూడా ఏర్పాటు చేయించి, ఏ ఒక్కరికి కూడా ఈ రాష్ట్రంలో నష్టం లేకుండా అన్ని విధాలా సహాయపడాలని ప్రభుత్వం చాలా చొరవతో ఉంది. ఇంకా కొద్ది రోజులలో దీనిమీద పాజిటివ్ రిజల్ట్స్ వస్తాయని సభ్యులకు, సభ్యుల ద్వారా రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం తరఫున తెలియజేస్తున్నాను.

డా. ఎం. గేయానంద్ : సార్, ప్రభుత్వం చెబుతున్న విషయాలు మేము నమ్మాలంటే, ఎంతమంది బకాయిదారులున్నారో ప్రకటించమనండి. ఇప్పటికి సంవత్సరం నుంచి ఈ మాటే చెబుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : వారు చెప్పారు కదా, you can't pester like this.

(అంతరాయం)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, రూ.20 వేల కోట్లు ఆస్తిపాస్తులున్నాయని సాక్షాత్తు మంత్రిగారే సమాధానం చెప్పారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ ఆస్తిపాస్తులను సి.ఐ.డి వాళ్లు అటాచ్ చేసి కోర్టు పరిధిలో పెట్టారు. అందుకే దీనికి సెపరేట్ కోర్టు ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆలోచనతో ఉంది. అయితే, ఎంతమంది బకాయిదార్లు దీనిలో ఉన్నారని సభ్యులు అడిగారు. నా దగ్గర ఇప్పటికిప్పుడు సమాచారం లేదు. తప్పనిసరిగా సభ్యులకు ఈ సమాచారం అందజేస్తాను.

MR. CHAIRMAN: Now, Special mentions.

## 4.ప్రత్యేక ప్రస్తావనలు :

శ్రీ సి.రామచంద్రయ్య ః సార్, తూర్పుగోదావరి జిల్లాలో ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు రెండు వర్క్స్ చేశారు. "Construction of banks and pitching and revetment for protecting slipped margin for Vasista Right Bank between 76.9 KMs and 90.2 KMs in Lower Section" ఇది నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లాలో ఉంది. మరొకటి "Protecting the eroded and slipped river margin by constructing the drawings and providing pitching and revetment in between 4

KMs to 6 KMs" గౌతమి రైట్ బ్యాంక్. ఇవి ఎంత ఘోరంగా జరిగాయంటే, work substandard work. దీనిని రెప్యూటెడ్ జర్నలిస్టు ఇన్వెస్టిగేట్ చేశారు. ప్రస్తుతం వారు రిటైర్ అయ్యి ఆర్.టి.ఐ. యాక్టివిస్ట్‌గా ఉన్నారు. Impeccable character ఉండే వ్యక్తి. మొదట అసలు ఈ కంపెనీ వర్కులు ఇవ్వడానికి దీనికి క్వాలిఫికేషన్ లేదు. అయినా కూడా వర్కులు ఇచ్చారు.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : ఎప్పుడండి అది జరిగింది.

శ్రీ సి. రామచంద్రయ్య : అది నవంబరు, 2014 వ సంవత్సరం.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్య : ఏ ప్రభుత్వమైనా కానీ, మాకు, మీకు కూడా వారసత్వంగా ఉండేది ఒకటే మెషినరీ.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : నేను కేవలం ఇన్ఫర్మేషన్ కోసం అడిగాను.

SRI C. RAMACHANDRAIAH : On the complaint of Mr. Ranganath, Journalist, it was enquired by Vigilance Commission. విజిలెన్స్ కమీషన్ ప్రూవ్ చేసింది. ఆ కమీషన్ ప్రూవ్ చేసినప్పటికీ కూడా కాంట్రాక్టర్‌కి అమౌంట్ పే చేశారు. You see the audacity of these people. వీళ్లకు ఎంత ధైర్యం? విజిలెన్స్ ఎంక్వైరీ చేసి, ప్రూవ్‌చేస్తే, వాళ్ల మీద యాక్షన్ తీసుకోకుండా, పేమెంట్స్ చేశారు. ఈ విషయాన్ని నేను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ. కాబట్టి, వీరిపైన యాక్షన్ ఇనీషియేట్ చేయమని కోరుతూ నేను ఇది మీకు పంపిస్తున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

డా.ఎం.గేయానంద్ : అధ్యక్షా, మన రాష్ట్రంలో వి.ఆర్.ఏలు (విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్స్) దాదాపు 27 వేల మంది ఉన్నారు. అనేక సమస్యలతో వారు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. నిజానికి ఈ రోజు గ్రామస్థాయిలో రెవెన్యూ రిసోర్స్‌కి ప్రభుత్వానికి సంబంధించిన అనేక కార్యకలాపాల నిర్వహణలో ఈ వి.ఆర్.ఏలు చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారు. వాళ్లకు సుమారు రూ.6,000ల వరకు జీతం వస్తుంది. వాళ్లు కనీస వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. పి.ఆర్.సి ప్రకారం వాళ్లకు రూ.13 వేలు జీతం ఇవ్వాలి. ముందు 010 ద్వారా వేతనాలు ఇచ్చేవారు. దానిని నిలిపివేశారు. మళ్లీ 010 ద్వారానే ఇవ్వాలనేది నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే కంపాషనేట్ అపాయింట్‌మెంట్, వి.ఆర్.ఏ చనిపోయిన తరువాత కొంచెం సడలింపుల ద్వారా ఇచ్చేవారు. ఇప్పుడు అది ఇవ్వడం లేదు. అది కూడా ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే మొన్న 2,500 మంది మహిళలను వి.ఆర్.ఏలుగా తీసుకున్నారు. వాళ్లకు ప్రసూతి సెలవు అనేది లేదు. వాళ్లకు 60 రోజుల పాటు ప్రసూతి సెలవు ఇవ్వాలని, నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే, వాళ్ల క్వాలిఫికేషన్ విషయంలో ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా ఉంది. ఒక ప్రాంతంలో 7 వ తరగతి అయితే, మరో ప్రాంతంలో 10 వ తరగతి అని ఇలా రకరకాలుగా ఉన్నాయి. వాళ్లకు 7వ తరగతి క్వాలిఫికేషన్‌నే ఫిక్స్ చేసి వారిని ఉద్యోగంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, విశాఖపట్నం జిల్లా, పెదబోయిన మండలం, కుజబండ నుంచి రూడకోట గ్రామానికి రోడ్ కనెక్టివిటీ లేదు. అక్కడ రోడ్డు పాడైపోయి కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి రిపేర్లు చేయక రోడ్డు పూర్తిగా తెగిపోయి గిరిజనులు, విద్యార్థులు చదువుకోవడానికి లేదా హాస్పిటల్‌కి వెళ్లే కార్యక్రమంలో చాలా ఇబ్బంది పడుతూ, అనాగరికంగా మోసుకుని వెళుతున్నారు. దీనిని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

రెండవది. అక్కడ త్రాగునీటి వసతి లేదు. ఆ గ్రామ ప్రజలు చెరువులలో నీరు త్రాగడం వల్ల, గడ్డిలో నీరు త్రాగడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి అక్కడ త్రాగు నీటి వసతిని కల్పించాలి. అలాగే ఆ గ్రామంలో కరెంటు ఉంది కానీ, లో ఓల్టేజ్ సమస్య వలన ట్రాన్స్‌ఫార్మర్ సిస్టమ్ ఏర్పాటు చేయక, సాయంత్రం అయ్యేవరకు ప్రజలు చీకటిలో మగ్గిపోతున్నారు. ఈ సమస్యలన్నీ తీరిస్తే, బస్సులు, అంబులెన్స్‌లు ఆగ్రామానికి వెళ్లడానికి అవకాశం ఉంటుందని, అదేవిధంగా ఇలాంటి గిరిజన గ్రామాలు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా గుర్తించి అన్ని గ్రామాలలో ఇదే విధంగా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, కడప జిల్లాలో సిద్ధపట్నం అని మండల హెడ్‌క్వార్టర్స్ ఉంది. It was earlier District Headquarters and subsequently it became Taluq Headquarters అక్కడ పెన్నానది ఒడ్డున నవాబు గారు కట్టిన చాలా పెద్ద కోట ఉంది. శ్రీ కృష్ణదేవరాయల కాలంలో అవతలి వైపు గ్రామాలను river erode చేస్తుందని బండ్ ఫార్మ్ చేశారు. దాదాపు 250-300 మీటర్ల నుండి 500 మీటర్ల వరకు బండ్ వెడల్పు ఉంటుంది. కానీ ఈ మధ్య ఈ బండ్ మొత్తం టోటల్‌గా కొట్టేసి, అది పొలం భూమిగా కొంతమంది ఆక్రమించుకున్నారు. చాలా ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, స్థానిక రెవెన్యూ ఆఫీసర్లను మేనేజ్ చేసుకోవడంతో రిపోర్టులు భిన్నంగా వస్తున్నాయి. దీనికి స్థానికంగా ఉండే ప్రజలు కోర్టుకు వెళ్లారు. కోర్టు నుంచి కూడా డైరెక్షన్స్ వచ్చాయి. కలెక్టర్ ఎంఆర్వోకి రాస్తాడు. MRO is under the management of culprit. SI is under the control of culprit. రిపోర్టులు ప్రజలకు అనుకూలంగా వచ్చినప్పటికీ, యాక్షన్ తీసుకోవడం లేదు. సంబంధింత సీడీలు, డాక్యుమెంట్లు దీనిలోఎంక్లోజ్ చేశాము. దీనిమీద ఎంక్వైరి చేసి యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

MR. CHAIRMAN: Now, Presentation of petitions.

## 5.అర్జీ సమర్పణ :

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్(స్థానిక సంస్థలు - కృష్ణా): అధ్యక్షా, విశాఖపట్నానికి సంబంధించి సిటీ భవన్ నిర్మాణ కార్మికులు చాలా సంవత్సరాల క్రితమే ఇళ్ల స్థలాలు కావాలని ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేశారు. కొంత భూమిని కూడా మధ్యలో కేటాయించామన్నారు. తరువాత వాళ్లకి అవి అలొకేట్ చేయలేదు. చాలా మంది బడుగు, బలహీన వర్గాలకు, పేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు. వారికి వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించవలసినదిగా రిప్రజెంట్ చేయడం జరిగింది. దానిని ఆ సంఘ అధ్యక్షులు శ్రీ

కొర్నియేల్ గారు, సెక్రటరీ శ్రీ అప్పలరాజు గారు దయచేసి ఈ కమిటీ ఈ పిటీషన్‌కు సంబంధించి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నారు.

(పిటీషన్‌ను గౌరవ ఛైర్మన్‌కు అందజేశారు)

MR. CHAIRMAN: Now, Matter under rule 311.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, రూల్.311 క్రింద నిరుద్యోగ సమస్యని తీసుకువచ్చి, ప్రస్తావించడానికి అవకాశం కల్పించిన మీకు నా హృదయపూర్వక నమస్కారములు తెలియజేస్తున్నాను. అలాగే ట్రెజరీ బెంచ్ నుంచి కార్మికశాఖా మంత్రి శ్రీ కె. అచ్చన్నాయుడు గారు కూడా ఇక్కడ ఉండడం చాలా సంతోషం. వారికి కూడా నా నమస్కృతులు తెలుపుతున్నాను.

సార్, వాస్తవంగా ఇది బర్నింగ్ ఇష్యూ, యూనివర్సల్ ఇష్యూ, నేషనల్ ఇష్యూ, కంట్రీ ఇష్యూ. ఈ అంశం క్రిందటి సారి సభలో షార్ట్ డిస్కషన్‌లో చర్చకు వచ్చింది కానీ, చర్చ జరగలేదు. ఈ రూలు.311 క్రింద నిరుద్యోగ సమస్యని తీసుకువచ్చి, మాట్లాడడానికి అవకాశం కల్పించి కొంత సానుకూలమైన వాతావరణంతో అందరూ కూడా చర్చించవలసిన అంశం ఇది. ఈరోజు ఈ సమకాలీన ప్రపంచంలో నిరుద్యోగం నిరంతరం కొనసాగుతున్న సమస్య. మరి ఈ సమస్యకు అంతం ఉండదు. కాకపోతే దీనిని తగ్గించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది ప్రభుత్వంలో తగ్గినట్లు అనిపిస్తుంది. మన అఖిల భారత కార్మిక సంక్షేమ శాఖ సర్వేలో ఈ మధ్య కాలంలో మన కేంద్ర కార్మిక శాఖా మంత్రిగారు శ్రీ బండారు దత్తాత్రేయ గారు, యావత్ భారతదేశంలో ఈ నిరుద్యోగ శాతం 12 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 18 శాతం, తెలంగాణాలో 16 శాతం ఉందని చెప్పారు. నేను మా జిల్లాలో గత సంవత్సరం నిరుద్యోగ పోరుబాట యాత్ర పేరుతో చిత్తూరు జిల్లా అంతా 8 రోజులు పర్యటించినప్పుడు ఈ నిరుద్యోగుల బాధలు, వెతలు కళ్లకు కట్టినట్లు చూసినవానిగా నేను ఉన్నాను. 66 మండలాలలో ఎక్కడకు వెళ్లినా వేలాది మంది నిరుద్యోగులు తమ గోడును వినిపించుకోవడం జరిగింది. ఒక సందర్భంలో ఒకరు నాకు ఒక సంవత్సరం లోపు ఉద్యోగం రాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని చెప్పారు. కొంతమంది రక్తము అమ్ముకుని జీవనాన్ని గడుపుకుంటున్నారు. ఇంకొంతమంది కిడ్నీనైనా నేను దానం చేస్తాను కానీ, ఇంటికి వెళ్లి డబ్బులు అడగలేనని అంటున్నారు. నన్ను చదివించి నా ద్వారా అప్పులు పాలైన నా కుటుంబాన్ని నేను ఏం ఆదుకుంటానన్న సందర్భాలు కూడా ఉన్నాయి. అధ్యక్షా, అక్కడ నేను ఇవన్నీ ప్రత్యక్షంగా చూడడం వినడం జరిగింది.

మ.12.30,12.40

ఆ సందర్భంగా తెలిసిన విషయాల ప్రకారం, మనకున్న అవకాశాలేమిటి? నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఎంతమేరకు ఉంది? ఏవిధంగా దాన్ని డౌన్‌సైజ్ చేయాలనే దిశగా ప్రయత్నాలు మాత్రం ఇక్కడ జరగడం లేదు.

ప్రధానంగా చర్చిస్తున్న నిరుద్యోగ సమస్యకు సంబంధించి ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజుల్లో నమోదైన వారి వివరాలను మంత్రిగారు ఇచ్చారు. బోసిపోయిన ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లు అని కూడా పత్రికలు అప్పుడప్పుడు వ్రాస్తుంటాయి. 2015, మార్చి ఆఖరి నాటికి వివిధ జిల్లాల్లో ఉండే ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లకు వెళ్లి వివరాలను నమోదు చేసుకునే విషయాన్ని నిరుద్యోగులు వదిలేశారు. ఎందుకంటే, మేం చదువుకునే రోజుల్లో ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లకు పోయి వివరాలను నమోదు చేసుకుంటే సీనియారిటీ

ప్రకారం ఉద్యోగాలు వచ్చేవి. కానీ, ఇప్పుడు ఆ విధంగా వచ్చే అవకాశం లేదు. ఆ రకంగా 2015, మార్చి నాటికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లలో వివరాలను నమోదు చేసుకున్న వారి సంఖ్య 8,83,668గా ఉంది. అదేవిధంగా మంత్రిగారిచ్చిన ఈ రిపోర్టులో కూడా 8,66,983 ఉంది. ఈ సంఖ్య ఎట్లా అన్నా ఉండనివ్వండి. ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌ల ద్వారా 22,510 మందిని ఇంటర్వ్యూలకు పంపిస్తే, ఎంపిక చేయబడ్డ అభ్యర్థుల సంఖ్య కేవలం 289గా ఉంది. 524 ఉద్యోగ మేళాలు నిర్వహించినట్లు మీరిచ్చిన సమాచారంలో చూపించారు. ఆ ఉద్యోగ మేళాలకు హాజరైన అభ్యర్థులు 47,543 మందిగా ఉన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులు 18096 ఉంటే, 3043 మంది మాత్రమే ఉద్యోగాలు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. మొత్తం మీద వీటన్నింటినీ చూస్తే, కొన్ని కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరముందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజీలు మాత్రమే కాకుండా, యూనివర్సిటీల్లో ఉండే ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లు, ప్రొఫెషనల్, ఎగ్జిక్యూటివ్ ఎక్చేంజీల్లోనూ నమోదైన వారి సంఖ్య 48,577గా ఉన్నాయి. గత దశాబ్దకాలంలో అంటే 10 సంవత్సరాలుగా మన ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ నియామకాలు జరిపిన ప్రయత్నాన్ని కూడా ఒకసారి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 2012లో ఒక డీఎస్సీ జరిపారు. పంచాయతీ సెక్రటరీ పోస్టులకు 2012లో రిక్రూట్‌మెంట్ జరిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2014లో కేవలం ఉపాధ్యాయ నియామకపు పోస్టులు 10,313 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం, టెస్ట్ నిర్వహించడం, రిజల్ట్ రావడం, క్యాబినెట్లో ఒక నిర్ణయం తీసుకుని వాళ్లకు త్వరలో ఉద్యోగ నియామకాలకు అవకాశం కల్పిస్తామని నిర్ణయం కూడా తీసుకున్నారు. అయితే, ఇది సరిపడినంత ఫిగర్ కాదు. 2011లో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు జరిగాయి. అయితే, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సెపరేట్‌గా మెయిన్స్ జరుపుకోవాలని వాటిని వాయిదా వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో లెక్చరర్ల నియామకానికి సంబంధించి దేశవ్యాప్తంగా నెట్ పరీక్ష, రాష్ట్రంలో స్లెట్ పరీక్ష జరుగుతుంది. మూడుసార్లు ఈ పరీక్షలు జరిగాయి. కానీ, ఎలాంటి ప్రయోజనం కనిపించడం లేదు.

ఇదే సందర్భంలో కమల్‌నాథన్ కమిటీ రిపోర్టుల్లో అది తేల్చి చెప్పింది. 10 సంవత్సరాల క్రితం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కావొచ్చు, రకరకాల రంగాల్లో కావొచ్చు, 1,42,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణా ప్రభుత్వంలో కూడా 1,00,000 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పింది. అదేవిధంగా, 10 వ పిఆర్‌సి నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో కూడా 7.21 లక్షల వేకెన్సీలు ఉన్నట్లు అక్కడ కూడా మనకు తెలుస్తోంది. కానీ, ఇంతపెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా ఆంధ్రప్రదేశ్ కంటే రెవిన్యూ లోటు ఉంది. తితిదే పరిస్థితి చూస్తే, పదేళ్ల క్రితం రోజుకు 30 వేల మంది భక్తులు వస్తుంటే, ఈరోజు లక్ష నుండి డెబ్బై వేల మంది భక్తులు వస్తున్నారు. 16000 ఉద్యోగాలుంటే అది ఒక ఎయిడెడ్ సంస్థ అని, అక్కడి ఉద్యోగులు రిటైరైపోతే అక్కడ మళ్లా రిక్రూట్‌మెంట్ ఉండదు. 16000 ఉద్యోగులు పనిచేయాల్సి ఉంటే, ఈ రోజున అక్కడ పనిచేస్తున్నది 8750 మంది మాత్రమే ఉన్నారు. కానీ, వాస్తవానికి ఆ టిటిడిలో ఉన్న వివిధ విభాగాలైన విద్య, వైద్యం, భక్తి చానెల్, రకరకాల ఛానెళ్లు కలుపుకుని ఒక చిన్న రాష్ట్రం కంటే అత్యధికమైన స్వయంప్రతిపత్తి కలిగిన బడ్జెట్‌తో అది నడుస్తోంది. 6700 నికరమైన ఖాళీ పోస్టులు అక్కడ ఉన్నాయని తేల్చారు. అనేక సందర్భాల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుంది, మేము రిక్రూట్‌మెంట్ జరుపుతామని అంటారు. కేవలం ఐ.వై.ఆర్.కృష్ణారావు గారు టిటిడి ఇ.ఓ.గా ఉన్నప్పుడు మాత్రం 380 పోస్టులు రిక్రూట్‌మెంట్ నిర్వహించి, వాటిని వదిలేశారు. అక్కడ ఒక ధర్నాకు పిలుపునిస్తే యధేచ్చగా 4000 మంది హాజరయ్యారు. బోర్డు ఛైర్మన్ తీర్మానం ప్రకారం

నియామకాలు జరగలేదని నిండు వర్షంలో మూడు రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షకు నేను కూర్చుంటే కూడా అతీగతీ లేని పరిస్థితి ఉండింది.

అధ్యక్షా, దయచేసి నాకు కొంచెం సమయమివ్వాల్సిందిగా రిక్వెస్టు చేస్తున్నాను. అదేవిధంగా, మనం ఈ సంవత్సరం ఎన్ని ఉద్యోగాలు కల్పించామనేది చూసుకుంటే.. బాబు వస్తే జాబు వస్తుందనే ఆశ అందరిలోనూ మీరు నింపడం జరిగింది. అయితే, ఈ రోజు ప్రైవేటుపరంగా, ప్రభుత్వ పరంగా మీరు ఎన్ని ఉద్యోగాలు కల్పించారు అన్నది చూస్తే, ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లు బయటకు వస్తున్నారు. ఈ వివరాలు కూడా సభ దృష్టికి తీసుకురావాలి. ఇంజనీరింగ్‌లో సంవత్సరానికి 1,29,000 మంది బయటకు వస్తున్నారు. 18 శాతం మాత్రమే రిక్రూట్‌మెంట్‌కు నోచుకుంటున్నారు. అదేవిధంగా సాధారణ డిగ్రీ కోర్సులు చదివినవారు 1,20,000 మంది బయటకు వస్తున్నారు. పాలిటెక్నిక్, ఐఐటి, ప్యారామెడికల్ కోర్సులు చదివిన వారు లక్ష మంది వరకు బయటకు వస్తున్నారు. ఇంటర్ క్వాలిఫికేషన్ కలిగిన వాళ్లు మరో లక్ష మంది ఉంటున్నారు. కానీ, వివిధ సందర్భాల్లో మంత్రులుగా మీరు ప్రకటించిన రిక్రూట్‌మెంట్లు ఎలా ఉంటాయని చెప్పి చూస్తే, పంచాయతీ కార్యదర్శి పోస్టులు 2600కి నోటిఫికేషన్ ఇస్తామన్నారు. డిఎస్సీ జరుపుతామన్నారు. మొన్నేదో జరిపారు. 12000 కానిస్టేబుల్ పోస్టులకు రిక్రూట్‌మెంట్ జరుపుతామన్నారు. యూనివర్సిటీల్లో 1750 పోస్టులకు ఖాళీలుంటే, ఎట్లాగైతే స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్లో రేషనలైజేషన్ చేశారో, ఆ విధంగా రేషనలైజేషన్ చేసి 1100 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు నింపుతామన్నారు. అవి నింపినా సంతోషమే. అదేవిధంగా 1350 ప్యారామెడికల్ పోస్టులు ఫిలప్ చేస్తామన్నారు. వ్యవసాయాధికారుల పోస్టులు 8000 ఫిలప్ చేస్తామన్నారు. వీటిల్లో 8000 పోస్టులు రెగ్యులర్ విధానంలో ఫిలప్ చేయడానికి బదులుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఫిలప్ చేస్తున్నారు.

నిన్న ఆర్థిక శాఖామంత్రి గారు బడ్జెట్‌లో వారి ప్రతిస్పందనగా సమాధానమిచ్చే సందర్భంలో మేం డీఎస్సీ 10,000 పోస్టులిచ్చాము, 12,500 పోస్టులు ఈ సంవత్సరం భర్తీ చేస్తామని వ్రాతపూర్వకంగా బడ్జెట్‌లో తెలిపారు. మరో 20,000 పోస్టులు కూడా భర్తీ చేస్తామని తెలిపారు. కానీ, నేను అడుగుతున్నాను. ఒక ఉద్యోగం వల్ల ఆర్థిక లోటు, ఆర్థికంగా పెనుభారం అనుకోవడం చాలా పొరపాటు. ఉద్యోగకల్పన వల్ల ఆర్థికవ్యవస్థ దీర్ఘకాలంలో అంటే ఒకట్రెండు సంవత్సరాల వ్యవధిలో వృద్ధి కనిపించకపోవచ్చునేమో గానీ, భవిష్యత్తులో అభివృద్ధికి అనేకమైన మూలాలు ఉంటాయి. ఈరోజున మనం చూస్తే, ఒకప్రక్కన ఉద్యోగాలు ఇట్లా వస్తుంటే, మరోపక్క తొలగింపబడ్డ ఉద్యోగాల వివరాలు కూడా ఉన్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు 8000 మందిని తొలగించారు. హౌసింగ్‌లో పనిచేస్తున్న 4000 మందిని తొలగించారు. మెడికల్ డిపార్టుమెంట్లో 4500 మందిని తొలగించారు. ఆదర్శ రైతులను 15000 మందిని తొలగించారు. 2014-2015లో 9 జూట్ పరిశ్రమలు మూతపడ్డాయి. అదేవిధంగా 9 ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు, 1 అల్యూమినియం, 1 ఫార్మా, ఇంకా కొన్ని చిన్నాచితకా ఫ్యాక్టరీలు మూతపడి వేలాది మంది వీధుల్లో పడ్డారు.

ఒక్క విశాఖపట్నంలోనే చూసుకుంటే అక్కడ టెక్ మహీంద్రా, విప్రో కంపెనీకి మంచి ల్యాండు ఇచ్చాము, వాళ్లు మంచి భవనాలు కట్టుకున్నారు. ఎంఓయూ ప్రకారం ప్రతి కంపెనీ 3500 మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఇంతవరకు ఆ రకంగా ఉద్యోగాలు కల్పించలేదు. ఇదే పరిస్థితుల్లో మేం కొంత కేస్ స్టడీగా చూస్తే.. కృష్ణపట్నం పోర్టులో స్థానికులకే ఉద్యోగాలివ్వాలని పెద్ద ఉద్యమం నడిచింది. స్థానికులకు ఉద్యోగాలిచ్చే విషయాన్ని గాలికొదిలేశారు.

మిస్టర్ ఛైర్మన్: రైట్ సార్..

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి: ఒక్క 5 నిమిషాలు సార్. నేను పూర్తి చేస్తాను. అదేవిధంగా కృష్ణపట్నం పోర్టులో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేటప్పుడు అర్హతలను బట్టి తీసుకున్నారు. అలా తీసుకుని ఒక్క సంవత్సరంలో ఉద్యోగాల నుండి తొలగించారు. అలా తొలగించబడ్డ ఉద్యోగులు దొంగలుగా మారారు. కర్నూలు జిల్లాలో ఒక సిమెంటు ఫ్యాక్టరీలో 3500 మంది పనిచేస్తుంటే, ఒరిస్సా, రకరకాల రాష్ట్రాల నుండి వచ్చారు గానీ, కేవలం 100 మంది స్థానికులకు కూడా అవకాశమివ్వలేని పరిస్థితి ఉంది.

అదేవిధంగా శ్రీసిటి. నెల్లూరు, చిత్తూరు జిల్లా వరదాయపాలెం మండలాల్లో అత్యధిక విలువైన భూములవి. పంట తోటలతో, బోర్లు, మిషన్లతో స్వాధీనం చేసిన భూములవి. ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్నారు. తిరుపతిలో కోచ్ ఫ్యాక్టరీకి శెట్టిపల్లి దగ్గర భూములు తీసుకున్నప్పుడు రేటు కట్టిచ్చారు, ఇంటికొక ఉద్యోగం ఇచ్చారు. ఆ ఆశతో శ్రీసిటీకి భూములు అప్పగించారు. లాస్ట్ టైం నేను, విటపు బాలసుబ్రహ్మణ్యం గారు, మేమంతా వెళ్లి గమనిస్తే శ్రీసిటీ ఉద్యోగుల్లో తమిళనాడు వాళ్లు, ఇతర రాష్ట్రాల ఉద్యోగులు ఉన్నారు. ఏమిటని అడిగితే స్కిల్ కోర్సులు, స్కిల్స్ ఆంధ్రావాళ్ల దగ్గర లేవంటున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ మనం నిర్వర్తిస్తున్నాము. మరి వాటి ద్వారా ఎంతమందికి స్కిల్స్ నేర్పించాము? ఎంతమందికి ఉపాధి కల్పన చేశాము? అక్కడికి పోతే భూములిచ్చిన వాళ్లు బంట్రోతులుగా పనిచేస్తున్నారు. ఆ బంట్రోతు ఉద్యోగాల్లో కూడా వేలాదిమందిలో వందల మందే మిగిలారు గానీ, స్కిల్డ్ పోస్టులు మన వాళ్లకి ఇవ్వలేని పరిస్థితి గోచరిస్తోంది.

అదేవిధంగా ఉత్తరాంధ్రలో విశాఖపట్నం స్టీల్ పరిశ్రమ ఉంది. దానికి అనుబంధ పరిశ్రమలు పెట్టుకుంటే 50000 ఉద్యోగాలు ఇవ్వవచ్చునని ఎం.డీ.గారు చెప్పారు. కానీ, ఇంతవరకు ఆ ప్రయత్నం చేయలేదు. విశాఖ ఉక్కు తరువాత, చిత్తూరు జిల్లాలో మన్నవరం ప్రాజెక్టు బహుళార్థసాధక పవర్ ప్రాజెక్టు. ఎన్‌టిపిసి, బిహెచ్‌ఇఎల్ రెండూ సంయుక్తంగా అనుబంధంగా ఎన్‌బిపిపిఇఎల్ ఏర్పాటు చేసి, 750 ఎకరాలు దానికి కేటాయించి 6,500 కోట్ల బడ్జెట్‌తో సెంట్రల్ గవర్నమెంట్ ఒక పెద్ద పబ్లిక్ సెక్టార్ ఇన్‌స్టిట్యూషన్‌ని అక్కడ 2007లో తీసుకువస్తే, అక్కడ ప్రారంభానికి అది నోచుకోకపోతే రూ.50 కోట్ల పెట్టుబడితో దాన్ని ప్రారంభించారు. దాని ద్వారా 15,000 మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు, 30,000 మందికి అనుబంధ పరిశ్రమల్లో ఉద్యోగాలు వస్తాయన్నారు. దాని ఉత్పత్తి లక్ష్యాలు టర్బైన్స్, బాయిలర్స్, జనరేటర్స్. వాటికి బదులుగా బూడిద ఎత్తే యంత్రాలపేరుతో ఒక చిన్న పరిశ్రమ ఏర్పరిచి 50 మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించారు. రూ.10 కోట్లతో పెద్ద భవనం కట్టారు. కానీ, దానిని నిర్వహించే ఐఏఎస్ అధికారి మాత్రం ఢిల్లీలో కార్యాలయంలో ఉంటూ అప్పుడప్పుడూ వస్తూ ఉంటారు. ఇప్పుడు 'మన్నవరం మన హక్కు.' అనే ఉద్యమం రానుంది. మన్నవరం ఎక్కడుందంటే నెల్లూరు జిల్లా, వెంకటగిరికి పది కిలోమీటర్ల దగ్గరలో ఉంది. అది మద్రాసు ఎయిర్‌పోర్టుకు దగ్గరగా, రేణిగుంట ఎయిర్‌పోర్టుకు దగ్గరగా, దుగరాజపట్నం పోర్టుకు దగ్గరగా ఉన్న ఆ మన్నవరం బహుళార్థసాధక పవర్ ప్రాజెక్టును మీరు ఎందుకు ముందుకు తీసుకురాలేకపోతున్నారు? విశాఖ స్టీల్, కడప స్టీల్ ప్లాంట్‌ని ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా ఉపాధి కల్పించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ చేసి వారికి ఉద్యోగాల కల్పన చేయలేకపోతున్నారు.

యూనివర్సిటీల్లోనూ పిహెచ్‌డీలు ఇర్రెలవెంట్‌గా మారి వారు కూడా నిరుద్యోగులుగా మారుతున్న సందర్భాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంటోంది. రెండేళ్లయ్యింది. మనమిచ్చిన ఉద్యోగాల కంటే కూడా రెట్టింపు ఉద్యోగాలు ఊడిపోతున్న ఈ

సందర్భంలో నిరుద్యోగులను ఆదుకునే పరిస్థితి ఎక్కడ ఉంది? పూర్తిగా వెనుకబడిన ప్రాంతంలో అటు వ్యవసాయం లేక, ఇటు వ్యాపారం లేక, చేసుకోవడానికి ఏ ఒక్క పని లేని పరిస్థితుల్లో ఆ నిరుద్యోగ యువత ప్రక్కదారి పడుతున్న వాళ్లు కొంతమందైతే, ఆత్మహత్యలు చేసుకుంటున్న వాళ్లు కొంతమందైతే, ఇప్పటికీ ఉపాధి లేదనే పేరుతో మనం ఫారినర్స్‌ని తెచ్చుకుంటున్నాము, ఇతర రాష్ట్రాల వారిని తెచ్చుకుంటున్నాము. స్కిల్స్ ఎక్కడ నుండి వస్తాయి? నేర్పిస్తే వస్తాయి. స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌గా వాటిని చేసి, కోట్లాది రూపాయలను మనం ఖర్చుపెడుతున్నాము. కోట్లాది రూపాయలను మనం ఖర్చుపెడుతున్నాము. మన దేశంలో, ప్రత్యేకంగా మన రాష్ట్రంలో ఉంటున్న నిరుద్యోగ యువతకు ఎట్లాంటి అవకాశాలను కల్పిస్తారు? అవకాశాలు ఉన్నప్పటికీ కూడా కాలయాపన చేస్తూ, వారిని రోజురోజుకీ నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. కొంతమంది అంకుల్ నేను రాత్రి నిద్రపోయేటప్పుడు అన్నం తినలేక నా ఫ్రెండ్ జేబులో డబ్బులు తీసుకున్నాను అన్నవాళ్లు కొందరైతే, రోజులో ఒక్క పూటే 11.30కి అన్నంతిని రాత్రిపూట నీళ్లుత్రాగి పడుకుంటున్నాను అని చెబుతున్న సందర్భముంది. నిరుద్యోగ భృతి ప్రకటించి ఇవ్వడం లేదు.

ఈ నిరుద్యోగ సమస్య అనేది చాలా జటిలమైనది. దేశంలో కూడా 10 కోట్ల మంది నిరుద్యోగులు ఉండొచ్చు. కానీ, మన రాష్ట్రంలో అవకాశాలున్న నేపథ్యంలో, ప్రైవేటు ఫ్యాక్టరీలకు భూములిస్తున్నారు. ఆవిధంగా భూములిస్తున్న సందర్భంలో స్థానికులకు కేవలం పదుల్లో కూడా వాళ్లు ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి, ఇచ్చినా కూడా తీసేస్తున్న పరిస్థితి ఉంది. ఏ కార్యాలయానికి పోయినా ఖాళీలే. ఇంకా నాలుగున్నర లక్షల ఉద్యోగాలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరాలున్నాయి. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వక, ప్రైవేటు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించక ఈ నిరుద్యోగ యువత ఏ దారినపోతుందో కాస్త ఆలోచన చేయాలని, ఈ సబ్జెక్టు మీద ఇతరులకు కూడా మాట్లాడటానికి అవకాశమివ్వాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతూ, మానవతా ధృక్పథంతో ఈ విషయంపై తప్పకుండా ఆలోచన చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీ ఒక్క పేరే పిలిచాను. మీరిచ్చిందే లాంగ్ స్పీచ్. అది గాకుండా ఇతరులను కూడా మాట్లాడించండని నాకు మీరు డైరెక్షన్ ఇస్తారు. You are giving direction to me. You are a senior member. సబ్జెక్టు మీద ఏమన్నా క్లారిఫికేషన్ కావాలంటే మంత్రి గారిస్తారు.

శ్రీ కె. అచ్చెన్నాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి గారు నిరుద్యోగ సమస్య మీద 311వ నియమం క్రింద 322 నోటీస్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిరుద్యోగ సమస్యని ఏ రకంగా పరిష్కరిస్తుంది, ఏ రకంగా పరిష్కరింబోతోందన్న వివరాలన్నీ కూడా రిప్లైలో ఇచ్చాము. ఈ రోజు దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ప్రధానమైన సమస్య నిరుద్యోగ సమస్య. గతంకంటే నిరుద్యోగులు బాగా పెరిగారు. అందులోనూ మన రాష్ట్రంలో ప్రతి ఏటా నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. దీనికి కారణమేమంటే – మనం రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు గానీ, పాలిటెక్నిక్, ఐటిఐలు విపరీతంగా ఏర్పాటు చేయడం ఒకటైతే, ప్రభుత్వమే ఫీజు రీఇంబర్స్‌మెంటులు ఇవ్వడం వల్ల ప్రతి ఒక్కరూ కూడా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి చాలా మంది బయటకు వస్తున్న సంగతి మనకందరికీ తెలుసు. ఇదేదో ప్రభుత్వం అన్నీ చేస్తుంది, నిరుద్యోగ సమస్య తొలగిస్తుందని ఎక్కడా చెప్పడానికి లేదు. అయితే, ఈ సమస్యని పరిష్కరించడానికైతే చిత్తశుద్ధితో మనం ప్రయత్నాలన్నీ చేస్తున్నాము.

ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా 13 జిల్లాల్లో 14 డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులున్నాయి. దాని క్రింద సబ్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులున్నాయి, యూనివర్సిటీల్లో కూడా ఎంప్లాయ్‌మెంట్

ఆఫీసులున్నాయి. సుమారుగా 9 లక్షల పైచిలుకు అభ్యర్థులు ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉన్నారు. ఈ రోజున ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి నిరుద్యోగ యువత ఎవ్వరూ కూడా వచ్చే పరిస్థితి లేదు. దానికి కారణమేమంటే – ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లన్నీ కూడా ఉత్సవ విగ్రహాల్లా తయారయ్యాయి. గతంతో పోల్చుకుంటే, ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గింది. రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎవ్వరూ ఉత్సాహం చూపడం లేదు. అందుకే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసులన్నీ ఉత్సవ విగ్రహాల్లా ఉన్నాయి కాబట్టి, వాటిని మళ్లీ మనం రివైవ్ చేసి నిరుద్యోగ యువతకి అవి ఉపయోగపడాలని, ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌ల ద్వారా కొంతవరకైనా ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌ల స్థానంలో కెరీర్ గైడెన్స్ సెంటర్లుగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం మార్పు చేసింది. కెరీర్ గైడెన్స్ సెంటర్లంటే ఇప్పుడే చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలంటే కేవలం ప్రభుత్వపరమైన ఉద్యోగాలు మాత్రమే కాదు, ప్రైవేటు పరమైన ఉద్యోగాలు కూడా కాదు. వారు స్వయం ఉపాధి మీద బ్రతికేలా మనం ఏదో ఒక ఉపాధి కల్పిస్తే, వారు జీవనం సాగించడానికి తద్వారా దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడడానికి అవకాశాలు ఉంటాయి.

ఈ రోజు మనం ఈ ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌లను ఎందుకు పెట్టామంటే – ప్రభుత్వపరంగా కాకుండా ప్రైవేటు పరంగా కూడా ఉద్యోగాలు కల్పించాలి. ఈ రోజున సభ్యులు చెప్పారు. ఎవరైనా ఒక పరిశ్రమని స్థాపిస్తే ఉద్యోగాలు లోకల్ వాళ్లకివ్వమంటే వీరిలో స్కిల్స్ లేవని చెప్పి, ఇతర రాష్ట్రాల వారికి, ఎక్కడో ఉన్నవాళ్లని తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. మనం స్థలమిస్తున్నాము, మనం నీళ్లిస్తున్నాము, మనం పర్మిషన్లన్నీ ఇస్తున్నాము గానీ, అక్కడ ఉద్యోగాలన్నీ కూడా బయట వాళ్లకి ఇస్తున్నారు కాబట్టి, దీనివల్ల చాలా నష్టం జరుగుతోందనే ఉద్దేశంతో ఈ రోజు ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజ్‌ల స్థానంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కెరీర్ గైడెన్స్ సెంటర్లని పెట్టి, జిల్లాలో ఎవరైనాసరే ప్రైవేటు పరిశ్రమ పెడితే ఆ పరిశ్రమకు కావాల్సిన ఉద్యోగాలు ఎన్ని ఉంటాయి, ఏ టైపు ఉద్యోగాలు కావాలి, ఏ టైపు స్కిల్స్ ఉన్న ఉద్యోగులు కావాలి అనేది మొదటే ఈ కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా వివరాలన్నీ తీసుకుని, ఆ తరహా స్కిల్స్ నిరుద్యోగుల్లో పెంపొందించే దానికి ఈరోజు మనం ఈ కార్యక్రమాలు చేస్తున్నాం.

మ.12.50

ఆ పరిశ్రమకు కావలసినటువంటి ఉద్యోగాలు ఎన్ని వుంటాయి, ఆ టైపు ఉద్యోగాలు కావాలి. ఆ టైపు స్కిల్ వున్న వ్యక్తులు కావాలనేది కెరీర్ గైడెన్స్ సెంటర్ ద్వారా వివరాలు అన్ని తీసుకొని, ఆ విధంగా మనం చేస్తున్నాం. ఇప్పుడే సభ్యులు చెప్పారు. శ్రీసిటి ఒక మంచి SEZ గా మన రాష్ట్రంలో పని చేస్తున్నది కానీ, దురదృష్టం ఏమిటంటే అక్కడ పని చేసే వాళ్లంతా కూడా రోజు చెన్నై నుండి వస్తున్నారు,అది వాస్తవం. ప్రభుత్వం గుర్తించింది, ముఖ్యమంత్రి గారు గుర్తించారు. స్థానికత వాళ్లకి మనం ఇవ్వాలంటే అక్కడ గృహాలు లేవు. మహిళలకు ఎక్కువగా ఉద్యోగాలు దొరకాలి. మహిళలు వుండాలంటే అక్కడ వుండటానికి గృహాలు లేనటువంటి పరిస్థితి అందుకే ముఖ్యమంత్రి గారు మొన్ననే ఒక మంచి నిర్ణయం తీసుకోని శ్రీ సిటి పరిధిలో ఒక పది, పదిహేను మందికి ఇళ్లు కట్టించి, అక్కడే మహిళలు వుండే విధంగా ఏర్పాటు చేసి శ్రీ సిటిలో ఉద్యోగాలు కల్పించే విధంగా ఆలోచిస్తున్నారు. ప్రభుత్వమే వాళ్లకు ఇళ్లు కట్టుకోవడానికి కూడా లోన్ ఇచ్చి గృహాలు కట్టి వారి ద్వారా ఉద్యోగాలు కల్పించి వారి యొక్క ఆలోచనలకి అనుగుణంగా ముందుకు వెళ్లాలని కూడా ఈ రోజు మనం ప్రయత్నం చేస్తున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారుగా 90 వేల మందికి ఈ రోజు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చాం. అయితే, ఏదో పేరుకి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టడం, ట్రైనింగ్ ఇచ్చామని పేరుకు చెప్పుకోవడం కాదు. ఈ రోజు నా ఆలోచన గాని, ముఖ్యమంత్రి గారి ఆలోచన గాని ఏమిటంటే – ఎవరైనా స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ అయితే

వారికి తప్పనిసరిగా ప్లేస్‌మెంట్ కూడా వుండాలని చెప్పి ఒక నిబంధన పెట్టుకొని ముందుకి వెళ్తున్నాం. ఈరోజు స్కిల్ డెవలప్‌మెంట్‌లో వారికి ట్రైనింగ్ ఇచ్చిన తరువాత వాళ్లకు ఎంప్లాయిమెంట్ ఇవ్వకపోతే మనం ముందుకి వెళ్లినట్లు కాదు, ఈ రోజు ఎక్కడైతే స్కిల్ డెవలప్‌మెంట్ పెడుతున్నామో, అక్కడే జాబ్ మేళాలు పెట్టి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాం. గత సంవత్సరం 90 వేల మందికి శిక్షణ ఇస్తే 20 వేల మందికి ప్లేస్‌మెంట్ దొరికింది. మిగిలిన వారికి కూడా ప్లేస్‌మెంట్ ఇవ్వడానికి జాబ్ మేళాలు కూడా పెడుతున్నాం. ఈ రోజు మనం విద్యను చూస్తున్నాం. ఇంజనీరింగ్ గాని, పాలిటెక్నిక్ గాని, ఐటిఐ గాని చదువుతున్నారు. కానీ, వారిలో స్కిల్స్ వుండటం లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడైతే ఇంజనీరింగ్ కాలేజ్‌లు వున్నాయో, ఆ కాలేజీల్లోనే వారికి ఇంజనీరింగ్‌తో పాటుగా స్కిల్ సెంటర్ కూడా పెట్టి వారి చదువు అయ్యేసరికి వారికి స్కిల్స్ కూడా అభివృద్ధి చేసినట్లయితే ఆ కాలేజీల్లో నిర్వహించే ఇంటర్వ్యూలలో కూడా వారు సెలెక్ట్ అయ్యి తద్వారా వారు ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల ఈ ప్రభుత్వం అటువంటి కార్యక్రమాలను చేపడుతున్నది. అదేవిధంగా ఒక కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా రూ. 4 వేల కోట్ల రూపాయలు ఈ రోజు సీమెన్స్ వారికి ఇచ్చి ఒక మంచి కార్యక్రమం తీసుకున్నాం 4 వేల కోట్లలలో 90 శాతం సీమెన్స్ వారే ఈ రోజు మనకి పెట్టుబడి పెడతారు, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం పెట్టాలి. డబ్బులన్నీ కూడా చెల్లించాం. రాష్ట్రంలో సుమారుగా 6 క్లస్టర్ల ద్వారా సుమారుగా 30 సెంటర్ల ద్వారా మనం ఒక సంవత్సరానికి 2,21,000 మందికి ఇందులో ట్రైనింగ్ ఇవ్వడమే కాకుండా, ట్రైనింగ్ ఇచ్చిన వాళ్లకి వారే ప్లేస్‌మెంట్ ఇచ్చే విధంగా అగ్రిమెంట్ కూడా చేసుకున్నాం. ఇదొక మంచి కార్యక్రమం మన రాష్ట్రంలో చేస్తున్నాం. అది కూడా మే నెలలో 6 క్లస్టర్లను మనం ప్రారంభించుకునేందుకు గాను మూడు జిల్లాలలో క్లస్టర్లను ఏర్పాటు చేసుకోనే కార్యక్రమం చేయడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించిందని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వంలో ఉద్యోగాలు కూడా ఇవ్వాల్సినటువంటి అవసరం వుంది. మన రాష్ట్రం కొత్తగా ఏర్పడింది. ఆర్థిక పరిస్థితి మీ అందరికీ కూడా తెలుసు. అయినాసరే అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ ఉద్యోగాల గురించి నోటిఫికేషన్ ఇచ్చాం. అయితే వెంటనే కోర్టులో వుండటం వల్ల కొంత ఆలస్యం అయ్యింది. ఈ మధ్యనే కోర్ట్ కేసులన్నీ కూడా మనం సెటిల్ చేసుకొని ఇప్పుడే సభ్యులు చెప్పిన విధంగా ఫలితాలను ఇచ్చాం. మెరిట్ లిస్ట్ కూడా ఇచ్చాం. ప్లేస్‌మెంట్ కూడా ఈ మధ్య ఇవ్వడానికి నిర్ణయించాం. ఆ కార్యక్రమం కూడా మనం అమలు చేస్తున్నాం. దీనితో పాటుగా క్యాబినేట్ సమావేశంలో కూడా ప్రభుత్వంలో వున్నటువంటి వివిధ శాఖల్లో చాలా ఉద్యోగాలు ఖాళీలు వున్నాయి. అయితే అన్ని ఉద్యోగాలు ఒకేసారి ప్రభుత్వ పరంగా చేయాలంటే మనకి బడ్జెట్ కూడా అవసరం వుంది. బడ్జెట్ లేకపోతే, ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే, అవసరమైనటువంటి ఉద్యోగాలు ఒకేసారి భర్తీ చేయాలన్నా కొంత ఇబ్బంది వుంది. కాబట్టి, అవసరమైన ఉద్యోగాలు అన్ని శాఖల్లో 20 నుంచి 25 వేల ఉద్యోగాలు మనం వీలైనంత తొందరగా భర్తీ చేద్దాం. వాటినికూడా identify చేయమని చెప్పి క్యాబినెట్ మొన్ననే ఆర్థిక శాఖకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, వారు వీలైనంత తొందరగా నోటిఫికేషన్స్ ఇచ్చి గ్రూప్ 1 గాని, గ్రూప్ 2 గాని ఇంకా అవసరమైనటువంటి ఉద్యోగాలన్ని 20 నుంచి 25 వేల వరకు ప్రభుత్వ పరంగా కూడా ఇవ్వడానికి నిర్ణయం చేశాం. ఈ రోజు చాలా మంది పొరుగుసేవలో పనిచేస్తున్నారు. పొరుగుసేవలో పని చేస్తున్నటువంటి వారికి సరైనటువంటి జీతభత్యాలు లేక చాలా ఇబ్బందులు కలుగుతుంటే మొన్ననే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని పొరుగుసేవలో పని చేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు కూడా ఈ రోజు జీతాలు పెంచి వారికి కూడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రయత్నం కూడా చేస్తున్నాము. కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. వారిని కూడా రెగ్యులరైజ్ చేయమని కోరారు. దానిపై ప్రభుత్వం కూడా క్యాబినెట్

సబ్‌కమిటి వేసింది. ఒప్పంద ఉద్యోగులు ఉన్నారు.వారికి కూడా అవకాశం ఉన్నంత వరకు అర్హతలను బట్టి రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పెట్టి వారిని కూడా రెగ్యులరైజ్ చేయడానికి అన్ని ప్రయత్నాలు కూడా చేస్తున్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదేవిధంగా సభ్యులు గతంలో ఉన్నటువంటి కొన్ని ఉద్యోగాలను ఈ రోజు ఒక్కొక్కటిగా తీసి వేస్తున్నారని చెప్పారు. ఏ ఒకటి కూడా తీయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆదర్శ రైతులని చెప్పి కొంత మందిని నియమించారు. మీకు కూడా తెలుసు. ఆదర్శ రైతంటే ఎవరైతే బాగా పంట పండిస్తారో, ఎవరైతే ఆ ప్రాంతంలో రైతాంగానికి ఆదర్శంగా వుంటారో, వారిలో ఒక వ్యక్తిని నియమించుకొని వారికి వ్యవసాయంలో తర్ఫీద్ ఇవ్వడానికి ఆదర్శ రైతులని పేరు పెట్టారు. అది ఎలా నియమించారంటే ఆటో డ్రైవర్‌కి ఆదర్శ రైతని పేరు పెట్టారు. ఎక్కడో బడ్డీ కొట్టు పెట్టుకున్న వారికి ఆదర్శ రైతని పెట్టారు. మేము వచ్చిన తరువాత ఆదర్శ రైతులని కూడా తీశాం. అది మేము సభా ముఖంగా ఒప్పుకున్నాం, శాసనసభలో కూడా చెప్పాం. దానికంటే ఎక్కువ మంది ఆదర్శ రైతులు 6 వేల మంది వుంటే ఈ రోజు పది వేల మందికి వ్యవసాయ Extension Officersగా ఇచ్చాం. ఆ రోజు ముఖ్యమంత్రి గారితో మా ఎం. ఎల్. ఏ.,లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో వారిని నామినేట్ చేసుకున్నారు. మనం అధికారంలోకి వచ్చాం. మనం నామినేట్ చేసుకుంటే బాగుంటుంది అంటే ముఖ్యమంత్రి గారు వారు చేశారని తప్పు మనం చేయకూడదని చెప్పి 6 వేల మంది ఆదర్శ రైతులని తీసి పది వేల మంది రైతులకి Extension Officers గా ఇచ్చాం. అది కూడా చదువు గాని, క్వాలిఫికేషన్ గాని లేకుడా ఇవ్వలేదు. ఎవరైతే అగ్రికల్చర్ చదివారో, ఎవరైతే హార్టికల్చర్ చదివారో, ఎవరైతే వ్యవసాయంలో తర్ఫీదు అయ్యారో ఆ నియమాలన్ని పెట్టి, రాజకీయ ప్రమేయం లేకుండా interviews పెట్టి న్యాయంగా, ధర్మంగా క్వాలిఫికేషన్ బట్టి ఇచ్చాం. కాబట్టి, ఆదర్శ రైతులు తీసేశామనేది తప్పుడు సమాచారం 6 వేల మంది ఆదర్శ రైతులను తీసి 10 వేల మంది Extension Officers గా ఇచ్చాం. మా సోదరుడు శ్రీనివాస్ గారు వున్నారు. ఈ రోజు మెడికల్ అండ్ హెల్త్ లో ఆ రోజు మనం ఏదైతే ఆరోగ్యశ్రీ మిత్ర అని పెట్టాం. ఆరోగ్యశ్రీ మిత్ర అంటే కనీసం మెడికల్ లో కొంత జ్ఞానం వుండాలి. ఒక పరీక్ష చేయాలన్న, ఒక బ్లడ్ శాంపిల్ చేయాలన్న, ఒక సూచన చేయాలన్న, సరే కొంత మెడికల్‌లో క్వాలిఫికేషన్స్ వుండాలి. కానీ, ఆ రోజు కూడా క్వాలిఫికేషన్స్ లేకుండా ఇష్టానుసారంగా ఆరోగ్యమిత్ర పెడితే వారందరినీ తీసి ఈ రోజు క్వాలిఫికేషన్‌లు నిర్ణయించి నోటిఫికేషన్ కూడా ఇచ్చాం. ఈ రోజు చాలా మంది అప్లికేషన్ పెట్టుకున్నారు. అయితే గతంలో ఏవరైతే ఆరోగ్యమిత్రలుగా పని చేస్తున్నారో, వారికి మేము పెట్టిన నిబంధనలు ఉంటే మేము పెట్టిన క్వాలిఫికేషన్స్ ఉంటే వారికి ప్రాధాన్యత కూడా ఇవ్వమని చెప్పి ఈ రోజు ఆరోగ్యశ్రీ కార్యకర్తలు కూడా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రోజు పరిశ్రమలు ఉన్నాయి వాస్తవం. పరిశ్రమలన్నీ కూడా గత సంవత్సరాలలో మూత పడ్డాయి. ఎందుకంటే ఈ రోజు ఏవైతే చిన్న తరహా పరిశ్రమలున్నాయో, ఏవైతే మధ్య తరహా పరిశ్రమలున్నాయో, గత ప్రభుత్వ హయాంలో పవర్ పూర్తిగా లేకపోవటం వల్ల, ఈ రోజు పరిశ్రమలన్నీ కూడా మూత పడ్డాయి. మేము వచ్చిన తరువాత ఇది గొప్పగా చెప్పుకోవడం కాకుండా, ఈ రోజు పరిశ్రమలకీ ప్రభుత్వం రాయితీలు కొంత ఇవ్వాలి. ఏ ప్రభుత్వం అయితే రాయితీలు ఇవ్వదో, ఆ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడుతుంది.

మ 01.00

ఈ రోజు మేము అధికారంలోకి వచ్చే సరికి, ఎవరైతే పారిశ్రామిక వేత్తలకు గత ప్రభుత్వాలు పది సంవత్సరాల నుంచి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా సుమారు రూ.5,000 కోట్ల మేర బకాయిలు పెట్టడంవల్ల చాలా పరిశ్రమలు మూత పడ్డాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 2,400 కోట్ల రూపాయలను పరిశ్రమలకు చెల్లించి ఈ బకాయిలన్నీ క్లియర్ చేయడం వల్ల, మళ్లీ పరిశ్రమలన్నీ కూడా తెరవడానికి అవకాశం కలిగింది. ఇప్పుడే సభ్యులు కొందరు చెప్పారు. ఫెర్రో అల్లాయిస్, జూట్ పరిశ్రమలు పూర్తిగా

మూతపడ్డాయి. ఆ పరిశ్రమల వారితో కూడా సమావేశాలు పెట్టాము, అనునిత్యం మాట్లాడుతున్నాము. ఈ రోజు జూట్ మన రాష్ట్రంలో లేదు. బయట నుంచి తెచ్చుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. దీనికి ప్రభుత్వం కొంత సహాయపడాలనే ఉద్దేశంతో ఒక కేబినేట్ సబ్ కమిటీ వేశాము. ఆ కమిటీ రిపోర్టు కూడా వచ్చింది.

అధ్యక్షా, ఈరోజున మన రాష్ట్రంలో 35 ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు మూత పడ్డాయి. ఈరోజు వారి యూనియన్లతో మాటాడాము. మూతపడ్డ ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమల్లో ఎక్కువ శాతం ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉన్నాయి, దీని వల్ల చాలా మంది ఉద్యోగులు రోడ్డు మీద పడ్డారంటే, మాకు పవర్‌లో కొంత సబ్సిడీ ఇవ్వండి మళ్లీ మేము తెరుస్తాము అని పరిశ్రమల వారంటే, దాని మీద కూడా ఒక కేబినేట్ సబ్ కమిటీ వేసి వారిచ్చిన రిపోర్టు మీద వారికి కూడా పవర్‌లో సబ్సిడీ ఇచ్చాము. వారందరూ కూడా ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఆ పరిశ్రమలన్నీ కూడా తెరిపించడానికి ముందుకు వచ్చారు. ఈ విధంగా పరిశ్రమలన్నీ మూతపడకుండా తెరిపించడానికి ప్రభుత్వం ఎంత వరకు సహాయపడాలో అంత వరకూ సహాయమందిస్తూ పరిశ్రమలన్నీ కూడా తెరిపిస్తున్నాము. అందులో ఉత్తరాంధ్ర జిల్లాలలో ఎక్కువగా జూట్ ఇండస్ట్రీ మూతపడింది. అదే విధంగా ఫెర్రో అల్లాయిస్ ఇండస్ట్రీ పూర్తిగా మూతపడింది. ఈ రెండు రకాల పరిశ్రమల్ని తెరిపించడానికి అన్ని ప్రయత్నాలు కూడా చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తొలగిపోవాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి జరగాలి. పరిశ్రమలు ఎక్కువగా మన దగ్గరకు రావాలి. పరిశ్రమలు రాకపోతే మనం ఎన్ని గొప్పలు చెప్పుకున్నా, ప్రభుత్వం ఎన్ని రిక్రూట్‌మెంట్‌లు చేసుకున్నా సరే, మనం పాయింట్ శాతమే మనం ఉద్యోగాలు ఇవ్వగలమే తప్ప, పూర్తిగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమన్నది ఏ ఒక్కరి వల్ల సాధ్య పడదు. అందుకే పద్దెనిమిది, ఇరవై మాసాల నుంచి మీరు కూడా చూస్తున్నారు . కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు నిరుద్యోగసమస్యని పూర్తిగా పారద్రోలడానికి, రాష్ట్ర ఆదాయాన్ని పెంచడానికి తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ఈ దేశంలో అనేక ప్రాంతాలకు వెళుతున్నారు. ఈ రోజు ప్రపంచంలోని అనేక దేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను ఈ రాష్ట్రానికి ఆహ్వానించి, పరిశ్రమలు స్థాపించడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎవరైనా సరే ఒక పారిశ్రామికవేత్త వచ్చి ఒక పరిశ్రమ పెట్టాలంటే వారు నరకయాతన పడేవారు. వారు పర్మిషన్స్ తీసుకోవాలంటే నెలలపాటు అధికారుల చుట్టూ తిరిగి విసిగి వేసారి ఈ రాష్ట్రంలో పరిశ్రమ పెట్టాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయని చెప్పి పరిశ్రమలు స్థాపించడానికి ఎవరూ కూడా ముందుకు వచ్చేవారు కాదు. కానీ, ఈ రోజు మేము అధికారంలోకి వచ్చిన తరువాత సింగిల్ డెస్క్ విధానం పెట్టుకున్నాము. ఎవరైనా పరిశ్రమ పెట్టాలని ముందుకువస్తే, వారికి ఇరవైఒక్క రోజుల్లో అన్ని పర్మిషన్స్ ఇచ్చి పరిశ్రమలు స్థాపించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. పరిశ్రమలకు కావలసినటువంటి ఉద్యోగ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, ఆ రకమైనటువంటి స్కిల్స్ ముందే మనం ఏర్పాటుచేసి, వారికి కూడా అన్ని అవకాశాలు కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మొన్ననే విశాఖపట్టణంలో సి.ఐ.ఐ. భాగస్వామ్య సదస్సు జరిగింది. అక్కడకు వచ్చిన వారు సుమారు 4,75,000 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడతామని చెప్పి చాలా మంది ముందుకు వచ్చారు. రూ.4,75,000 కోట్ల మేర పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చంద్రబాబునాయుడుగారు ప్రతిరోజు మాట్లాడుతున్నారని, ఆ విషయాన్ని కూడా చాలా మంది విమర్శిస్తున్నారు. ఏదో పెట్టుబడులు వచ్చినట్లుగా, ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు వచ్చినట్లుగా అని ఈ రోజు చాలా మంది దీనిని కూడా విమర్శిస్తున్నారు. ఇది మా ప్రభుత్వం చేస్తోన్న ఒక ప్రయత్నం అధ్యక్షా.

ఈ రోజు మన రాష్ట్రమే కాదు, ప్రధానమంత్రి గారు కూడా ఎక్కడికైనా బయట దేశాలకు వెళ్లినప్పుడు చాలా మందితో ఒప్పందాలు చేసుకుంటారు. ఒప్పందం చేసుకున్నట్లుగా ప్రతి ఒక్కరూ వచ్చి పరిశ్రమలు పెడతారనిగాని, లేదా వచ్చి పెట్టాలని గాని ఎక్కడా రూల్స్ లేవు. కానీ ప్రభుత్వాల పనితనం మీద, ప్రభుత్వాల సంప్రదింపుల మీద, ప్రభుత్వాల మీద నమ్మకం మీద చాలా మంది పెట్టుబడులు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తారు. మొన్న ఏదైతే మనకి రూ.4,75,000 వేల కోట్లు అగ్రిమెంట్స్ అయ్యాయో, అందులో కనీసం 10%, 20% అయినా మనం తీసుకు రాగలిగితే కొన్ని పరిశ్రమలైనా వస్తాయి. కొంతమందికైనా నిరుద్యోగయువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మూత పడిన పరిశ్రమలు తెరిపించాలి .

శ్రీ కె. అచ్చెన్నాయుడుః చెబుతాను. అది కూడా చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ : కర్నూలు పేపర్ మిల్లు మూతపడిన సంగతి చెప్పండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: ఉన్నాయి, అన్నీ ఉన్నాయి. ఇంకా ఒక్కొక్క రంగంలో ఉన్నాయి. మొన్ననే ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమల వారికి పవర్ సబ్సిడీ ఇచ్చాము. జూట్ ఇండస్ట్రీకి సంబంధించి రేపో ఎల్లుండో కేబినేట్ సబ్ కమిటీ రిపోర్టు వస్తుంది. కొన్ని చెరుకు పరిశ్రమలు కూడా మూత పడ్డాయి. ఎందుకంటే, మూతపడ్డ పరిశ్రమలు అన్నీ ఉన్నాయి. కానీ, ప్రభుత్వమే అన్నీ చేయాలంటే కష్టంగా ఉంది. ఉన్నా సరే వారికి వీలైనంత వరకూ అవకాశాలు కల్పించి తప్పనిసరిగా చేస్తానని నేను స్పష్టంగా మాట ఇస్తున్నాను. ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో మాట ఇచ్చామో, బాబు వస్తే జాబు వస్తుంది అని చెప్పామో, ఆ మేరకు తప్పని సరిగా జాబు అంటే ఏదో ప్రభుత్వ ఉద్యోగమే అనే మాట కాకుండా వారి కాళ్ల మీద వారు నిలబడడానికి ఇటు ప్రయివేటు రంగంలోగాని, అటు ప్రభుత్వరంగంలోగాని ఈ రెండూ కాకపోతే స్వయం ఉపాధి అయినాసరే.

అధ్యక్షా, ఈ రోజు చాలా సంతోషంగా ఉంది. గతంలో యువతకు సంబంధించి బడ్జెట్‌లో ఒక పైసా కూడా లేదు. ఈరోజు మేము అధికారంలోకి వచ్చేసరికి యూత్‌కు గాని, స్పోర్ట్స్‌కు గానీ జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితి ఉంది. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారిని అడిగితే గత సంవత్సరం కూడా యూత్‌కు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. కారణమేమంటే కొత్తగా వచ్చాం, కష్టాలు ఉన్నాయి అని చెప్పి కొంత ఇరిగేషన్‌కి, కొంత మెడికల్ అండ్ హెల్త్‌కి, ఎక్కువగా ఎడ్యుకేషన్‌కి కేటాయించటం వల్ల గత సంవత్సరం యువతకు ఒక పైసా ఇవ్వలేదు. స్పోర్ట్స్‌కి రూ.30 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ సంవత్సరం నేను ముఖ్యమంత్రి గారితో దెబ్బలాడి, లేకపోతే నాకు ఈ పోర్ట్‌ఫోలియో వద్దండి, నేను కష్టపడి పనిచేస్తున్నాను గానీ ఎవరికీ ఏమీ చేయలేకపోతున్నాను అని చెబితే ఈ సంవత్సరం యూత్, స్పోర్ట్‌కు ఉన్నటువంటి రూ.30 కోట్లు మాత్రమే ఉన్న బడ్జెట్‌ని, రూ.830 కోట్లకు పెంచారని ఈ సభ ద్వారా సభ్యులకు, రాష్ట్రంలో ఉండే యూత్‌కు నేను తెలియజేస్తున్నాను. నిన్ననే విజయవాడలో ముఖ్యమంత్రిగారు ఒక మంచి యూత్ పాలసీ తయారు చేయడానికి ఐదుగురు సభ్యులతో ఒక సబ్ కమిటీ కూడా వేశారు. ఈరోజు నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడానికి స్పోర్ట్స్‌ను కూడా డెవలప్ చేయడానికి ఒక కమిటీ కూడా వేశారు. తప్పనిసరిగా యూత్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ తయారుచేసి యువత ఎక్కడా కూడా ఖాళీగా లేకుండా, ఈ ప్రభుత్వం ఏదోఒక రంగంలో ఎంగేజ్ చేసి వారి శక్తి సామర్థ్యాలు ఈ రాష్ట్రానికి ఉపయోగించుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాము.

అధ్యక్షా, నిరుద్యోగ సమస్య అనేది ఈరోజో, రేపో, ఎల్లుండికో తేలిపోయే సమస్య కాదు. ఈ సమాజం ఉన్నంతవరకూ ఈ ప్రపంచం, ఈ భూభాగం ఉన్నంతవరకూ ఈ సమస్య ఉంటుంది. అయితే, మనం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి. వారిని ఎంగేజ్ చేయాలి. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రకంగా పని కల్పించే విధంగా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది. నేను ఆ శాఖా మంత్రిగా కూడా ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ ఉపయోగించుకొని ఈరోజు మూత పడిన పరిశ్రమలు తెరిపించడానికి గానీ, కొత్తపరిశ్రమలు రావడానికి గానీ, నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి, వారికి ప్లేస్‌మెంట్ కల్పించడానికి గానీ ప్రతి సంవత్సరం ఒక క్యాలెండర్ పెట్టుకొని ఎంత మంది నిరుద్యోగలకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చాము, ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చాము అనేది, దాపరికంలేకుండా, ఏదో మైకు దొరికిందని చెప్పుకోవడం కాకుండా ఒక ప్రొఫార్మా తయారుచేసి, ప్రతి ఒక్క సభ్యునికి పూర్తిగా సమాచారాన్ని ఇచ్చే విధంగా కార్యక్రమాలన్నీ కూడా చేస్తామని ఈ సందర్భంగా సభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకు మీరు కూడా సహకరించాలని కోరుతున్నాను. సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర రావు వంటివారు కూడా సహకరించవలసిన అవసరం ఉంది. ఎక్కడైనా ఒక పరిశ్రమ వస్తుందంటే వెంటనే ఎర్ర జెండా పట్టుకుని పరిశ్రమ రాకూడదని, ఈ రోజు ఎక్కడైనా ఒక ఇండస్ట్రీ వస్తుందంటే అది రాకూడదని, ఉద్యమానికి దిగకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజలకు అన్యాయం చేసేటటువంటి పరిశ్రమలను ఈ ప్రభుత్వం తెచ్చే ప్రశ్నే లేదు. అయితే, ఒక్క విషయం ఏమిటంటే– ఒక కార్యక్రమం చేస్తామంటే అంతా మంచి జరుగుతోందని చెబితే అది నా అవివేకం అవుతుంది. ఒక పరిశ్రమ వచ్చిందంటే, కొంతైనా నష్టం ఉంటుంది. కొంత నష్టం జరిగినా సరే నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకోవాలి. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోవాలి. ఒక పరిశ్రమ పెడితే మొత్తం ప్రపంచానికే నష్టం జరుగుతోంది, గ్రామానికే నష్టం జరుగుతోంది అంటే తప్పనిసరిగా అటువంటి పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుకు రాదు. కాబట్టి, పరిశ్రమలు రావడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి మీరు కూడా సహాయపడాలని ఆ రకంగా మంచి అవకాశాలు రావాలని ఆశిస్తూ, నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.01.10

యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : యుపిపిఎస్సీ వలే ఏపిపియస్సీ కూడా ప్రతి సంవత్సరం రిక్రూట్‌మెంట్ చేసేందుకు ప్రయత్నం చేసే విషయాన్ని మంత్రిగారు స్పష్టంగా తెలియచేయలేదు. రెండవది, నిరుద్యోగ భృతికి రూ.1000 లు ఇవ్వాల్సిన సందర్భంలో రూ.2,000లు ప్రకటించి రెండేళ్లు గడిచినా ఇంతవరకూ ఇవ్వలేదు. చిత్తూరులో, తిరుపతిలో సహకార రంగంలో నడుస్తున్న షుగర్ ఫ్యాక్టరీలు ఒకప్పుడు ఎంతో వైభోగంగా వెలిగాయి. కొన్ని కోట్ల రూపాయల చెరకు బకాయిలు ఇవ్వకపోవడం వల్ల వాటిని మూసేశారు. ఉత్తరాంధ్రలో 31 పరిశ్రమలను మూసేసినందువల్ల 26,000 మంది రోడ్డున పడ్డారు. చిత్తూరు జిల్లాలో 30,000 మంది వీధిన పడ్డారు. (మైక్ లేదు) 3,043 ఉద్యోగాలు కల్పించబడ్డాయి. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా 229 మందికి ఉద్యోగాలు కల్పించారు. మేము ఆధారపూరితంగా ఎంతమందిని తొలగించారనేది చెబుతున్నాము. గత ఏడాది దాదాపు లక్ష మంది ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. సహకార రంగంలో కావచ్చు, ఫ్యాక్టరీలు కావచ్చు, అలాగే, మయూరి షుగర్ ఫ్యాక్టరీలలో లాభాలు ఉండడమేమిటి, సహకార చెక్కర కర్మాగారాలు మూతపడడమేమిటి? స్థానికులుగా భూములిచ్చి నోళ్లు కట్టుకుని ఒక ఉద్యోగం చేసే అవకాశం కూడా లేకుండా ఉంటున్నారు. స్కిల్స్ ఎక్కడనుండి వస్తాయి?

ఏమన్నా పై లోకం నుండి కిందకు ఊడిపడతాయా? స్కిల్డ్ ఉద్యోగాలు కాదు, అన్‌స్కిల్డ్ ఉద్యోగాలు కూడా లేవు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, నేను చాలా క్లారిటీగా రాష్ట్రంలో ఉన్న పరిస్థితులన్నీ కూడా చెప్పాను. ఎంప్లాయిమెంట్ ఎక్సేంజిల ద్వారా ఉద్యోగాలు 280 మందికి వచ్చాయి. ఈ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టి 90,000 మందికి స్కిల్స్‌లో ట్రైనింగ్ ఇస్తే, అందులో 20,000 మందికి ఉద్యోగాలు దొరికాయని స్పష్టంగా చెప్పాను.

అదే విధంగా చక్కెర పరిశ్రమల గురించి కూడా చెప్పాను. సబ్జెక్ట్ నాది కాకపోయినా నాకున్న అవగాహనతో చెబుతున్నాను. చిత్తూరు, తిరపతిలో ఉండే 2 చక్కెర కర్మాగారాలు, యలమంచిలిలో ఉన్న ఒక చక్కెర కర్మాగారం గానీ మేము అధికారంలోకి వచ్చేనాటికే బాగా బకాయిలు పడి మూతపడ్డాయి. ముఖ్యమంత్రిగారు వాళ్లతో రెండు, మూడు సార్లు మీటింగ్ పెట్టి ఇప్పుడున్నటువంటి బకాయిలన్నీ నేను తీరుస్తాను, కానీ, ప్రతి సంవత్సరం ప్రభుత్వమే బకాయిలు తీర్చమంటే చాలా కష్టం అని చెప్పి ఒకేసారి ఈ 3 చక్కెర కర్మాగారాలకు బకాయిలు తీర్చి, మీరు సామర్థ్యం పెంచుకోమని చెబితే విషయం మళ్లీ మొదటికే వచ్చింది. ఆ రోజున బకాయిలు తీర్చాము, కానీ, మళ్లీ ఈ రోజున రైతులకు బకాయిలు పడ్డారు. పరిశ్రమలన్నీ మూత పడ్డాయి. దాని మీద కూడా నిన్న చర్చించాము. వాటికి ప్రభుత్వం ఏ రకంగా లోన్ ఇప్పించాలి, లేదా ప్రభుత్వం మధ్యలో ఉండి సహాయం చేయడం వంటివి కూడా ఆలోచిస్తున్నాము. ఈనాడు 35 పరిశ్రమలు మూతపడ్డాయని నేనే చెప్పాను. ఎందుకు మూతపడ్డాయంటే కరెంటు ఛార్జీలు విపరీతంగా పెరగడం వల్ల ferro alloys factories అన్నీ మూతపడ్డాయి. ఒక యూనిట్‌కి రూ.1.50 పై.ల చొప్పున సబ్సిడీ ఇచ్చాము. జీవో కూడా రిలీజ్ చేశాము. ఆ పరిశ్రమలన్నింటికీ ఆయిలింగ్ చేస్తున్నారు. ఏప్రియల్ నాటికి ప్రారంభిస్తామని కూడా చెప్పాము.

ఏపిపియస్సీ గురించి చెప్పలేదని గౌరవ సభ్యులు అన్నారు. మన రాష్ట్రం విడిపోయిన తరువాత ఏపిపియస్సీని కొత్తగా ఏర్పాటు చేసుకోలేకపోయాము. నాకు పూర్తిగా అవగాహన లేదు గానీ, అది 9 లేదా 10వ షెడ్యూల్‌లో ఉన్నది. మొన్ననే రాష్ట్రముఖ్యమంత్రిగారు ఒక మంచి విద్యావేత్తను పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా వేశారు. మెంబర్లను కూడా త్వరలో వేస్తాము. ప్రభుత్వోద్యోగాలన్నీ ఒకేసారి భర్తీ చేస్తామని కాదు కానీ అవసరమైనంతవరకూ 20 నుండి 25 వేల మందికి పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గానీ, పోలీసు రిక్రూట్‌మెంట్ ద్వారా గానీ నియమించేందుకు ఒక ప్రణాళికను వేసుకుని ఈ బడ్జెట్‌లో కొంత కేటాయింపులు చేశాము. కాబట్టి, వాటిని కూడా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

## 6.ఆరోగ్యం మరియు వైద్యం – ప్రభుత్వ విధానం పై లఘు చర్చ :

MR. CHAIRMAN: Short discussion on ‘Health and Medical – Policy of the Government’

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, మెడికల్ అండ్ హెల్త్ అంశం మీద మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. “వైద్యో నారాయణో హరిః” అని పెద్దలు అనేవారు. అంటే వైద్యుడు నారాయణుడితో సమానం. ప్రాణాలను కాపాడి స్వస్థత చేకూరుస్తాడు కాబట్టి, వైద్యుడిని భగవంతునితో పోలుస్తారు. అధ్యక్షా, ప్రాణాపాయంలో ఉన్నప్పుడు వైద్యుని యొక్క అవసరం చాలా ఉంటుంది. జబ్బు పడ్డప్పుడు వైద్యుని సేవ అత్యవసరం. అటువంటి వైద్య సేవకు ఎంతో అంకిత

భావంతో వైద్య వృత్తిని చేపట్టే వారు ప్రమాణం చేసి వస్తారు. ఏ విధంగా అయితే ప్రజాప్రతినిధులు ప్రమాణం చేసి వస్తారో అదే విధంగా వైద్యులు కూడా ప్రమాణం చేసి అంకిత భావంతో వైద్యవృత్తిని చేపట్టే విధానం మనం చూస్తున్నాం. కానీ, కాల పరిస్థితి మార్పుల వల్ల, శాస్త్రజ్ఞుల పరిశోధనల వల్ల ఈ రోజు రకరకాలుగా జబ్బులను గుర్తించడం, వారికి కావలసిన మందులను కనుక్కోవడం, వాటిని తయారుచేయడం జరుగుతోంది.

గతాన్ని ఒకసారి పరిశీలన చేస్తే, నేను చిన్నప్పుడు జ్వరమని వెళితే పచ్చ టాబ్లెట్, కడుపునెప్పి అని వెళితే ఎర్ర మందు ఇచ్చేవారు. ఇది తియ్యగా ఉండేది, అది చేదుగా ఉండేది. మోషన్స్ అని డాక్టరు దగ్గరకు వెళితే తెల్ల రంగులో ఉన్న ఒక ద్రవం ఇచ్చేవారు. కాంపౌండర్ ఉండేవారు, వైద్యులు రాసిన తరువాత కాంపౌండర్ మందులు ఇచ్చేవారు. నర్సులు ఇంజెక్షన్స్ ఇచ్చేవారు. కానీ, కాలం మార్పుల వల్ల వైద్య విధానంలో ఉన్న మెళకువల వల్ల బయట మందుల షాపుల్లో ఈ రోజు టాబ్లెట్లు ఇంజెక్షన్లు దొరుకుతున్నాయి. ఏది ఏమైనా ఒక వైద్యుడిని ఈ శాఖకు మంత్రిగా ఏర్పాటు చేయడం, ఒక మహిళను ఈ శాఖకు ప్రిన్సిపల్ సెక్రటరీగా చేయడం పట్ల నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చాలా మంచి సంకల్పంతో వైద్యుడైతే తప్ప వైద్యశాఖకు న్యాయం చేయలేరని శ్రీనివాస్ గారిని మంత్రిగా నియమించడం జరిగింది. వారి ఆలోచనా విధానాలు చాలా బాగున్నాయి. ఆసుపత్రులలో ఆపరేషన్స్ బాగా జరిగేలా చూడడం, వాటికి సంబంధించిన థియేటర్స్‌ను, పరికరాలను మెరుగుపరచడం, ఆయా శాఖలలో వైద్యులను అపాయింట్ చేయడం వంటి విషయాలలో ఒక మంచి ఆలోచనా విధానంతో ముందుకు వెళుతున్నారు. అయితే, కాలం, పరిస్థితులు మారాయి. ఏ ఉద్దేశంతో అయితే వైద్యో నారాయణో హరిః అన్నారో గానీ, ఈనాడు వైద్యులు కమర్షియల్‌గా మారిపోతున్నారు. గవర్నమెంట్ డాక్టర్లు ఎప్పుడెప్పుడు టైం అయిపోతుందా, సాయంకాలానికి వాళ్ల క్లినిక్స్‌కు వెళదామా, లేకపోతే ఎవైనా పెద్ద పెద్ద హాస్పిటల్స్‌కు వెళ్లి కాసేపు పనిచేస్తే కావలసిన డబ్బు వస్తుందని ఆలోచిస్తున్నారే తప్ప, ఏ వైద్యానికి, ఏ సేవకు నియమించబడ్డారో దానికి న్యాయం చేయడం లేదనిపిస్తున్నది. ఆ విషయంలో లోపం కనిపిస్తున్నదని నేను ఈ సందర్భంగా చెప్పక తప్పదు. మరి వారి మనస్తత్వం మారి ఆ విధంగా ఉందో తెలియదు గానీ, వారిని పర్యవేక్షించవలసిన అవసరం చాలా ఉంది.

అధ్యక్షా, PHC లను గమనిస్తే మనం ఎక్కడ ఉన్నామో అర్థమవుతుంది. నా భర్త ఒక డాక్టరు. 8 సంవత్సరాలు పల్లెల్లో పనిచేశారు తప్ప, టౌన్స్‌లో పనిచేయలేదు. అనంతపురం జిల్లాలోనే కాదు, సీలేరుకు కూడా వెళ్లడం జరిగింది. ఎక్కడికంటే అక్కడకు వెళ్లి వైద్యసేవలు చేసేవారు. కానీ, ఇప్పుడలాంటి పరిస్థితులు లేవు. అనంతపురానికి దగ్గరలో వేస్తేనే ఆ డాక్టరు పనిచేస్తాడు. లేకపోతే సెలవు పెట్టుకునో, ఏ నర్సుకో, కాంపౌండర్‌కో ఆ డ్యూటీ అప్పజెప్పి టౌనుకు వెళ్లిపోయి వారి సొంత హాస్పిటల్స్‌ను రన్ చేసుకుంటారు. ప్రభుత్వాలు ఆసుపత్రులను, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను కట్టిస్తున్నాయి గానీ వాటి నిర్వహణ అధ్వాన్నంగా ఉంటోంది. ప్రైవేటు రంగంలో ఉన్న హాస్పిటల్స్ మాత్రం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. వాటికి మంచి పేరు వస్తున్నది. కానీ, ప్రభుత్వాసుపత్రులు మాత్రం రాను రాను శిథిలావస్థకు చేరి, నిర్వీర్యంగా మారుతున్నాయి. కానీ, నేడు మంత్రిగారు దానిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటిని పునర్నిర్మాణం చేయాలని, పునరుద్ధరించాలనే సదాశయంతో పనిచేస్తున్నారు. వైద్య సేవలో ప్రభుత్వం తరఫున వైద్యులు ఉన్నారు, ప్రభుత్వ హాస్పిటల్స్‌కు పేద ప్రజలు వైద్యానికి వెళితే వారికి సరైన వైద్యం దొరుకుతుందనే మంచి సంకల్పంతో ముందుకు వెళుతున్నారు అధ్యక్షా. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను.

ముందు ఇంట గెలిచి రచ్చ గెలవమన్నట్లుగా పిహెచ్‌సిల విషయంలో మార్పు రావాలి. పల్లెసీమలలో మార్పు రావాలి. చాలావరకూ లక్షలాది రూపాయల భవన నిర్మాణాలు జరిగాయి కానీ, దానికి తగిన సిబ్బంది లేరు. సరైన వైద్య నిపుణులు, సిబ్బంది లేనందువల్ల ప్రతి ఒక్క కేసును కూడా referred to district hospital అంటున్నారు. ప్రతి ఒక్క చిన్న జబ్బుకు జిల్లా ఆసుపత్రికి పంపడం జరుగుతున్నది. మహిళలు అందునా గర్భిణీ స్త్రీల విషయంలో ఎప్పుడు నొప్పులు వస్తాయో ఎవరికీ తెలియదు. ఎవరికన్నా అవసరమై అర్ధరాత్రి నొప్పులు వచ్చినప్పుడు జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒక ఉదాహరణ చెబుతాను. ఈ మధ్యనే సింగనమల నియోజకవర్గంలో బుక్కరాయ సముద్రంలో ఒక సంఘటన జరిగింది.

మ.01.20

ఉదయం నుంచి ఒక గర్భిణీ మహిళ ఆసుపత్రిలో ఉంది. నర్సు ఆమెను పరీక్షించడం జరిగింది. అక్కడ గైనకాలజిస్ట్ లేనందువల్ల ఆమెను అర్ధరాత్రి పూట జిల్లా ఆసుపత్రికి 108 వాహనం ద్వారా తీసుకువెళుతుండగా, మార్గమధ్యలో ఆమె ఆడబిడ్డను ప్రసవించడం జరిగింది. రెండవ ఆడబిడ్డకు డబ్బును ప్రభుత్వం తరఫున చెల్లించాలని ఉంది. ఈ నియోజవకర్గంలో ఈ ఆసుపత్రికి సంబంధించిన డాక్టరు ఇక్కడ సర్టిఫికెట్ ఇవ్వరు. అక్కడ ఏమంటారంటే, మా ఆసుపత్రిలో బిడ్డ జన్మించలేదు కదా కాబట్టి మేము సర్టిఫికెట్ ఇవ్వలేమని అంటారు. కాబట్టి ఇటువంటి రూల్స్‌ను కొంచెం సడలించాలి. ఒక గైనకాలజిస్ట్‌ను, ఏవైతే ముఖ్యమైన జబ్బులున్నాయో వాటికి వైద్యం చేసే డాక్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించడమే కాకుండా వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలి. క్వార్టర్లు లేకపోతే వారికి చాలా కష్టం. ఆసుపత్రిలో ఉండే డాక్టర్లకు క్వార్టర్లు కూడా అక్కడే నిర్మిస్తే వారు భార్యాపిల్లలతో అక్కడే ఉంటారు. ఎందుకంటే, వైద్యసిబ్బంది సరిగా అందుబాటులో లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ చాలావరకూ మూతపడిపోతున్నాయి.

అధ్యక్షా, గతంలో వార్తాపత్రికలు చూస్తే, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చాలా జరిగేవి. అప్పుడు ఆపరేషన్ థియేటర్లు కూడా చాలా ఉండేవి. కానీ, కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఉన్న ఆపరేషన్ థియేటర్లకు కిటికీలు లేనందువల్ల నేడు ఆపరేషన్లు చేయడం లేదు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా నేను తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. వాస్తవానికి మనం ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నాము. అన్ని పనులు ఒక్కసారే చేయాలంటే చేయలేము. ఏదిఏమైనా, ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా అనేక రోగాలకు పరీక్షలు నిర్వహించడం, మంచి వైద్యం అందిస్తున్నందుకు తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, క్యాన్సర్ మహమ్మారి యుక్తవయస్సులోనే మహిళల జీవితాలకు ఒక ఫుల్‌స్టాప్ పెడుతోంది. ఆ వ్యాధిని కనుక్కునే లోపుగానే రెండవ దశకు వెళ్లిపోతోంది. మహిళలు క్యాన్సర్ వచ్చిందని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడుతున్నారు. క్యాన్సర్ వచ్చిందని అంటే, మమ్మల్ని చిన్నచూపు చూస్తారేమో అప్పుడు మా పరిస్థితి ఏమిటనే విధంగా, మరొకపక్క భర్తకు మరొక వివాహం చేస్తారామో, అప్పుడు నా పరిస్థితి, నా పిల్లల పరిస్థితి ఏమిటనే ఆలోచనలతో వారు చెప్పడంలేదు. క్యాన్సర్‌కు సంబంధించిన గైనకాలజిస్టుతో పాటు ప్రతి మూడు నెలలు లేదా ఆరు నెలలకు ఒకసారి మొబైల్ ఆసుపత్రిని గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసి చదువురాని అనేక మంది అమాయక మహిళలకు పరీక్షలు నిర్వహించినట్లయితే ప్రారంభ దశలోనే క్యాన్సర్ వ్యాధిని కనుక్కోవడానికి వీలవుతుంది.

అధ్యక్షా, నెల ముందుగానే పుట్టిన పిల్లలకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంక్యుబేటర్లు లేవు. అవి ప్రయివేటు ఆసుపత్రులలో చాలా ఉన్నాయి. పసిపిల్లలకు వైద్యసేవను అందించడం కోసం వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చాలా తక్కువగా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కూడా చిన్నపిల్లల డాక్టర్లను నియమిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చిన్నపిల్లలకు మంచి వైద్యసేవను అందించడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా చిన్నపిల్లల కోసం సర్జర్లను నియమించాలి. ప్రయివేటు ఆసుపత్రుల్లో ఆ వైద్యసదుపాయాలన్నీ ఉండడం వల్ల వారిమీద నమ్మకంతో గర్భం ధరించిన నాటి నుంచే చాలామంది అక్కడే వైద్యం తీసుకోవడం జరుగుతోంది. మంత్రిగారు వైద్యుడు కాబట్టి ఆ విధంగా గ్రాస్ రూట్ లెవల్‌లో ఆలోచనచేసి మంచి వైద్యవిధానాన్ని తీసుకురావాలి.

అధ్యక్షా, గతంలో మేము చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు మలేరియా డిపార్టుమెంటు వారు వచ్చి ఇంటింటికీ మందును స్ప్రే చేసేవారు. అప్పుడు చాలా శ్రద్ధతీసుకుని మురుగుకాలవల్లో కూడా మందును స్ప్రే చేసేవారు. బల్లులు, దోమలు, ఈగలు, బొద్దింకలు లాంటి పురుగులన్నీ చనిపోయేవి. ప్రస్తుతం అటువంటివి ఎక్కడా కంటికి కనిపించడం లేదు. మలేరియా జ్వరం వచ్చాక ఆసుపత్రిలో వైద్యం చేయడం మాత్రమే జరుగుతోంది.

లేటెస్ట్‌గా, డెంగ్యూ వాధి రావడం వల్ల రోగికి బ్లడ్ ప్లేట్‌లెట్స్ తక్కువ అవుతాయి. ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుల్లో ప్లేట్‌లెట్స్ కోసం బ్లడ్‌ను స్టోరేజి చేస్తే, అప్పటికప్పుడు చిన్నపిల్లలకు వెంటనే వాటిని ఇచ్చి ఆ పిల్లలను బ్రతికించవచ్చు. అలాకాకుండా, వాటికోసం తల్లిదండ్రులను అర్ధరాత్రి ఎక్కడికో వెళ్లమంటే, వారు అక్కడకు వెళ్లడం, తేవడం కోసం ఎంతో శ్రమపడవలసి వస్తోంది.

అధ్యక్షా, ఫ్లోరిన్ గురించి కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. మారుమూల గ్రామాల్లో ఉన్న నీటిలో ఫ్లోరిన్ అధికశాతం ఉండడం వల్ల చిన్నవయస్సులోనే అంగవైకల్యం వస్తోంది. 12 లేదా 15 సంవత్సరాలలోనే 60 సంవత్సరాల ముసలివారిలాగా ఎముకలు, చేతులు వంగి, ఏమీచేయలేని పరిస్థితిలో ఉంటున్నారు. పదవీవిరమణ పొంది బాగా ఆరోగ్యకరంగా ఉన్న డాక్టర్లను కనీసం రూ. 8 వేలు ఇచ్చి కాంట్రాక్టు పద్ధతిలో నియమించి పిల్లలకు వైద్యసేవలను అందించే విధంగా చేయాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ ఫ్లోరిన్ వల్ల బాధపడుతున్న రోగులకోసం ఒక ఉద్యమం మాదిరిగా చేయవలసిన అవసరం కూడా ఎంతైనా ఉందని తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఈరోజు నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలను తెలియజేస్తూ, వైద్యులైన మంత్రిగారు ఈ విషయాలపై శ్రద్ధ వహించాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: లేటెస్ట్‌గా డెంగ్యూ వాధి కాదు, ఎబోలా వ్యాధి ఉగాండా, సౌతాఫ్రికా దేశం నుంచి వచ్చింది.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు: అధ్యక్షా, వైద్యశాఖామంత్రిగారు అందరూ ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోండి, మా డాక్టర్లు బాగా వైద్యం చేస్తున్నారని చెప్పడమే కాకుండా రామకృష్ణ పరమహంస గారు ఏరకంగా అయితే తన వద్దకు వచ్చిన పిల్లవాడికి వారంరోజులు సమయం తీసుకుని ఆయన స్వీట్స్ తినడం మానివేసి, స్వీట్స్ మానివేయాలని అప్పుడు ఆ పిల్లవాడికి చెప్పడం జరిగిందో ఆ రకంగా మన మంత్రిగారు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా మంచి చికిత్స దొరుకుతుందనే ఒక మెస్సేజ్‌ను ఆయన చేసిన యాక్టివిటీ ద్వారా సింపుల్‌గా అందరికీ తెలియజేసినందుకు వారిచ్చిన స్ఫూర్తికి ఈ సభ ద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇదే సందర్భంలో ప్రత్యేకంగా మన మంత్రిగారు ఏదైతే కార్యక్రమాలు చేస్తున్నారో వారికి

సరైన ఉన్నతాధికారి ఉంటే వైద్యరంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చని విజయనగరం జిల్లా కలెక్టరుగా, విద్యాశాఖ డైరక్టరుగా పనిచేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నటువంటి శ్రీమతి పూనం మాలకొండయ్య మేడమ్ గారిని వైద్యశాఖకు ముఖ్యకార్యదర్శిగా మన ముఖ్యమంత్రిగారు నియమించడం, ఇరువురూ కలిసి నేడు వైద్యరంగంలో అనేక మార్పులను తీసుకురావడానికి ప్రయత్నించడం ఆహ్వానించదగ్గ విషయమని ఈ సందర్భంగా నేను సభకు తెలియజేస్తున్నాను.

మ. 1.30

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఆశయాలమేరకు పేద, బడుగు, బలహీనవర్గాలకు మంచి వైద్యాన్ని అందించి వారి ప్రాణాలను కాపాడుతూ, ప్రభుత్వంద్వారా ఆ సేవలందించాలనే తలంపు వీరిద్దరి కాంబినేషన్‌లో తప్పకుండా విజయవంతమవుతుందని ఈ సభద్వారా నేను మనస్ఫూర్తిగా విశ్వసిస్తూ ప్రధానంగా మా దృష్టికి వచ్చినటువంటి కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాం.

ఇటీవల ముఖ్యమంత్రిగారు 102 కాల్‌సెంటర్‌ను ఏర్పాటుచేసి అనేకరకాలైన సమస్యలకు సమాచారం ఇవ్వడమనేది మంచి పరిణామం. అలాగే తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ద్వారా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన మహిళకు ఒక అసిస్టెంట్‌ను తోడుగా ఇచ్చి, తల్లీబిడ్డలను వారి గృహానికి చేర్చడమే కాకుండా, అక్కడి ప్రజా ప్రతినిధి వెళ్ళి వారి యోగక్షేమాలను కనుక్కోవడంతోపాటు, వారికి పౌష్టికాహారంకోసం రూ.1,000 అందించే ఏర్పాటు చేశారు. ఇది చాలా మంచి కార్యక్రమం.

ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళిన ఒక రోగికి ఏదైనా డయాగ్నస్టిక్ టెస్టు అవసరమైతే వారిని ఇతర డయాగ్నస్టిక్ సెంటర్లకు తీసుకెళ్ళి టెస్టు చేయించి రిపోర్టు తెచ్చేటప్పటికి చాలా కాలయాపన జరిగేది. కానీ అటువంటిదేమీ లేకుండా కేవలం సాంకేతికతను ఉపయోగించుకుంటూ ఇటీవల రేడియో టెలిగ్రఫీ స్కీముద్వారా ప్రతీ ఆసుపత్రిలో కూడా యంత్రాలను ఏర్పాటుచేసి గర్భిణీ స్త్రీకి అవసరమైన స్కానింగ్‌ను చేయించి, ఆ తల్లీ బిడ్డ తాలూకు రిపోర్ట్స్ సత్వరమే తెలుసుకొని వైద్యంచేసే సదుపాయాన్ని ఏర్పాటుచేశారు. దీనివల్ల వైద్యంకోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళేవారికి ఆ ఆసుపత్రులంటే ఒక నమ్మకాన్ని కలిగించిందని, ఈ విషయంలో మనం విజయవంతమయ్యామని మీద్వారా తెలియజేస్తున్నాను.

సాధారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో హార్ట్ అటాక్ రాగానే సరైన మార్గదర్శకత్వం లేకపోవడంవల్ల వారి ప్రాణాలు మధ్యలోనే పోతున్నాయి. దీనికొరకు ఒక టెక్నాలజీని తీసుకువచ్చారు. దాని ప్రకారం ఒక చిన్న మిషన్ మీద రోగి తాలూకు వేలిముద్రలు పెట్టి హార్ట్ పెయిన్, గ్యాస్ పెయిన్‌వంటి వాటిని వెంటనే గుర్తించి సమాచారాన్ని గ్రాఫ్ రూపంగా నేరుగా కాల్‌సెంటర్‌కు పంపించి, ఆ రోగికి అవసరమైన వైద్యానికి సంబంధించి ప్రాథమిక చికిత్స చేసే విధానాన్ని బెంగుళూరులో ఏర్పాటుచేశారు. ఆ విధానాన్ని బెంగుళూరుకు వెళ్ళినప్పుడు నేను పరిశీలించి మన ఐటి అడ్వయిజర్ సత్యనారాయణగారికి చెప్పగా, వారు ఆ టెక్నాలజీని ఈ-మెయిల్‌ద్వారా తెప్పించుకుని వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శిగారికి పంపడంకూడా జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మనవద్దకూడా ఆ విధమైన టెక్నాలజీ తీసుకువస్తే అంబులెన్స్‌లో తీసుకెళ్ళే సమయంలోనే గుండెకు సంబంధించిన ఇబ్బందితో రోగుల ప్రాణాలుపోకుండా కాపాడడానికి అవకాశముంటుందని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల ముఖ్యమంత్రిగారు హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీలను తీసుకువచ్చారు. ఆ కమిటీలలో శాసనసభ్యులకు హక్కు కల్పించి, వారు ఆసుపత్రిని సందర్శించి ఏదైనా చేయాలంటే ఆ కమిటీద్వారా చేసే విధంగా ఒక కొత్త పద్ధతిని తీసుకురావడం జరిగింది. అది శాసనసభ్యుడికి ఉన్న ప్రివిలేజ్. అయితే వీటిలో ఎక్కువ సమీక్షలు జరగడంలేదని, అందుబాటులో లేకపోవడంవల్ల అనుకున్న అభివృద్ధి రావడంలేదని, పేద ప్రజలకు ఎక్కువ ఇబ్బంది వస్తుందనే భావంతో ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులకు ఆ హక్కును తప్పించి అందరూ కలిసి సూచించిన వ్యక్తికి ఆసుపత్రుల కమిటీకి ఛైర్మన్‌గా నియమించారు. ఆ విధంగా హాస్పిటల్ కమిటీలను ముందుకు తీసుకెళ్తూ, ఆసుపత్రులలో వెంట వెంటనే నిర్ణయం తీసుకునే విధంగాను, ఆసుపత్రిని 24 గంటలూ కనిపెట్టుకుని ఉండే వ్యక్తులకు దానిని అప్పగించాలనే ఉద్దేశంతో పార్టీలకు అతీతంగా, వ్యక్తిలో ఉన్న సేవాభావాన్ని గుర్తించి పశ్చిమగోదావరిజిల్లాకు చెందిన సభ్యులు రాము సూర్యారావుగారిని ఆసుపత్రుల కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. ఆ విధంగా చేయడంవల్ల ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వానికి రాజకీయంతో సంబంధంలేదని, ఆసుపత్రిలో సకాలంలో సత్వర వైద్యం అందించేందుకు ఇష్టపడేవారిని అన్నిరకాలుగా ప్రోత్సహిస్తున్నారనే మెసేజ్‌ను ప్రజల్లోకి పంపడం జరిగింది.

ఇటీవల పార్వతీపురంలో నిర్వహించిన ఐటిడిఏ సమావేశానికి వెళ్ళాను. అక్కడ మారుమూల ప్రాంతాల ఆసుపత్రుల కోసం గతంలో ఎనభై, తొంభై లక్షల రూపాయలు వెచ్చించి ఒక ఎక్స్‌రే మిషన్‌ను తెప్పించారనీ, అయితే ఆపరేటర్ లేకపోవడంతో ఆ మిషన్‌ను వాడకపోవడంవల్ల అంత విలువైన ఆ ఎక్స్‌రే మిషన్ ఎందుకూ పనికిరాకుండాపోయిందనే విషయం మా దృష్టికి వచ్చింది. ఒక పరికరం కొనడానికి చూపించే శ్రద్ధ, దానిని వాడడానికి కో-ఆర్డినేట్ చేసుకోకపోతే అది దుర్వినియోగమవుతుంది కాబట్టి అటువంటి పరికరాల నిర్వహణకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరముంది. ఇంత డబ్బులు వినియోగించి పరికరాన్ని కొనడం ఎంత ముఖ్యమో, డబ్బుఖర్చు అని చూడకుండా ఆపరేటర్‌ను కూడా నియమించాలని మీద్వారా కోరుతున్నాను.

ఎన్.టి.ఆర్ వైద్య సేవ ద్వారా కొత్త కార్యక్రమాలు కొత్తరకంగా చేయడం వల్ల మంచి ఫలితాలనిచ్చింది. మా పార్వతీపురం ఆసుపత్రిలో జగదీష్‌గారు, శాసనసభ్యులు, ప్రజలంతా కూడా కొత్త కార్యక్రమాలు చేసి నిరూపించారు. అక్కడ వైద్య సేవద్వారా కొన్ని కార్యక్రమాలను చేయడంవల్ల ప్రైవేటు ఆసుపత్రులకు డబ్బులు ఏ విధంగా వస్తున్నాయో, అదేమాదిరి సుమారు రూ.60లక్షలు ఆ ఆసుపత్రిలో జమయ్యింది. వీరారం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఆ విధంగానే డబ్బులు జమయ్యాయి. సాలూరులో కూడా ఆ రకంగా డబ్బులు జమయ్యాయని ఇందాక సభ్యులు సంధ్యారాణిగారు కూడా చెప్పారు. ఈ విధంగా డబ్బులు జమ అవ్వడంవల్ల ఈ ఆసుపత్రుల కమిటీకి వెసులుబాటు కలిగి వారు స్వేచ్ఛగా ఆసుపత్రుల అభివృద్ధికోసం అవసరమైన మిషన్స్ కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి, రోగులకు అవసరమైన ఇతర కార్యక్రమాలు చేయడానికి ఉపయోగించుకునే సదుపాయం కూడా కలిగింది.

పార్లమెంట్ సభ్యులు, అశోకగజపతిరాజుగారు కూడా విజయనగరంజిల్లాలో ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. సాధారణంగా ఆసుపత్రిలో పొయ్యిద్వారా తల్లీబిడ్డకు అవసరమైన వేడినీటిని మరగపెట్టుకుంటారు. అలాంటి అవసరం లేకుండా అశోకగజపతిరాజుగారు తమ ఎం.పి లాడ్స్ నిధులద్వారా ఆసుపత్రుల్లో సోలార్ సౌకర్యాన్ని కల్పించారు. కాబట్టి ఇటువంటి ఎంతోమంది దాతలవల్ల కూడా ఆసుపత్రుల్లో ఎన్నో సౌకర్యాలను మనం కల్పించుకోవచ్చు.

ఆసుపత్రులంటే దేవాలయాల వంటివి. ఆసుపత్రులకు వెళ్ళి బయటికి వస్తే అది పునర్జన్మే. వైద్యులు దేవుళ్ళతో సమానం. కాబట్టి అటువంటి వైద్యుల గురించి కూడా మనం ఒకసారి ఆలోచన చేయాలి. వాళ్ళెందుకు ఆసుపత్రులలో ఉండలేకపోతున్నారు, ఆసుపత్రులకు రాలేకపోతున్నారనే విషయాన్ని కూడా మనం అధ్యయనం చేయాల్సిన అవసరముంది. అసలు వైద్యంలో సీటు లభించడమే చాలా కష్టమైన కార్యక్రమం. అలా సీటు లభించిన తరువాతకూడా నిరంతరమూ ఎంతో కష్టపడితే తప్ప ఆ కోర్సును పూర్తిచెయ్యలేరు. అదేవిధంగా ఆ కోర్సు పూర్తిచేశాక మళ్ళీ పి.జి చెయ్యాలంటే కూడా చాలా కష్టమైన పని. ఇంత ఖర్చుపెట్టుకుని, కష్టపడి వాళ్ళు వైద్య వృత్తిలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం నుంచి సపోర్టు లేకపోవడం, వారికున్న ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులవల్ల వారు ఆదాయం చాలాకపోవడంతో ప్రైవేటు ప్రాక్టీసుపట్ల ఆకర్షితులై, వీలైతే ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకుని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళే పరిస్థితి వస్తోంది. దీనికి కారణాలను ఆలోచించి పరిష్కరించాలి. ముఖ్యంగా వైద్యవిద్యకు అయ్యే ఖర్చును తగ్గించి, సీట్లను పెంచి, అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏవరైనా ఒక రోగి ఫలానా వైద్యుడు కావాలంటే వారిని పిలిపించి వైద్యం చేయించి ఆ వైద్యునికి మనం పేమెంట్ ఇచ్చే విధానాన్ని ఏర్పాటుచేయాలి. ఈరోజు 13 జిల్లాలలోని ప్రధాన ఆసుపత్రులకు సంబంధించి బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా పేమెంట్ ఇచ్చి, మౌలికసౌకర్యాలు కల్పిస్తే, తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రులను అందరూ ఉపయోగించుకుంటారు.

నేను చాలా పెద్ద ప్రైవేటు ఆసుపత్రులను, కార్పొరేట్ ఆసుపత్రులను చూశాను. ఆ ఆసుపత్రులకు అనుబంధంగా నర్సింగ్ శిక్షణా కేంద్రాలను, ఇతరత్రా కోర్సులను పెట్టుకోవడం వల్ల అదనంగా డబ్బులు ఇవ్వకుండానే శిక్షణ పొందిన వారిని ఉపయోగించుకునే పరిస్థితి కలుగుతోంది. కానీ మన ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ పరిస్థితిలేదు. కాబట్టి దయచేసి అన్ని జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లోకూడా వైద్య కళాశాల, బోధన కళాశాల, నర్సింగ్ కళాశాలలు, పాఠశాలలను ఏర్పాటు చేసినట్లయితే ఎక్కువమంది శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది, టీచింగ్ డాక్టర్స్ ఉంటారు. 13 జిల్లాల్లో 13 కేంద్రాలను నడపడం పెద్ద కష్టంకాదు. కాబట్టి వాటిని ఏర్పాటుచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా ఉద్యోగులు హెల్త్‌కార్డులను తీసుకెళ్ళి వైద్యం చేయించుకోవాలని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్తే చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ఇబ్బందులను తొలగించడానికి అనేకసార్లు మంత్రిగారు సమీక్షలు నిర్వహించారు. అది ఒక కొలిక్కి వస్తోందని భావిస్తున్నాను. దానికి ఒక్కటే ఒక్క గ్యాప్ ఉంది. మన ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీకి, వాళ్ళకి అయ్యే ప్యాకేజీకి అక్కడ మ్యాచింగ్ కుదరక వాళ్ళు తిరస్కరిస్తున్నారు. దానికి సున్నితమైన వయా మీడియా ఏర్పాటుచేసి హెల్త్‌కార్డు అన్నప్పుడు ఆ కార్డు పట్టుకుని మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రంలోని ఆసుపత్రులతో కూడా టై అప్ అయ్యి ఎక్కడికెళ్ళినా కార్డు ఉపయోగపడ్తుందనే నమ్మకం కల్పిస్తే తప్పనిసరిగా మంచి ఫలితాలు వస్తాయి.

మ.01.40

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ హెల్త్‌కార్డులు అమలులోకి రాలేదు. తెల్లరేషన్ కార్డు ఉన్నవారికి ఆరోగ్యశ్రీ ఉంటే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందుతుంది. అయితే, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు 010హెడ్ ఆఫ్ ఎకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వడంవల్ల వారికి తెల్లరేషన్ కార్డులు మరియు హెల్త్ కార్డులు రెండూ లేవు. వాళ్లు దానికి పనికి రావడం లేదు, దీనికి పనికి

రావట్లేదు. కానీ జబ్బులు మాత్రం తారతమ్యం లేకుండా అందరికీ వస్తాయి. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అంతేగాకుండా, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో కంటి ఆసుపత్రులు లేవు. అక్కడ ఉద్యోగులు కంటి ఆపరేషన్ల కోసం విశాఖపట్నం వెళ్లక తప్పడం లేదు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద చికిత్స పొందాలంటే ఆ ఆసుపత్రిలో తప్పనిసరిగా 50 పడకలు ఉండాలని రూల్‌లో పెట్టడం వల్ల, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలలోని కంటి ఆసుపత్రుల్లో మంచి పరికరాలు, సదుపాయాలు, వైద్యులు ఉన్నప్పటికీ కూడా ఆ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రి కాకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ పథకం వారికి వర్తించడం లేదు. కనుక వారు విశాఖపట్నం వెళ్ళి వైద్యం చేయించుకోవలసి వస్తోంది. కంటి ఆసుపత్రులలో 50 పడకలతో పని లేదు, కనీసం 25 పడకలు ఉన్నా సరిపోతుంది. కాబట్టి, 50 పడకల నిబంధనను తీసేసి, 25 పడకలు పెడితే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు. ఆ ఆసుపత్రిలో పడకలను తగ్గించి, ఎక్కువ ఎక్విప్‌మెంట్ ఉండాలన్న నిబంధనను కనుక పెట్టినట్లయితే, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లోని ఉద్యోగులకు కూడా ఆరోగ్యశ్రీని అమలు చేయడానికి ఉపయోగపడుతుంది. లేకపోతే ఉద్యోగులు కంటి ఆపరేషన్లు చేయించుకోవాలంటే దూరాభారం కావడం వల్ల అనేక వ్యయప్రయాసలు పడుతున్నారు. ఇచ్ఛాపురం నుండి విశాఖపట్నం దాకా వెళ్లాలంటే సుమారు 250 నుంచి 300 కి.మీల దూరం ప్రయాణించవలసి వస్తోంది. నేను ఈ విషయమై గతంలో కూడా కొన్ని రిప్రజెంటేషన్లు ఇచ్చాను. ఈ డెంటల్, కంటికి సంబంధించిన అంశాలలో ఎక్కువ శాతం నిధులు దుర్వినియోగమవుతున్నాయని మంత్రిగారు కూడా చెప్పడం జరిగింది. అలా జరుగకుండా ఉండేందుకు ఏం చేయాలో చెబితే మేము కూడా ప్రభుత్వానికి సహకరిస్తాము. దీనిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలని తమ ద్వారా కోరుతున్నాను. తెలంగాణా రాష్ట్రం మన రాష్ట్రం నుంచి విడిపోయిన తరువాత మనం కొత్త సాఫ్ట్‌వేర్‌ని అప్‌లోడ్ చేస్తున్నాము. కాబట్టి అది చేసేప్పుడు ఈ కంటి ఆసుపత్రులకు కూడా ఈ పడకల విషయంలో మినహాయింపు ఇవ్వవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం పాఠశాలలలో విద్యార్థులకు ఎఎన్‌ఎమ్స్ వచ్చి ఉచితంగా వైద్యపరీక్షలు చేస్తున్నారు. కానీ, అనుకున్న స్థాయిలో అన్ని పరీక్షలు జరుగడం లేదు. ఆరోగ్యమిత్రులు ఎలాగైతే ఉన్నారో, అదేవిధంగా విద్యార్థులకోసం కూడా విద్యా ఆరోగ్యమిత్రులని లేదా ఆరోగ్య విద్యా మిత్రులని ప్రభుత్వం ఏదో ఒక పేరు పెట్టి, ప్రతి పంచాయితీకి కూడా ఒక వైద్యుణ్ణి ప్రభుత్వం నియమించవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రాల నుండి ఎటువంటి పౌష్టికాహారం అందుతుంది? వాళ్లకి బ్లడ్ లెవల్స్ ఏవిధంగా ఉన్నాయి? వాళ్ళు ఏమైనా తెలియని జబ్బులతో బాధపడుతున్నారా అనేది తెలుసుకుని వాళ్లను గైడ్ చేసేందుకు ఒక వైద్యుణ్ణి ఏర్పాటు చేస్తే, వారికి మంచి చేసినట్లు అవుతుంది.

అదేవిధంగా, ఆర్.ఓ.ఎం స్కీము కింద దాదాపు 14 సంవత్సరముల వయస్సు లోపు ఉన్న చిన్నారులకు ఎన్ని లక్షలైనా ఖర్చు పెట్టి గ్రహణం, కంటి సమస్యలు, గొంతు సమస్యలకు సంబంధించి ప్రభుత్వం ఆపరేషన్‌లు చేయిస్తుంటుంది. కానీ, వారిని గుర్తించడంలో, ప్రచారంలో కూడా లోటు ఉంది. ఈ విషయంలో విద్యా ఆరోగ్యమిత్రులను పెట్టినట్లయితే తప్పనిసరిగా విద్యార్థులకు మంచి జరిగి, మంచి ఫలితాలు వస్తాయి. రేపు సమాజానికి ఆరోగ్యకరమైన మానవ వనరు దొరుకుతుంది. కాబట్టి, ఆ రకంగా చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. క్యాన్సర్‌కి సంబంధించి మహిళలే ఎక్కువగా చనిపోతున్నారని మా అక్క శ్రీమతి పమిడి శమంతకమణి గారు చెప్పడం జరిగింది. ఈ వాతావరణం మార్పులవల్ల, కలుషిత ఆహారం వల్ల చాలామంది ప్రజలు సుమారు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య

అనేక రకాలుగా మరణిస్తున్నారు. క్యాన్సర్‌కు చికిత్స చేసే వైద్యుణ్ణి అడిగితే మాత్రం, క్యాన్సర్‌కి చికిత్స తీసుకోవడం వల్ల ఒక మూడు సంవత్సరాల పాటు వారు చనిపోకుండా మరికొంతకాలం పొడిగించుకోవచ్చు గానీ, మరణం తప్పదు. క్యాన్సర్‌కి క్యూర్ లేదని వారు చెబుతున్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందాక మనం ఎన్నో రుగ్మతులను రూపుమాపగలిగాము. అందువలన ఈ క్యాన్సర్‌పైన ప్రత్యేకంగా పరిశోధన చేయడానికి నిధులు కేటాయించి, క్యాన్సర్ బారిన పడినా కూడా దానిని జయించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేగాకుండా, ప్రజలలో ఇందుకు సంబంధించిన అవగాహనను కూడా కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు మరణాల రేటు తీసుకున్నట్లయితే ప్రతి ఒక్కరూ కూడా చివర్లోనో, మధ్యలోనో క్యాన్సర్ వల్ల చనిపోతున్నారు. పొగ త్రాగడం, మద్యం త్రాగడం అలవాటు లేని వారు కూడా క్యాన్సర్ వల్ల చనిపోయే సందర్భాలు చాలా వస్తున్నాయి. గౌరవ మంత్రిగారు డా. కామినేని శ్రీనివాస్ గారు ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారి సహకారంతో వారు ఇవన్నీ చేస్తారన్న నమ్మకంతో, వారి దృష్టిలో ఇవన్నీ పెడితే మన సమాజానికి మంచి జరుగుతుందని మనవి చేసుకుంటూ నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వర రావు(స్థానిక సంస్థలు – విజయనగరం) : అధ్యక్షా, మూడు రోజుల నుంచి కూడా ఒక మంచి విషయంపై చర్చ జరుగుతుంది. ఇప్పటి వరకు మాట్లాడిన సభ్యులందరూ కూడా చాలా మంచి విషయాలు చెప్పడం జరిగింది. అయితే, అందరూ కూడా ఒక కామన్ పాయింట్ చెప్పారు. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులలో ప్రతి భారతీయ పౌరుడికి మంచి ఆరోగ్యాన్ని పొందే హక్కు ఉంది. పౌష్టికాహారం పొందే హక్కు కూడా ఉంది. అయితే, అలా అందిచాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో ప్రైమరీహెల్త్ కేర్ చాలా అధ్వాన్నంగా ఉంది. It is a myth. తాలూకా స్థాయి, మండల స్థాయిలో తప్పితే మిగతా వాళ్లందరూ కూడా సంచారవైద్యుల మీద ఆధారపడవలసిన పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని మనం ఖచ్చితంగా అధిగమించాల్సి ఉంది. దీన్ని ముఖ్యమైన అంశంగా తీసుకుని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అభివృద్ధి అంటే జిడిపి అనే కాకుండా, మానవాభివృద్ధి సూచికగా దీనిని తీసుకుని, హ్యాపీనెస్ ఇండెక్స్‌ని తీసుకుని అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నారు. 7మిషన్లు, 5 గ్రిడ్‌లు, 5 క్యాంపైన్ మోడ్‌లో inclusive growth కావాలని, sustainable and comprehensive development కావాలని. సోషల్ ఫ్యాక్టర్స్ అన్నింటిలో కూడా హెల్త్ ఫ్యాక్టర్ చాలా ముఖ్యమైనది. దానికి బడ్జెటులో ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, ఎక్కువ నిధులను కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, ఎంత మంది చెప్పినా కూడా మన గౌరవ మంత్రిగారు, మామూలుగా అయితే, కొంచెం ఎకనామిక్ పొటెన్షియాలటీ ఉన్నవాళ్లే కార్పోరేట్ వైద్యానికి వెళుతుంటే ఆయన మాత్రం కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలోనే సర్జరీ చేయించుకుని నేనున్నానని ఖచ్చితంగా చెప్పారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వంలో విమానయాన శాఖ మంత్రి శ్రీ అశోక్ గజపతి రాజు గారు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలోనే సర్జరీ చేయించుకున్నారు. ఈ విధంగా గౌరవ మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళి వైద్యం చేయించుకోవడం వల్ల ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రులపైన మరింత నమ్మకం పెరగడానికి దోహదం చేసిన వారు అయ్యారు. Definitely, these are the models and examples of the Society. ఈ విధంగా ప్రభుత్వం ఒక పాజిటివ్ వేలో వెళుతున్నప్పుడు నేషనల్ యావరేజ్‌ని కానీ, ఐ.ఎం.ఆర్. తీసుకున్నా అది 39 శాతం ఉంటే, నేషనల్ యావరేజ్ 40 శాతం వరకు ఉంది. అలాగే ఎం.ఎం.ఆర్ 92 శాతం ఉంటే నేషనల్ యావరేజ్ 167 శాతంగా ఉంది. ఈ అంశాలన్నీ కూడా 2011–12వ సంవత్సరానికి సంబంధించినవి. ప్రస్తుతం ఈ రెండు సంవత్సరాలలో ప్రభుత్వం తీసుకున్న కొన్ని చర్యల వలన ఇది

గణనీయంగా తగ్గే పరిస్థితి ఉంది. అంతేగాకుండా, వీటికి కమ్యూనిటీ ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా ఉండాలి. ప్రజలలో ఆరోగ్యానికి సంబంధించిన అవగాహనను తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

అదేవిధంగా, గౌరవ ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రిగారు స్వచ్ఛభారత్ అని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాలను తీసుకువచ్చినా ప్రజలు open defecation చేస్తున్నారు. It is a shame on our part. మనం ఇంకా ఇందులోనే ఉన్నామంటే, uncivilized society లోఉన్నట్లుగా ఉంటుంది. దానిని ఎలిమినేట్ చేయాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈ అంశాలకు సంబంధించి మనం ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారిని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగారిని, ప్రధానమంత్రిగారిని అభినందించాలి. We have to appreciate them, cutting across all political parties. ఎందుకంటే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇన్ని జనరేషన్స్ వచ్చాయి. ఓపెన్ డెఫికేషన్‌ని ఛాలెంజింగ్ గా తీసుకుని తప్పకుండా ఎలిమినేట్ చేయాలి. ఎన్నో ప్రాంతాలలోని ప్రజల వ్యాధులకు కారణం ముఖ్యంగా అక్కడ ఉన్న గాలి, నీరు కలుషితమవడమే. వాటన్నింటి నుంచి బయటకు వస్తున్నామంటే, it is a great forward move. చిన్న పిల్లలకు హ్యాండ్ శానిటైజేషన్ కూడా స్కూల్‌లో చెబుతున్నారు. అది చాలా ముఖ్యమైన విషయం. హ్యాండ్ శానిటైజేషన్ దగ్గర నుంచి స్క్రీనింగ్ వంటివి జరుగుతున్నాయి. ఎన్.టి.ఆర్ వైద్య సేవ గాని, 102 కాల్‌సెంటర్లు వంటివి ప్రజల దగ్గరకు తీసుకురావడం వల్ల వైద్య సేవలు బాగా అభివృద్ధి చెందాయి. ఇంతకు ముందు ఇన్ని రెవల్యూషనరీ స్టెప్స్ ఏ ప్రభుత్వం తీసుకోలేదు. People are also happy and services are extending to the people. But, at the same time, the remedy is worse than the disease. అంతేగాకుండా, ఆసుపత్రులకు సంబంధించి ఈ ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని అందించడంలో కూడా మరింతగా ముందుకు వెళుతోంది. కానీ, హెల్త్ సర్వీసెస్ అందుకోవడంలో మాత్రం people those who are deprived of those services who are economically and socially backward. అటువంటి వారిలో అవేర్‌నెస్ తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, హెల్త్ అవేర్‌నెస్ ఈ రోజున ఇక్కడ ఎంతమందికి ఉందంటే, ఈ అంశంపై సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు కూడా చెప్పారు. మనకు మనం వచ్చిన దానిని ఐడెంటిఫై చేసుకోవడంలో కూడా మనకు మనం we are all unable to identify that. అందుచేత మనం అందరం హెల్త్ అవేర్‌నెస్‌ను ఎక్కువ చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా, ఈ రోజు మా జిల్లాలో చూసినట్లయితే, ఒక ఆసుపత్రిలో ఆరుగురు డాక్టర్లు ఉండవలసిన అవసరం ఉంటే, ఆ ఆరుగురు లేరు. డెప్యుటేషన్ మీద ఒక డాక్టరు ఉన్నారు. గుమ్మలక్ష్మీపురంలో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది. There should be six Doctors. అక్కడ ఒక్క డాక్టరు కూడా లేరు. కేవలం ఒక డాక్టరు మాత్రమే ఉన్నారు. వాళ్ళు కూడా డెప్యుటేషన్ మీద ఉన్నారు. ఈ గుమ్మలక్ష్మీపురం అనేది ట్రైబల్ ఏరియా. అక్కడ ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది. ఇటువంటి పరిస్థితులలో what can we imagine? అటువంటి పరిస్థితుల్లో వాళ్ళు అక్కడ నుంచి పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి రావాలంటే, all the way they have to travel 60 to 70 K.M. మనకు ఎన్ని 108 వాహనాలు ఉన్నా, అది ఆ ప్రాంతంలో ఎక్కడో ఒకటి ఉంటుంది. అందుచేత, ఈ ఏరియాలో ఖచ్చితంగా Government should take drastic steps.

అదేవిధంగా, గౌరవ సభ్యులందరూ మాట్లాడినట్లుగా, డాక్టర్సుకు అకౌంటబులిటీ పెంచేందుకు, బయోమెట్రిక్స్ పెట్టారు. అవి పెట్టడం వలన ఉ.9.00 గంటలకు పెడితే, they are coming to the

Hospital at 9-00 a.m and by 9-15 a.m. itself they are going out of the Hospital. మళ్ళా మ.12.00గం.లకు పెట్టారు. మళ్ళీ మ.12.00 గంటలకు ప్రెస్ చేస్తున్నారు. Again they are coming out by 12-15 p.m. I appreciate that the Government is taking steps in that direction. ఇంతకు ముందు అది కూడా లేదు. ఇప్పుడు ఉంది. అయితే, ప్రభుత్వం వాటిని కూడా చెక్‌చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. At the same, the Government should also concentrate on running parallel Hospitals by the Doctors. The Doctors are developing their own Hospitals if, any patient comes to the Hospital they are suggesting the patients that in a particular Hospital the treatment would be given excellent. అక్కడ సర్వీసులు బాగుంటాయని చెప్పే పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. So, all these things need to be rectified. ఇవన్నీ చెక్ చేయలేనప్పుడు, ఇవన్నీ పెట్టినప్పుడు మనం ఎన్ని ఇన్నోవేటివ్ స్టెప్స్ తీసుకున్నా, ఖచ్చితంగా అది దానికి myth గానే ఉంటుంది. దానికి మళ్ళా ఆ సర్వీసెస్ అందకుండా ఉంటాయి. కాబట్టి, ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటే, ఖచ్చితంగా ఇప్పుడు మనం ఏ మిషన్‌లో అయితే వెళుతున్నామో, వాటిని ఫుల్‌ఫిల్ చేసి, ఖచ్చితంగా ఒక egalitarian society లో happiness ఏదైతే అనుకున్నామో, దానిని ఖచ్చితంగా ఈ ప్రభుత్వం చేయడానికి చిత్తశుద్ధితో ఉందని అనుకుంటున్నాను. గౌరవ మంత్రివర్యులు ఈ విషయాలపైన కూడా మరిన్ని చర్యలు తీసుకుంటే బావుంటుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను, థాంక్యూ, జైహింద్.

శ్రీ కలిదిండి రవికిరణ్ వర్మ(పట్టభద్రుల నియోజకవర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, మన ఇండియన్ మెడికల్ సిస్టమ్‌కు సంబంధించి చూస్తే, బయట యూరోపియన్ కంట్రీస్‌లో ఎంత డిమాండ్ ఉన్నా, మన దగ్గర ఉన్న మెడికల్ కళాశాలల్లో షార్టేజ్ ఉండడం అనేది వాస్తవం. కానీ, మనకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో మనం ఎన్ని యుజిసి స్కేల్స్ ఇచ్చినా, డాక్టర్సులో షార్టేజి ఉంటుంది. ఎందుకంటే, ఈ రోజున బి.టెక్ పూర్తి చేసిన గ్రాడ్యుయేట్లు అయిన ఉద్యోగస్తులు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం తప్ప క్రిందస్థాయికి, అంటే, కాకినాడ టు–టైర్‌లో కూడా పనిచేయడం లేదు. అటువంటప్పుడు డాక్టర్లు పనిచేస్తారనుకోవడం పొరపాటు. ఆ దిశగా మనం ఆలోచించుకుని ఒక ప్లాన్ తయారుచేసుకుంటే, అది చాలా లాంగ్ టర్మ్ గోల్. మనం చాలా ఇబ్బందులు పడతాము. దీనికి సంబంధించి రీఫార్మ్స్‌లో మనకు అన్ని జిల్లాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఉన్నాయి. ఒక పశ్చిమ గోదావరి జిలాల్లో తప్ప. విజయనగరం జిల్లాలో కూడా ఉంటే బావుంటుంది.

మన దగ్గర ఉన్న వైద్య కళాశాలల్లో మంచి క్లినికల్ లేబొరెటరీలు, ఎక్విప్‌మెంట్లు కూడా ఉన్నాయి. అయితే, ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో 100, 120, 150 సీట్ల వరకు ఉన్నాయి. దీనిని ఎన్‌హాన్స్ చేసిన సీట్లు ఎక్కడైతే ఉన్నాయో, సపోజ్ రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడలో దాదాపు 200 సీట్ల వరకు ఉన్నాయి. ఆ 200 సీట్లను 250గా చేసేటప్పుడు మాత్రం అధ్యక్షా, నేను ఇది కేవలం ఉదాహరణగా మాత్రమే చెపుతున్నాను సార్. అదనంగా ఉన్న ఆ 50 సీట్లకు సంబంధించి ఆ 50 సీట్లు ఆ జిల్లాలోని పిహెచ్‌సిలలో పనిచేసేట్లు కనుక, ఒక రూల్ ఆఫ్ రిజర్వేషన్ తీసుకువచ్చి, 10 శాతమో, 20 శాతమో పెడితే బావుంటుంది. అంటే, నేను చెప్పేది కేవలం క్రొత్త వాటికి సంబంధించి మాత్రమే. పాతవాటిని నేను డిస్టర్బ్ చేయడం లేదు. ఏవైతే ఎగ్జిస్టింగ్ 200 సీట్లు ఉన్నాయో, కేవలం ఆ సీట్లే కాకుండా, additional intake కు వెళ్ళి, 25 శాతం మేర రిజర్వేషన్ తీసుకువచ్చి, ఆ జిల్లాలోనే ఖచ్చితంగా వీరు పనిచేయాలనే ఒక బాండింగ్ పెడితే, మినిమమ్ పిహెచ్‌సిలలో వర్క్‌ఫోర్స్ పెంచేట్లుగా కనీసం 2 లేక 3 సంవత్సరాలు పనిచేయాలని బాండ్ పెడితే, ఖచ్చితంగా మెడికల్ డిమాండ్ ఉంది కాబట్టి మంచి ఫలితాలు వస్తాయి. తద్వారా ఆసుపత్రులలో

ఎక్కువమంది డాక్టర్లు ఉండడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే, దాదాపు లక్ష మంది వరకు ఎంసెట్ పరీక్షలు వ్రాస్తున్నారు కానీ, వచ్చేది చాలా తక్కువగా ఉంది.

అలాగే, ఎం.డి., ఎం.ఎస్‌కు సంబంధించి అంటే, జనరల్ మెడిసిన్ సర్జరీ, ఎం.ఎస్‌లో కూడా ఈ విధానాన్ని పాటించాలి. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఉన్న ఎం.డి, ఎం.ఎస్ సీట్లకు సంబంధించి ఎన్‌హాన్స్ చేసిన దానిలో కూడా స్పెషల్ రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కొన్ని పిహెచ్‌సిలలో పనిచేస్తే రిజర్వేషన్లు ఉన్నాయి. వాటికి సంబంధించిన రిజర్వేషన్లను పిహెచ్‌సిలలో, సిహెచ్‌సిలలో కూడా వర్క్‌ఫోర్సును పెంచడానికి అవకాశం ఉంటుంది.

అలాగే, ఏరియా ఆసుపత్రులలో కూడా చాలా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సూపర్ స్పెషాలిటీ కోర్సులు డిఎంఎంసిహెచ్ లేవు సార్. దానికి సంబంధించిన కోర్సులు ప్రారంభిస్తే, అక్కడ ఉన్న గవర్నమెంట్ మెడికల్ కళాశాలల్లో కూడా ప్రాబ్లమ్స్ తగ్గుతాయి. ఎందుకంటే, DMMCH కూడా కొన్ని చోట్ల సరిగ్గా రన్ అవక, కార్పొరేట్ ఆసుపత్రులకు వెళుతున్నారు. అక్కడ అన్ని మెడికల్ కళాశాలల్లో చూస్తే, మనకు బైఫర్‌కేట్ అయిన తరువాత చూస్తే చాలామంది నిమ్స్‌కు వచ్చేవారు. ఇప్పుడు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో అన్ని చోట్లా డిఎం ఎంసిహెచ్ కోర్సులతో బాటు, అన్ని సూపర్ స్పెషాలిటీలను కూడా రన్ చేస్తే, ఆ వర్క్‌ఫోర్స్‌ను కూడా మనం ఏరియా ఆసుపత్రుల వరకు మనం ఉపయోగించుకోగలిగితే, ఖచ్చితంగా మనం within a short span ఎక్కువ ఎక్స్‌పెండిచర్ అవకుండా మంచి రీఫార్మ్స్ క్రియేట్ చేయవచ్చని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ మంత్రిగారి సజెషన్ ఇవ్వదలచుకున్నాను.

ఈ మధ్య కలెక్టరు గారు తూర్పు గోదావరి జిల్లాలో ఒక మీటింగ్ పెట్టారు. DM & HO వైద్య విధాన పరిషత్ అంటే, ఇక్కడ వైద్య విధాన పరిషత్‌లోడాక్టర్లు ఉన్నారు. డిఎం అండ్ హెచ్‌ఓకు కావలసినది ఏమిటంటే, అక్కడ పనిచేయడానికి వీళ్ళు ఇష్టపడడం లేదు. అలాగే, ఒకచోట ఎక్విప్‌మెంట్ ఉంది. మరొకచోట టెక్నీషియన్ ఉన్నాడు. ఇక్కడేమో డాక్టర్ ఫుల్‌ఫ్లెడ్జిగా పనిచేస్తుంటే, ఆయన నాకు వర్క్‌ఫోర్స్ కావాలంటే, అక్కడ ఎక్స్‌రే మిషన్ ఉంది కానీ, టెక్నీషియన్ వేరేచోట ఉన్నాడు. ఈ ట్రాన్స్‌ఫరబుల్ డేటాను మనం తక్షణమే కొంతవరకు అయినా, ప్రతి ఆసుపత్రిలో మనకున్న ఎగ్జిస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో, రీఫార్మ్స్‌తో జిల్లాల వారీగా ఒక మీటింగును పెట్టినట్లయితే, ఖచ్చితంగా 15, 20 శాతం వరకు ఆసుపత్రులను మనం ఇంప్రూవ్ చేయవచ్చు సార్.

అధ్యక్షా, ఎందుకంటే, మా తూర్పుగోదావరి జిల్లాలోనే కొంతమంది డాక్టర్లు మెటర్నటీ లీవ్ మీద వెళుతున్నారు. వైద్య విధాన పరిషత్ వారు డిఎంహెచ్‌ఓకు, డిఎంహెచ్ ఓ వాళ్ళు వైద్యవిధాన పరిషత్‌కు రామని అంటారు. ఈ రెండు డిపార్టుమెంట్లను జిల్లాల వారీగా కలెక్టర్లకో, లేక ప్రస్తుతం ఉన్న డిఎంహెచ్‌ఓకు అయినా కొంత పవర్ ఇచ్చి, ఎక్కడ షార్టేజి ఉంటే, అక్కడ పనిచేయాలని చెపితే, ఖచ్చితంగా షార్ట్‌పాల్ ఏదైతే ఉందో, ఖచ్చితంగా దానిని తక్షణమే మనం ఓవర్‌కం చేయడానికి వీలు ఉంటుంది.

అదేవిధంగా, ఆరోగ్యశ్రీ, రివాల్వింగ్ ఫండ్ ఏదైతే ఉందో, వాటిని ఏరియా ఆసుపత్రులకు ఇస్తున్నారో, వాటి యొక్క శాతాన్ని కూడా పెంచినట్లయితే, ఖచ్చితంగా వారికి వచ్చే చిన్న చిన్న ఇండెంట్ ఏదైతే ఉందో, వాటిని సూపరింటెండెండ్ లెవెల్లో ఒక కమిటీ వేస్తే, అంటే, కేవలం సూపరింటెండెంట్ అనే కాదు, వీటికి ఒక కమిటీని వేయడం ద్వారా ఆ చిన్న చిన్న రీఫార్మ్స్‌ను కూడా మనం క్రియేట్ చేయగలిగితే, తక్షణమే మనం కొన్ని కొన్ని shortfalls కవర్ చేయవచ్చని తమ ద్వారా తెలియజేసుకుంటున్నాను. మంత్రిగారు

అధికారంలోకి వచ్చిన తరువాత మా అమలాపురంలోని ఆసుపత్రిలో ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌తో దాదాపు 120 మంది ఓ.పి. ఉండేవారు. ఈరోజున నలుగురు స్పెషలిస్టులతోటి, దాదాపు 550 సభ్యులు within a span of one year అయిందంటే, ఆ క్రెడిట్ మంత్రిగారికే దక్కుతుంది. ఎందుకంటే, అంత ఇనీషియేట్ చేయడం వలనే అయింది. ఎందుకంటే, వీరందరూ రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడకు వెళ్ళే వారు. అలాగే, ఈ పిహెచ్‌సీలు కూడా అలా ఇనీషియేట్ చేస్తే, ఖచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని, అటువంటి మార్పులు చేసినందుకు ఈ సందర్భంగా మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకు ఈ సందర్భంగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.డి. జనార్ధన్(నామినేటెడ్): అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది చాలా ప్రధానమైనటువంటి సమస్య గల అంశం. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు అన్నారు. అందువల్ల ఇంతటి ప్రధానమైన అంశం చర్చించేటప్పుడు ముందు రోగం రాకుండానే preventive measures should be taken. Because, “prevention is better than cure.” అందుకోసం అనారోగ్యం వచ్చిన తరువాత, లక్షల, కోట్ల రూపాయలు వెచ్చించేకంటే, ప్రభుత్వం ప్రివెన్షన్ మీద శ్రద్ధ తీసుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఏ ఆసుపత్రికి అయినా వెళ్ళండి, అక్కడ కుప్పలు తెప్పలుగా జనం ఉంటున్నారు. చాలా రష్‌గా ఉంటోంది. అక్కడ ఎన్ని సమస్యలు ఉన్నాయో, మంత్రిగారు కానీ, డిపార్టుమెంటు వారు కానీ బాధ్యతాయుతమైన అధికార యంత్రాంగం అంతా కూడా తప్పనిసరిగా తరచూ ఆసుపత్రులన్నీ విజిట్స్ చేస్తూ ఉండాలి. అలా చేస్తూ ఉంటే, అక్కడ సమస్యలు తెలుస్తూ ఉంటాయి. వాటిని పరిశీలించి, పరిష్కరించడానికి వీలవుతుంది. అంతేగాకుండా, ఇప్పుడు ప్రివెన్షన్ చేయాలంటే, ప్రధానంగా చాలామంది సభ్యులు చెప్పారు. నేను కొన్ని విషయాలకే పరిమితమవుతాను. ఇప్పుడే అధ్యక్షుల వారు కూడా చెప్పారు.

అవి ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్‌కు సంబంధించి. మనం త్రాగే నీరు వలన చాలా జబ్బులు వస్తున్నాయి. మనకు స్వతంత్ర్యం వచ్చి దాదాపు 67 సంవత్సరములు అయింది. చాలా ప్రభుత్వాలు వచ్చాయి. చాలా మంది ప్రజల కోసమే పరిపాలన చేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు పరిశుద్ధమైన నీటిని అందజేయలేకపోయారంటే, ఇది చాలా నామోషీకరమైనటువంటి మాట. దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అలాగే, ఎయిర్ పొల్యూషన్ కూడా. ఇప్పుడు వెహికల్ పొల్యూషన్ మొదలైనవి ఈ కోవ క్రిందకు వస్తాయి. వాటి వలన కూడా ఎక్కువ జబ్బులు వస్తున్నాయి. వీటికి కూడా ఖచ్చితమైన నిబంధనలు పెట్టాలి. కొన్ని కొన్ని వాహనాలు వెడుతూ ఉంటే, ఆ పొగ గొట్టం కొట్టినట్లు కనపడుతుంది. మరి నిఘా విభాగం, సూపర్‌వైజర్లు, ఇతర అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పుడు ఏ విధంగా అయితే, ఓవర్ స్పీడ్‌ను కంట్రోల్ చేయడానికి కెమేరాలు అవి పెట్టి, వాళ్ళు ఓవర్ స్పీడ్‌లో వెళితే ఇంటికి కూడా ఏ విధంగా నోటీసులు వస్తున్నాయో, ఆ విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ మొదలైనవి కంట్రోల్ అవుతున్నాయి. అటువంటిది దీనికికూడా ఏదైనా సీరియస్‌గా అటువంటి మెజర్స్‌ను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మ.02.00

అంతేగాకుండా గ్రామసీమల్లో ఉన్నటువంటి ప్రజలకి ఆరోగ్య సంబంధిత విషయాల మీద అవగాహన కల్పించడం ఒకటి. రెండవది, వసతులు కూడా అక్కడ పెంపొందించాలి. మన దగ్గర ఏఎన్ఎంల వ్యవస్థ ఉంది. అలాగే, ఆశా వర్కర్లు కూడా ఉన్నారు. ఈ వ్యవస్థని బలోపేతం చేయాలి. వాటికి సరిపోయినటువంటి వసతులు గ్రామాల్లో కల్పించాలి. మినిమం ఫెసిలిటీస్ ఉండాలి. మినిమం డయోగ్నోసిస్ చేసి, కరెక్టు సూచనలు, సలహాలు ఇచ్చేవిధంగా టైం టు టైం ట్రెయినప్ చేయాలి. అలా చేసినట్లయితే, మనకి చాలా ఉపయోగం ఉంటుంది.

అంతేగాకుండా, ఈ గ్రామల్లోని వాళ్లందరి జనన మరణాలు, ప్రెగ్నెన్సీ వంటి వివరాలన్నీ రిజిస్టర్ చేస్తున్నారని చెబుతున్నారు. దానితోబాటు పేషెంట్స్ యొక్క హెల్త్ ప్రొఫైల్ తయారుచేస్తే బాగుంటుంది. ప్రతి మనిషికీ అన్ని పరీక్షలు చేసి, డయోగ్నోసిస్ కరెక్టుగా చేస్తే సమయానికి మందులు వాడితే ప్రయోజనం ఉంటుంది. క్యాన్సర్‌లాంటి భయంకరమైన వ్యాధులు వస్తున్నాయని ఇప్పటిదాకా చెప్పారు. క్యాన్సర్ వస్తే వాడు క్యాన్సిలేనని చెబుతున్నారు. అలాంటప్పుడు క్యాన్సర్‌లాంటి భయంకరమైన వ్యాధి ఫస్ట్ స్టేజ్‌లో ఉంటే క్యూర్ అవుతుంది. అది వాళ్ల అదృష్టం. ఫస్ట్ స్టేజ్‌లో ఎంతమంది తెలుసుకోగలుగుతున్నారు? అందుకోసం గ్రామ, మండల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆరోగ్య విభాగాలను బాగా స్ట్రెంగ్తెన్ చేయాల్సిన అవసరముంది. ముందే మనం ఈ పరీక్షలన్నీ చేసి, ఒక్కొక్క వ్యక్తికి ముందే వాళ్ల హెల్త్ ప్రొఫైల్స్, హెల్త్ కార్డు ఇస్తే బాగుంటుంది. ఎట్లాగయితే సాయిల్ కార్డ్స్ రైతులకు ఇస్తున్నామో, ప్రతి వ్యక్తికి కూడా హెల్త్ కార్డు ఇవ్వాలని నేను కోరుతున్నాను. వాళ్లకు ఫలా జబ్బు ఉన్నదని ముందే తెలిసినట్లయితే వైద్యం చేయించుకుంటారు.

ఇంకా ముఖ్యమైన విషయమేమంటే మండల కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. కానీ, వాటిల్లో ఎక్విప్‌మెంట్లు సరిగ్గా లేవు. నామ్‌కే వాస్తే ఉన్నాయి. కాబట్టి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎక్విప్‌మెంట్ ఇవ్వాలి. సరిపడినంత మంది సిబ్బందిని నియమించాలి. డాక్టర్లు మస్తుగా చదివి మార్కెట్‌లో ఊరికే కనపడుతున్నారు. వైద్యంలో ఏదో ఒక విధానం పెట్టి సరిపోయినంత మంది డాక్టర్లని అందుబాటులో పెట్టండి. ఊరికొక డాక్టరుని పెట్టినా నష్టం లేదు. అట్లాంటి మెకానిజం ఏదన్నా విప్లవాత్మకంగా తీసుకువస్తే కూడా మంచిది. ఒక్కొక్క ఊర్లో నలుగురైదుగురు ఆర్ఎంపి డాక్టర్లు పనిచేస్తున్నారు. ఊళ్లలో ఎవరైనా డాక్టరు ప్రైవేటు ప్రాక్టీసు పెడితే బ్రహ్మాండంగా సాగుతోంది.

అధ్యక్షా, నాకు తెలిసి వనరులన్నింటిలో మానవ వనరు అత్యంత ప్రధానమైన వనరు. మానవ జాతి ఆరోగ్యంగా ఉంటే అంతకు మించి కావాల్సింది ఏముంది? అభివృద్ధికి కావాల్సింది అదే. దేశంగానీ, రాష్ట్రంగానీ అభివృద్ధి చెందాలంటే మానవ వనరులు అభివృద్ధి చెందాలి. ఈ వనరులు ఆరోగ్యవంతంగా ఉండాలి. ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఎంత పెట్టుబడి పెట్టినా నష్టం లేదు. ఇంకా మాట్లాడితే పూర్తిగా ఉచిత వైద్యం చేసినా నష్టం లేదు. ఈ మార్పు దేశంలో ఎప్పుడో తీసుకురావాల్సింది. ఇప్పుడే కొద్దికొద్దిగా అమలు చేస్తున్నారు.

అధ్యక్షా, నేను ప్రపంచంలో దాదాపు 17 దేశాలు తిరిగి వచ్చాను. మొన్న మీరు ఆప్కో అన్నారు. ఆప్కో కాదు ఆప్కాబ్. ఏపీ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్‌లో పని చేసినప్పుడు, దేశంలో ఫెడరేషన్ ఛైర్మన్‌గా ఉండి అనేక దేశాలకు వెళ్లే అవకాశం నాకు వచ్చింది. నేను ఏ దేశానికి వెళ్లినా రిపోర్టు తెచ్చి ప్రభుత్వానికి ఇచ్చేవాడిని. మన వైద్య శాఖా మంత్రి గారు డాక్టరు కూడా కాబట్టి ఆయనకు స్వయంగా అన్ని విషయాలు తెలుసు. అధ్యక్షా, ఉచిత వైద్యం చాలా దేశాల్లో చేస్తున్నారు. ఫ్రీ మెడికల్ కేర్ అన్నది ఎందుకు చేయాల్సి వస్తోందంటే, ఇప్పుడు సమాజంలో ప్రజలకు వైద్యం భారమైపోయింది. ఆసుపత్రికి వెళ్లాలంటే పొలమో, ఇళ్లో

అమ్మాల్సిన పరిస్థితి ఉంది. పోనీ పొలమో, ఇళ్లో అమ్మే పరిస్థితి ఉంటే ఏమౌతోంది? రాను రాను డెవలప్‌మెంట్ జరిగి పంచవర్ష ప్రణాళికలన్నారు, లక్ష కోట్ల దాకా బడ్జెట్ వెళ్లిపోయింది, మరి ఈ డబ్బంతా ఎక్కడికి పోయింది అధ్యక్షా? పేదవాడి దగ్గరకేమన్నా పోతోందా అనంటే లేదు. అంతరం మాత్రం పెరిగిపోతోంది. అభివృద్ధి వల్ల వచ్చిన సంపదంతా కూడా ధనవంతుల వద్దకు చేరుతోంది. కోటి ఉన్నవాడు రూ.10 కోట్లు సంపాదించడం తేలిక అవుతోంది. రూ.100 సంపాదించే వాడు రూ.150 సంపాదించాలంటే కష్టమౌతోంది. ఇంకా పేదరికం ఎక్కువౌతున్న పరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఇప్పుడు జీతాలిచ్చే విషయంలో ఉన్న అంతరాలను మీరే చూడండి. ప్రభుత్వ రంగంలో గానీ, ప్రైవేటు రంగంలో గానీ మనిషి బ్రతకడానికి మినిమంగా ఏమవసరం? ఎందుకండీ ఇంతింత అంతరాలు? ఒక మనిషికి రూ.6000 ఇచ్చే కంపెనీలు ఉంటే వారు ఎలా బ్రతకాలి? వాడి ఆరోగ్యం మాట ఏమిటి? ఎప్పుడైనా వాడు ఆసుపత్రికి పోతే ఏమైపోతాడు? అట్లా లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. మనమూ చూస్తున్నాం కదా. లక్ష పైన డ్రా చేసే వాళ్లు ఉన్నారు. రెండు, మూడు లక్షలు డ్రా చేసే వాళ్లు ఉన్నారు. మరి వాళ్లకీ కుటుంబం ఉంది, వీళ్లకీ కుటుంబం ఉంది. ఆయనకీ పిల్లలున్నారు, ఈయనకీ పిల్లలున్నారు. ఆయనా మనిషే, ఈయనా మనిషే. కానీ, పేదరికంలో ఉంటారు గనుక వీళ్లకి అనారోగ్యం రావడానికి వాళ్ల కంటే కూడా ఎక్కువ అవకాశముంది. అయితే, ఈ ఆదాయ అంతరాలు తగ్గించడం కోసం మాటలు చెబుతున్నాం, ఉపన్యాసాలు దంచుతున్నామే గానీ, ఆచరణలో ఫలితాలు వచ్చే విధంగా, నిర్ణయాలు తీసుకోవడంలో, అమలు చేయడంలో ప్రభుత్వాలు చేయాల్సినంత చేయడం లేదు. దీని మీద దృష్టి పెట్టాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, తక్కువ ఆదాయ వర్గాల వారికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రభుత్వాలు ఆరోగ్యం విషయంలో, వైద్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఏదేమైనా ఇటీవల కాలంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హెల్త్ కార్డ్స్ ఇచ్చారు. అలాగే, ఇంతకుముందు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉంటే దాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ అని పెట్టి కొన్ని రోగాలు మాత్రమే దాన్లో కవరయ్యేది ఉంటే మన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రివర్యులు డా. కామినేని శ్రీనివాస్‌గారి నాయకత్వంలో చాలా ఫెసిలిటీస్ పెంచారు. ఆ విధంగా పెంచారు గానీ, పెంచింది ఇంకా చాలదు. రాబోయే సంవత్సరానికైనా దీన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే, గ్రామాల్లో ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు గానీ, వాళ్లు ఉండటానికి ఏదైనా వసతి కావాలి. ఉండటానికి ఇళ్లు ఒక భాగం, రెండవది పంచాయతీ కార్యాలయంలో గనుక ఈ ఏఎన్ఎంలకు ఒక రూము కేటాయించినట్లయితే వాళ్లు అక్కడే ఉండి ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడికి వచ్చి పోయే రోగులకు వైద్యసేవలు అందించడానికి ఉంటారు. లేకపోతే ఒక విజిట్ చేసి వెళ్లిపోతున్నారు. ఇంతకుముందు చంద్రబాబు నాయుడు గారు గ్రామ సచివాలయం వ్యవస్థని ప్రవేశపెట్టాలని ఆలోచించారు. ఇప్పుడు ఆ సమయం ఆసన్నమయ్యిందని అనిపిస్తోంది. గ్రామ సచివాలయంలాంటి ఒక వ్యవస్థని ఏర్పాటు చేసి, అసలు గ్రామాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూరితే ప్రభుత్వం చేయాల్సిన పని పైస్థాయిలో పెద్దగా ఉండదు. నిజానికి ఎక్కువ సమస్యలు, ఎక్కువ అవసరాలు, ఎక్కువ ఫలితాలు వచ్చేది గ్రామాల్లోనే. పంచాయతీ సెక్రటరీ అనండి, విఆర్ఓ అనండి, ఏఎన్ఎం అనండి, ఇతరత్రా గ్రామ స్థాయిలో ఉండే అధికారులందరికీ ఒక కార్యాలయాన్ని పెట్టి పకడ్బందీ పాలన అందించినట్లయితే నిజంగా ప్రజలకు ఉపయోగం, సంతోషం కలుగుతుంది. పరిపాలన కూడా అర్థవంతమౌతుంది.

మిస్టర్ ఛైర్మన్: జనార్ధన్ గారూ, పూర్వం గ్రామ చావిడి అని ఉండేది. అక్కడే తహశీల్దారు, అక్కడే సివిల్ సప్లైస్ ఆఫీసరు, అక్కడే ఆర్.ఐ. గారు అందరూ కూర్చునేవారు. గ్రామ చావిడి అంటే సచివాలయం కంటే more than that.

మ.02.10

శ్రీ టి.డి. జనార్ధన్ : ప్రభుత్వం బడ్జెట్‌లో పెడుతున్న ఖర్చులో చూస్తే ఇదేమీ అంత కష్టమైనది కాదు. ఇంతకంటే ఉపయోగకరమైన విషయాలు వేరే ఏమీ లేవు. అందుకని ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొద్దిగా పనితీరును మెరుగుపరుద్దామని ఆసుపత్రి కమిటీలను వేశారు. అయితే, అవి అలంకారప్రాయంగా ఉండటానికి వీలు లేదు. వీటి సమావేశాలకు ఒక షెడ్యూలు డేట్ ఇవ్వండి. కంపల్సరీగా సమావేశమవ్వాలని చెప్పండి. మినిమమ్ అజెండా ఇవ్వండి. తరువాత సమావేశంలో మొదటగా పాత అజెండాపై యాక్షన్ టేకెన్ మీద రెవ్యూ చేయాలని చెప్పండి. యాక్షన్ టేకెన్ అయిన తరువాతనే కొత్త అజెండాకు వెళ్లాలని చెప్పండి. అలంకార ప్రాయంగా కాకుండా, result oriented activity జరగాలి. ఆ విధంగా జరిగేలా అన్ని స్థాయిల ఆసుపత్రులకు ఆదేశాలు ఇవ్వమని నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అప్పుడప్పుడు మంత్రిగారు surprise visits చేస్తే మంచిది. ఇది కింద నుండి అంటే పిహెచ్‌సి నుండి రాష్ట్రస్థాయి వరకూ అన్ని లెవల్స్‌లోనూ జరగాలి. అలా చేస్తే కొద్దోగొప్పో బెటర్ అవుతుంది.

మన రాష్ట్రంలోని BIRRD Hospital చాలా ఉపయోగవంతమైన ఆసుపత్రి. ఈ మధ్య రాష్ట్రంలోని ప్రజలకు మోకాళ్ల జబ్బులు ఎక్కువైపోయాయి. ఈ మధ్యనే మంత్రిగారు ప్రభుత్వాసుపత్రిలో మోకాలు ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. వారిని అభినందించాలి. ప్రభుత్వాసుపత్రుల మీద విశ్వసనీయతను పెంచేందుకు ఆయన తీసుకున్న నిర్ణయం హర్షణీయం. ఇటువంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. తిరుపతిలోని BIRRD Hospital కు ఎంత రద్దీ ఉంటుందంటే అక్కడ ట్రీట్‌మెంట్ చేయించుకోవడానికి 3,4 నెలలకు షెడ్యూలు ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో 2 సంవత్సరాల తరువాత కూడా ఇస్తున్నారు. అక్కడ ఉన్న డా. జగదీశ్ గారు మాత్రం ఏం చేస్తారు? వారు చాలా ఉన్నతంగా సేవలను అందచేస్తున్నారు. కనుక అటువంటి ఆసుపత్రుల సంఖ్య పెంచమని మంత్రిగారిని కోరుతున్నాను. అసలు సర్వే చేయండి. ఏ రోగానికి ఎంతమంది డాక్టర్లు అవసరం? ఏ విభాగానికి డాక్టర్లు ఉన్నారు, దేనికి లేరు అనేది చూసి, లేని చోట డాక్టర్లు ఉండేలా ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఆసుపత్రుల ఫీజు ప్యాట్రన్ కూడా చాలా ముఖ్యమైన అంశం. ముట్టుకుంటే కరెంట్ షాక్ తగిలినట్లుగా ఆసుపత్రులు ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఇష్టం వచ్చినట్లు ఫీజులు నిర్ణయిస్తున్నారు. దీనికేమీ ఒక పద్ధతి అవసరం లేదా? గ్రామంలో చేసినా, మండలంలో, జిల్లాలో లేదా కార్పొరేట్ ఆసుపత్రిలో చేసినా అదే రక్త పరీక్ష, అదే ఎక్స్‌రే, అదే బి.పి., అదే ఈసిజి. మరెందుకు ఆసుపత్రి ఆసుపత్రికి, ఒక్కొక్క స్థాయికి ఈ వేరియేషన్ కనిపిస్తున్నది? నిజానికి 5 పరీక్షలు చేస్తే ఎక్కువ రేటవుతుంది. మరి 500 పరీక్షలు చేస్తే తక్కువ కావాలి కదా. ఎందుకు తక్కువ కావడం లేదు? ఈ విధానాన్ని సీరియస్‌గా ఆలోచించవలసిన సమయం ఆసన్నమయింది. ఏ ప్రభుత్వం కూడా దీనిమీద దృష్టి పెట్టడం లేదు. చేసేటటువంటి సర్వీసులు సమానమైనప్పుడు fee structure విషయంలో కూడా రీజనబుల్‌గా ఉండాలి. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి. ఆసుపత్రుల వాళ్లు వారికి నచ్చిన వారికి ఉచితంగా వైద్యం చేస్తారు. ఏ సిఫారసులు లేనివాళ్లకు మాత్రం ఆస్తులు అమ్మేటటువంటి బిల్లులు వేస్తారు. దీనిపై

మంత్రిగారిని నేను కోరేది ఒకటే. ఫీ స్ట్రక్చర్‌ను సీరియస్‌గా రెవ్యూ చేసి, సులభతరమైన, అందరికీ అందుబాటులో ఉండే విధంగా, పేద, మధ్యతరగతివానికి కూడా కార్పోరేట్ వైద్యం అందించగలిగినప్పుడే ప్రభుత్వాలు సార్థకమవుతాయని నేను మనవి చేస్తున్నాను. వాళ్లదీ ప్రాణమే, వీళ్లదీ ప్రాణమే. కాబట్టి దానిపై దృష్టిపెట్టాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మెడికల్ కాలేజీలలో సీట్లు ఇచ్చేవిషయంలో, ఆసుపత్రులను కాలేజీలకు ఉపయోగించుకునే క్రమంలో క్లినికల్ ఫెసిలిటీలు ఇచ్చేదానిలో ఇంతకుముందు 5 సంవత్సరాలు స్కోప్ ఉండేది. ఇప్పుడు 33 సంవత్సరాలు ఇవ్వమన్నారు. మంచిదే. కార్పోరేట్ ఆసుపత్రులు రావడం మంచిదే కానీ, వాటిల్లో విచ్చలవిడిగా అనుమతులు ఉండరాదు. పేద ప్రజానీకానికి సేవ చేసేవిధంగా ఉండాలి. Cross subsidization, ఉన్నవాడి దగ్గర నుండి లేనివాడికి అందే విధంగా కావలసిన జాగ్రత్తలన్నీ తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. పేద, మధ్య తరగతి వాళ్లకు అందించే సేవల విషయంలో వీలైనంతవరకూ ప్రజలకు మేలు జరిగే విధంగా నిబంధనలను పెట్టి 33 సంవత్సరాలు పెట్టినా ఫరవాలేదు, 34 సంవత్సరాలు ఇచ్చినా నష్టం లేదు. కానీ, ఆ విధానంలో పేదవాడికి కార్పోరేట్ ఆసుపత్రి ఏం చేస్తున్నదనే దానిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. MCI ఇచ్చిన దాంట్లో టర్మినాలజీ కొంచెం తేడా ఉంది. వాళ్లకు ఆసుపత్రులను దఖలు చేస్తున్నట్లుగా ఉన్నది. దానిని మార్చి only clinical facility extend చేయాలి తప్ప వేరే ఏదో మాట అక్కడ ఉన్నది. ఈ విషయమై కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. వీటన్నింటిపై మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రేపు సభ్యులందరితో కూర్చొని మాట్లాడతామని ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. చాలా సంతోషం. ఆ నిర్ణయాలను కూడా నెల రోజులలోపు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మరో ముఖ్యమైన విషయమేమంటే చరిత్ర పుట్టినప్పటి నుండి ఇప్పటివరకూ RMP, PMP లు గ్రామాలలో వైద్యం చేస్తూనే ఉన్నారు. ఆయా ప్రాంతాలలో వచ్చే చిన్న చిన్న జబ్బులకు వీరు వైద్యం చేయడం వల్లనే కొద్దోగొప్పో ప్రజలకు మేలు జరుగుతున్నది. నిజానికి extraordinary గా వైద్యం చేసే RMP, PMP వైద్యులున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : పాత రోజులలో ఉన్నారు.

శ్రీ టి. డి. జనార్థన్ : అప్పుడైనా, ఇప్పుడైనా ఉన్నారు. శాతం తగ్గిందేమో సార్ అంతే. మా చిన్నతనంలో అంటే 1970 ఆ ప్రాంతాలలో మా ఊళ్లో ఒక ఆర్ఎంపి డాక్టరు ఆపరేషన్లు కూడా చేసేసేవారు. అర్హత ఉందా, లేదా అనేది తరువాత మాట. సక్సెస్‌ఫుల్‌గా చేసేవారు. అది తప్పే కావచ్చు కానీ, అందులో కూడా కొంత ఎఫిషియన్సీ ఉన్నది. ఇప్పుడు ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్లు వారి సమస్యలను విజయవాడలో ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి చెబితే, ముఖ్యమంత్రిగారు పెద్దమనసుతో ఆలోచించారు. ఈ సమస్య 30, 40 సంవత్సరాల నుండి ఉన్నదే. వాళ్లేమీ ఎక్కువగా కోరడం లేదు. "మాకు ట్రైనింగ్ ఇవ్వండి, పరీక్ష పెట్టండి సర్టిఫికేట్ ఇవ్వండి. ఇప్పుడేదో వైద్యం చేస్తున్నాము, ఆ సర్టిఫికేట్ గనక ఇస్తే అప్పుడు సగర్వంగా, ఆత్మవిశ్వాసంతో ఇంకా బాగా వైద్యం చేస్తాము, ఇంకా మెరుగైన సేవలను అందిస్తామని" చెబుతున్నారు. అందుకు ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు, దానిని వైద్య శాఖా మంత్రిగారికి పంపించారు. వారు రేపో, మాపో మీటింగ్ పెడతామని అంటున్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యను అడ్రస్ చేస్తున్నందుకు కృతజ్ఞతలు. ఈ రాష్ట్రంలో దాదాపు 30,40 వేల మంది ఆర్ఎంపి, పిఎంపిలు గా ఉన్న వారందరి సమస్యపై దృష్టిసారించినందుకు మరొక్కసారి ముఖ్యమంత్రి శ్రీ

నారా చంద్రబాబునాయుడు గారిని, ఆరోగ్య మంత్రి డా. కామినేని శ్రీనివాస్ గారిని అభినందిస్తూ, వీలైనంత త్వరగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని మళ్లీ ఒకసారి కోరుతూ, నాకు ఈ సమయం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎ.ఎస్. రామకృష్ణ : ఆరోగ్యం విషయం మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా అధ్యక్షులవారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నాకు ఈ సందర్భంగా ఒక విషయం గుర్తొస్తున్నది. డా. కామినేని శ్రీనివాస్ గారు మోకాలి చిప్ప ఆపరేషన్ చేయించుకోవడానికి వెళుతున్నప్పుడు అదే రోజు నేను కూడా వారితో ప్రయాణించాను. నాకు కూడా మోకాలు కొద్దిగా అరిగినట్లుగా ఉందంటే నువ్వు కూడా చేయించుకోమని అన్నారాయన. చాలా సంతోషం. ప్రభుత్వాసుపత్రుల పట్ల ఒక రకమైన నమ్మకాన్ని, భరోసాని కల్పించేందుకు ఆయన ఆపరేషన్ చేయించుకోవడం రాష్ట్ర ప్రజానీకానికి తెలిసింది. ఇంతకుముందు శ్రీ టి.డి. జనార్ధన్ గారు చెప్పిన మాటల్లో వాస్తవం ఉందని నేను అనుకుంటున్నాను. ఇటీవల జరిగిన సంఘటన ఒకటి ఈ సందర్భంలో నేను చెప్పదలచాను. నారా కోడూరులో ఒక మేథమాటిక్స్ టీచరుకు క్యాన్సర్ వచ్చింది. ఆయన గుంటూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. వాళ్లు ఆయన దగ్గర నుండి దాదాపు లక్షన్నర రూపాయలు తీసుకున్నారు. అంత మొత్తం తీసుకున్నాక కూడా వాళ్లు ఈయనకు క్యాన్సర్ వచ్చినట్లు చెప్పలేదు.

మ.02.20

తెలిసి చెప్పలేదా లేదా నిజంగా ఆ ఆసుపత్రిలో diagnose చేయలేదా అనేది ఎవరికీ తెలియనటువంటి అంశం. ఇన్ని రోజులైనా కూడా ఆ రోగానికి కారణం ఏమిటో తెలియలేదని చెప్పి ఆ ఆసుపత్రి నుంచి వారు వేరే ఆసుపత్రికి మారారు. ఒక చిన్న ఆసుపత్రిలో ఇది క్యాన్సర్ వ్యాధి అని తేలింది. క్యాన్సర్ ఉన్న రోగికి ఆకలి కాదట. ఈ విషయాన్ని డాక్టర్లే చెప్పాలి. కానీ, అంత మోసం చేసినటువంటి ఆసుపత్రిని ఎవరూ ఏమీ చేయలేనటువంటి పరిస్థితి. ఆయన ఆ ఆసుపత్రిపైన ఫిర్యాదు చేయలేనటువంటి నిస్సహాయ స్థితిలో ఉన్నటువంటి పరిస్థితి. చివరకు, బసవతారకం ఆసుపత్రిలో అతనిని చేర్చడం జరిగింది. ఆ ఆసుపత్రి చేసిన మోసం కారణంగా అతని క్యాన్సర్ రోగం దాదాపు నాల్గవ స్టేజికి వెళ్లిపోయింది. ఇంతవరకూ, మనం ప్రభుత్వ ఆసుపత్రుల మీదనే నమ్మకం లేదని అనుకుంటున్నాము. ప్రయివేటు ఆసుపత్రుల పట్ల కూడా నమ్మకం పోతూ ఉందని చెప్పి నాకు అనిపిస్తోంది. ఇక ప్రజలకు భరోసా ఇచ్చేవారు ఎవరు? ఇటువంటి ఆసుపత్రులపైన నియంత్రణ ఉండాలని, ఇటువంటి మోసాలకు పాల్పడే ఆసుపత్రులను నిర్వహించే యాజమాన్యాలపై తీవ్రంగా శిక్షలు విధిస్తే తప్ప పేదవాడికి రక్షణ లేనటువంటి పరిస్థితిని మనం తప్పించలేమని కోరుకుంటూ, మరొక ముఖ్యమైనటువంటి విషయాన్ని నేను చెప్పాలని అనుకుంటున్నాను.

అధ్యక్షా, ఎలుకల పుణ్యమా అని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గురించి అందరికీ తెలిసింది. ముఖ్యమంత్రిగారు కూడా ఒక పెద్ద సమావేశాన్ని ఆ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది. ఆనాడు నేను కూడా ఆ ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రి గారు ఆ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సూపరింటెండెంట్‌ను, వైద్యులనందరినీ ఇకనుంచి ఇక్కడ ఏ తప్పు జరిగినా కూడా క్షమించేది లేదని హెచ్చరించడం కూడా జరిగింది. వాస్తవం ఈరోజు చూసినట్లయితే ఇంతకుముందు సభ్యులు శ్రీ జగదీశ్వరరావు గారు కూడా చెప్పడం జరిగింది. అక్కడ బయోమెట్రిక్ విధానాన్ని పెట్టారు. ఖచ్చితంగా ఉదయం 9 గంటలకు ఒకసారి, మధ్యాహ్నం ఒకసారి, సాయంత్రం ఒకసారి బయోమెట్రిక్ విధానం ద్వారా అక్కడున్న సిబ్బంది తమ హాజరును నమోదుచేస్తారు. అదేవిధంగా, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కూడా

జరుగుతోంది. అక్కడ మరీ దారుణమైన పరిస్థితి ఉంది. నిన్ననే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేసే ఒక డాక్టరు నాతోనే మాట్లాడి "మమ్మల్ని కంట్రోల్ చేసేవారు ఎవరూ లేరని" అతనే స్వయంగా చెబుతున్నాడు. నాకు చాలా ఆశ్చర్యమనిపించింది. అటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ఇటు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కూడా ప్రధానమైన సమస్య కమిట్‌మెంట్ అనేది లేకుండా పోయిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, ప్రభుత్వ ఆసుపత్రి అంటే సామాన్యుడికి నాణ్యమైన వైద్యం అందుతుందనే ఒక అభిప్రాయముంది. కానీ, రోజురోజుకీ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పోయే పరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఇటీవల జరిగిన ఒక విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకువస్తాను. మా ఊరికి చెందిన ఒక రైతుకూలి అతని వేలు విరిగిపోతే ఆసుపత్రికి వెళితే, అతనిని చేర్చుకోలేని పరిస్థితి ఉంటే, ఆ విషయాన్ని నాకు అతను తెలియపరిస్తే, నేను అక్కడున్న సూపరింటెండెంట్‌కు ఫోన్‌చేసి అతనిని ఆసుపత్రిలో చేర్చుకోవాలని చెప్పడం జరిగింది. ఈరకమైన దారుణమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఇటు డాక్టర్లలో కమిట్‌మెంట్ లేదు. అటు సామాన్యుడు వైద్యం కావాలంటే అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. పూర్తి నియంత్రణ, కంట్రోల్, ఒక భయం అనేది సృష్టిస్తే తప్ప ఈ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు బాగుపడవని తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నేడు అందరినీ వేధిస్తున్నటువంటి సమస్య తల్లిదండ్రులు గానీ, ఉపాధ్యాయులు గానీ, మహిళలు గానీ, పిల్లలు గానీ ఎవరైనా సరే ఒత్తిడికి లోనవుతున్నారు. నేడు బాగా ఒత్తిడికి లోనవుతున్న వర్గాలు రెండు అని నాకు ఒక డాక్టరు చెప్పాడు. వాటిలో ఒక వర్గం, రాజకీయ నాయకులు, రెండవ వర్గం, డాక్టర్లు అని ఆయన చెప్పాడు. నేడు ఒత్తిడి అనేది చాలా ప్రధానమైనటువంటి సమస్యగా ఉంది. అనేక రకాల రోగాలకు ఒత్తిడి కారణమని చెబుతున్నారు. ఈనాటి విద్యార్థులే రేపటి షుగర్ వ్యాధిగ్రస్థులు, రేపటి బి.పి. వ్యాధిగ్రస్థులు అనేటటువంటి పరిస్థితుల్లో నేడు మన విద్యావిధానం అనేది సాగుతుందనేది వాస్తవం. ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ అనేది ఇవ్వవలసినటువంటి అవసరముందని నేను భావిస్తున్నాను. ఈ మూడు అంశాలు మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ, శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఒత్తిడి వల్ల రోగాలు వస్తున్నాయని అంటున్నారు. కానీ, ఒక వెర్షన్ ఏమిటంటే, ఒత్తిడి అనేది వరం. ఎందుకంటే, ఒత్తిడి అనేది వస్తే, మనం చేసే పనిని కాసేపు ఆపి తప్పకుండా రిలాక్స్ అవుతాము. అందువల్ల మనం బాగా ఒత్తిడిని ఎదుర్కొన్నప్పుడు రెండు నిమిషాల పాటు రిలాక్స్ అయిపోతే సరిపోతుంది. ఒత్తిడి అనేది మనకు ఒక అవకాశం కల్పిస్తుంది. అందుకే ఒత్తిడి ఒక వరం అని కూడా అంటారు. కాబట్టి ఆ ఒత్తిడే లేకపోతే చేసే పని మెకానికల్‌గా అయిపోతుంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (మైకు లేకుండా): సార్, మీరు మాత్రం సభలో ఎటువంటి ఒత్తిడి లేకుండా పనిచేస్తారు. ఆ రహస్యం ఏమిటో చెప్పండి.

శ్రీ రాము సూర్యారావు (మైకు లేకుండా): అధ్యక్షా, ఏదీ మనది కాదనుకుంటే ఒత్తిడి అనేది ఉండదు.

మిస్టర్ ఛైర్మన్: అన్నింటికంటే ముఖ్యం మన మంచి అలవాట్లు. సమయానికి ఆహారం తీసుకోవడం, సమయానికి వేడి నీళ్లతో స్నానంచేయడం, సమయానికి నిద్రపోవడం, మితాహారాన్ని

మాత్రమే తీసుకోవడం లాంటి ఆహార, పానీయాల విషయంలో మంచి అలవాట్ల వల్లనే మనకు మంచి ఆరోగ్యం వస్తుంది. అదే prevention అని కూడా చెప్పవచ్చు.

శ్రీ ఎం.సుధాకర బాబు(శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి నా ధన్యవాదాలు. మన వైద్యశాఖామంత్రి గారు కర్నూలుకు చాలాసార్లు వచ్చారు. కానీ, ఒక్కటే విషయాన్ని నేను ఆయనకు మనవిచేస్తున్నాను. ఆరు జిల్లాలకు చెందిన పేదరోగులకు వరప్రసాదం కర్నూలు జిల్లా ఆసుపత్రి. రోజుకు కొన్ని వేలమంది పేదరోగులు అక్కడకు వైద్యం కోసం వస్తారు. మంత్రిగారు వస్తున్నానని చెప్పి వస్తే అక్కడున్న సమస్యలు తెలియవు. వారు ఎవరికీ చెప్పకుండా ఒకసారి కర్నూలుకు వస్తే, కర్నూలు ఆసుపత్రిలో ఉన్న అసలైన సమస్యలు ఆయన దృష్టికి వస్తాయి. మంత్రి గారికి ఆసుపత్రులను బాగుచేయాలని interest ఉంది కాబట్టి నేను చెబుతున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు కూడా ఇంతకుముందు చెప్పారు. రిక్షాను కూడా ప్రతి సంవత్సరం చెకింగ్ చేసి బాగుందని అంటేనే తిరగాలి. లేకుంటే లేదు. కానీ, ఇప్పుడు ఎలా ఉందంటే, కారు గానీ లేదా ఆటో గానీ ఎన్ని పొగలు కక్కుకుంటూ రోడ్డుపై వెళ్లినా వాటిని ఆపేవారు లేరు. ప్రభుత్వానికి ఈ విషయంలో మీరు ఒక సలహా కూడా ఇవ్వవలసి ఉంది. కిరోసిన్ పోసుకుని ఆటో మన కళ్లముందు పొగలు కక్కుకుంటూ పోతున్నా మనం ఆపలేము. ఈ విధమైన వాహనాలు ఎక్కువ అయిపోవడం వల్ల పొల్యూషన్ ఎక్కువ అయిపోయింది. కాబట్టి ఈ విషయంలో మీరు ప్రభుత్వానికి సలహా ఇవ్వవచ్చు. మా కర్నూలు జనరల్ ఆసుపత్రిలో ఒక స్కానింగ్ సెంటర్ ఉంది.

మ. 2.30

సార్, నేను ఇంతకు ముందే చెప్పాను, నాకు ఏది జరిగినా జనరల్ హాస్పిటల్‌కే వెళతానని రెండు నెలల క్రింద నాకేదో పెయిన్ వస్తే జనరల్ హాస్పిటల్‌కి వెళ్లాను. నన్ను స్కానింగ్ మిషన్ దగ్గరక తీసుకెళ్లారు కానీ నేను అందులో పట్టలేదు. నేను చేయలేను సార్ అని ఆపరేటర్ అన్నాడు. అప్పుడు బయటకెళ్లి చేయించుకుంటే రూ.2వేలు అయింది. కర్నూల్‌లో అంత పెద్ద హాస్పిటల్‌లో ఉన్న స్కానింగ్ మిషన్‌లో నేను పట్టలేదు కానీ, ప్రైవేటు హాస్పిటల్‌కి వెళితే పట్టాను. కాబట్టి ఆ స్కానింగ్ మిషన్‌ను మార్చేయండి.

సార్, వైద్యులు ఇష్టానుసారంగా మందులు రాస్తున్నారు, అలా రాయడం వల్ల వారికి మందుల షాపుల నుంచి 30 నుంచి 40శాతం ముడుతోందట. రోగులకు అవసరమున్నా లేకపోయినా రాసి పంపిస్తున్నారు. నాకున్న సమాచారం మేరకు కర్నూల్‌లో ఒక డాక్టర్ రోజుకి నాలుగైదు లక్షల రూపాయలు సంపాదించనిదే ఇంటికి పోడట. మీరు విజిలెన్స్ ఆఫీసర్‌ని పెట్టి ఎంక్వైరీ చేయించండి, విషయం తెలుస్తుంది. ఇంకొక డాక్టరు ఉన్నాడు. అతని దగ్గరికి పోయిన ప్రతి పేషంట్‌కి నీకు షుగర్ ఉందని చెబుతాడు. రూ.3500లు తీసుకుంటాడు, అన్ని పరీక్షలు చేయిస్తాడు, అవన్నీ తన హాస్పటిల్‌లో గల ల్యాబ్‌లోనే చేయిస్తాడు. ఒకనాడు నేను కూడా వెళ్లాను, నాదగ్గర కూడా రూ.3500లు తీసుకున్నాడు. నా భార్యకు నలతగా ఉంటే అతని దగ్గరికే తీసుకెళ్లాను, అప్పుడు కూడా అలాగే డబ్బులు తీసుకున్నాడు. చిన్న జబ్బుతో వెళ్లినా టెస్టులన్నీ చేయించుకొని రావాలి, లేకుంటే చూడడు. ఆరోగ్యానికి సంబంధించి ఒక చిన్న మాట తేడా చెప్పినా ప్రజలు భయపడతారు. ఎంత ఖర్చు పెట్టడానికైనా సిద్ధపడతారు. కాబట్టి ఈవిధంగా నిలువు దోపిడీ చేయకుండా మీఆధ్యర్యంలో చర్యలు తీసుకొని ఈ ప్రైవేటు డాక్టర్ల నుండి సామాన్య ప్రజలని కాపాడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, కర్నూలు కలెక్టరేటు దగ్గర జి.పుల్లారెడ్డి స్వీట్స్ ప్రక్కన ఒక కూల్ డ్రింక్ షాపు ఉంది. ఆ షాపుకి రోజూ ఒక ఐదారు మంది పిల్లలు వచ్చి కూల్ డ్రింక్స్ తాగి వెళ్లే వారట. అందులో ఒక పిల్లవాడు తన జేబులో చేయి పెట్టి రూ.500లుంటే రూ.500లు ఇస్తాడట, వెయ్యి రూపాయల నోటుంటే ఆలోచించకుండా ఆ వెయ్యి రూపాయలు ఇచ్చి మిగతా చిల్లర తీసుకోకుండా వెళ్లే వాడట. ఒకాయన ఇదంతా గమనించి ఆ అబ్బాయి వెయ్యి రూపాయలు ఇస్తే మొత్తం తీసుకున్నావు, ఎందుకు మిగతా చిల్లర తిరిగి అతనికి ఇవ్వలేదని షాపు ఓనర్‌ని అడిగాడట. నన్నేమి చేయమంటారు సార్, రోజూ వస్తాడు, ఈవిధంగా ఇచ్చి పోతాడు, చిల్లర తీసుకోడని చెప్పాడట. అసలు విషయం ఏమిటని సి.ఐ. గారితో ఎంక్వైరీ చేయిస్తే – అతను ఒక పెద్ద డాక్టర్ కొడుకని తేలింది. నీకు ఈడబ్బులు ఎక్కడివని ఆ అబ్బాయిని అడిగితే – మానాన్న డబ్బులు తీసుకొచ్చి అక్కడ పెడతాడు, నేను తీసుకొని జేబులో కుక్కుకొని వస్తానని చెప్పాడట. అంటే ఆవిధంగా పిల్లలు చెడిపోవడానికి కూడా ఆ సంపాదన కారణమవుతోంది.

ఆరోగ్యశ్రీ క్రింద జనరల్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకోమంటున్నారు. కానీ అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు. అక్కడ సౌకర్యాలు లేకుంటే జనరల్‌గా వచ్చిన పేషంట్స్ ఏమి చేస్తారు? ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళతారు. ఇక్కడ పది రూపాయలయ్యేది అక్కడ వెయ్యి రూపాయలు అవుతుంది. అదెవరు చెల్లించాలి? మళ్లీ ప్రభుత్వమే చెల్లించాలి. కాబట్టి జనరల్ హాస్పిటల్‌లోనే ప్రత్యేకంగా కొన్ని బ్లాకులను అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తే అందరూ ఇక్కడే వైద్యం చేయించుకుంటారు. ఉద్యోగులకు, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చారు. వీళ్లంతా జనరల్ హాస్పిటల్స్‌కి కాకుండా ప్రైవేటు హాస్పిటల్స్‌కు వెళ్లడం వల్ల ప్రభుత్వానికి భారమవుతుంది. కావున ఆవిషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

ప్రకృతి వైద్యం గురించి చిన్న సలహా ఇస్తాను. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి వైద్యశాలలను ఏర్పాటు చేస్తున్నారో లేదో తెలియదు. హైదరాబాదులో ప్రకృతి వైద్యశాల ఉంది. ప్రకృతి వైద్యం చాలా మంచిది. ఈ హాస్పిటల్స్ కంటే ఆ ప్రకృతి వైద్యశాలల్లో జరిగే వైద్యం చాలా మంచిది. ప్రతిజిల్లాలో పది ఎకరాలు కేటాయించి, అన్ని సౌకర్యాలతో ఒక ప్రకృతి వైద్య శాలను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆవిధంగా చేయడం వల్ల మనకి డబ్బు వస్తుంది, ఆరోగ్యమూ బాగుపడుతుంది. కాబట్టి ప్రతి జిల్లాకు ఒక ప్రకృతి వైద్యశాలను ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: సార్, మూడు అంశాలను స్వల్పకాలిక చర్చ క్రింద తీసుకోవాలని మనం బిఏసి లో అప్రూవ్ చేశాం. ఈ సెషన్ పూర్తయ్యే లోపు ఈమూడు అంశాలు చర్చకు రావాలి కదా! దయచేసి ఆమేరకు టైమ్ షెడ్యూల్ తయారు చేయండి.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Tuesday, the 22nd March, 2016 at 10.00 a.m.

(Then, the House adjourned at 2-36 p.m. to meet again on Tuesday, the 22nd March, 2016 at 10.00 a.m.)

* * *